Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 138 Issue No : 138 | మంగళవారం Tuesday | మార్చి 31, 2026 31 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# విశాఖలో ప్యాలస్ కట్టుకున్నాడు




## పేదలకుమాత్రం ఇళ్లు కట్టలేదు

- మన జలాల్లోకి పొరుగు రాష్ట్రాల జాలర్లు రాకుండా కట్టడ చేయండి
- రాష్ట్రంలో గృహ ప్రవేశాల పండుగ
- 2,50,893 ఇళ్లు లబ్దిదారులకు అప్పగింత
- ఈ ఏడాది డిసెంబర్‌లోపు మరో 4.5 లక్షల ఇళ్లు
- సంక్షేమంలో మర్చిపోలేని మాసంగా మార్చి
- తిరుపతి జిల్లా నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి/నాయుడుపేట:
ఈ ఏడాది చివరి నాటికి మరో 4.5 లక్షల గృహాలను పేదవారికి నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఏడాది జూన్, సెప్టెంబరు మాసాల్లో గృహ ప్రవేశాలు చేసేలా లబ్దిదారులకు ఇళ్లు ఇస్తామని వెల్లడించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో ఇప్పటి వరకూ 5.5 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చామని వివరించారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.



## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

- అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు
- లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ : బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. లాకర్లలో దాచిన వస్తువులను బ్యాంకు అధికారులు చూడరని, వాటిని రికార్డు చేయరని స్పష్టం చేశారు. కాబట్టి విలువ ఆధారంగా బీమా కవరేజీ అందించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు.


- మిగతా 2లో..



## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : తిరుమల కొండపై భక్తుల రద్దీ కాస్త తగ్గింది. సోమవారం కావడంతో భక్తుల తాకిడి సాధారణ స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుతం 10 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు.

- మిగతా 2లో..



## బంగారు గని వద్ద దుండగుల దాడి..

### 70 మంది మృతి..!

సూడాన్ : దక్షిణ సూడాన్‌లో మారణహోమం చోటుచేసుకుంది. రాజధాని జుబాకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెబెల్ ఇరాక్ బంగారు గని వద్ద గుర్తుతెలియని సాయుధ దుండగులు జరిపిన దాడిలో 70 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య 85 వరకు ఉండొచ్చని కొన్ని అనధికారిక వర్గాలు చెబుతున్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం, బంగారు గని వద్ద తలెత్తిన ఒక వివాదమే ఈ దాడికి కారణమైంది.

- మిగతా 2లో..

## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

- వైసిపి క్రెడిట్ చోరీకి యత్నిస్తోంది
- హోంమంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమి ప్రతినిధి, విజయనగరం :
ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు.

2 పేజీలో..



## ఏప్రిల్ 1 నుంచి జనాభా గణన మొదటి దశ : ఆర్‌జిఐ

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 2027 జనాభా గణన మొదటి దశ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుందని భారత రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజరు కుమార్ నారాయణ్ సోమవారం తెలిపారు. ఈ జనాభా గణన ప్రక్రియ రెండు దశలో జరుగుతుందని, ఈసారి గణనను డిజిటల్‌గా నిర్వహిస్తారని ఈ సందర్భంగా నారాయణ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో 31 లక్షల మంది డేటా సేకరించే అధికారులు, పర్యవేక్షకులు, లక్షకు పైగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే జనగణన అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

- మిగతా 2లో..



## అస్సాంలో మోడీ పర్యటన

గౌహతి : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అస్సాంలో సోమవారం ప్రధాని మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా బూత్‌స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అస్సాం చాలాకాలంపాటు అస్థిరతను చవిచూసింది. అయితే రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నించడంతో గత దశాబ్ద కాలంలో పరిస్థితులు మారాయని మోడీ అన్నారు. శాంతిని నెలకొల్పేందుకు ఈశాన్య ప్రాంతంలోని వివిధ సంస్థలతో ప్రభుత్వం పన్నెండు శాంతి ఒప్పందాలపై సంతకం చేసిందని ఆయన అన్నారు.

## శబరిమల అంశంపై ప్రధాని మోడీ మౌనంగా ఎందుకున్నారు?

- కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ



అదూర్ (కేరళ) : కేరళలో ఏప్రిల్ 9న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌ల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఎన్నికల వేడి మొదలయ్యింది. రాజకీయ నేతల మాటల యుద్ధం కొనసాగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అధికారంలో ఉన్న ఎల్‌డిఎఫ్, బిజెపి కుమ్మక్కయ్యాయి అని వ్యాఖ్యానిస్తే.. ఆ రాష్ట్ర సిఎం పినరరు విజయన్ కాంగ్రెస్‌నే బిజెపికి బి టీమ్‌గా మారిందని కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఇదే మాదిరి వ్యాఖ్యలు రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో అన్నారు. ఆదివారం ప్రధాని కేరళ ఎన్నికల ప్రచారంలో అసలు శబరిమల అంశం ఎందుకు మాట్లాడలేదు? మోడీ మౌనం.. బిజెపి, ఎల్‌డిఎఫ్ కలిసి పనిచేస్తాయనడానికి సూచనగా ఉందని రాహుల్ ఆరోపించారు.

- మిగతా 2లో..





## ఎమ్మార్వో ఆదేశాలకు బహిరంగ అవహేళన..

- మంత్రిపాలెం కాలనీలో అక్రమ నిర్మాణాలకు చీకటి రక్షణ!
- అనకాపల్లి జిల్లా - పరవాడ మండలం - పెందుర్తి నియోజకవర్గం కేంద్రమై అక్రమాల దందా
- సర్వే నెం. 268, వార్డు 85లో నిలిపిన నిర్మాణానికే రాత్రివేళల్లో అక్రమ రోడ్లు!

2లో

ప్రజా భూమి ప్రతినిధి, అనకాపల్లి : జిల్లాలోని పరవాడ మండలం పరిధిలోని పెందుర్తి నియోజకవర్గం మంత్రి పాలెం కాలనీ (సర్వే నంబరు 268, వార్డు నంబరు 85)లో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది. ఎమ్మార్వో అధికారులు ఈ నిర్మాణాలను అక్రమంగా గుర్తించి పనులు నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ ఆదేశాలను పూర్తిగా విస్మరిస్తూ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.



# సంపాదకీయం

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !



ముంచుకొస్తున్న మంచినీటి సమస్య ! ఎండలు ముదురుతున్నాయి. ఇప్పడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్‌ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెక్కుతారు. నదీ జలాలలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి. ఏటా లక్షల క్యూసెక్కులు సముద్రం లో కలిసి పోకుండా ప్రణాళికులు చేపట్టాలి. అప్పడే సాగు, తాగునీటి సమస్యలకు చెక్ పడుఉతంది.

# విశాఖలో ప్యాలస్ కట్టుకున్నాడు

రాష్ట్రవ్యాప్తంగా 30కి పైగా చోట్ల నిర్మించిన 2,50,983 టిడ్కో, పీఎవై ఇళ్లను లబ్దిదారులకు అప్పగించారు. తాను హాజరైన ఒక్క తిరుపతి జిల్లాలోనే 15,659 ఇళ్లను నిర్మించి ఇచ్చామని సీఎం వివరించారు. నాయుడుపేటలోని పుదూరు వద్ద జీ ప్లస్ 3 తరహాలో నిర్మించిన భవన సముదాయాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. పార్కులు, వాకింగ్ ట్రాక్, విశాలమైన రహదారులు, అంగన్‌వాడీ, స్కూలు తదితర సదుపాయాలతో నిర్మించిన ఈ టిడ్కో భవనాలను ప్రారంభించిన అనంతరం లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. హైందవ సంప్రదాయ ప్రకారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం మరో ముస్లిం లబ్దిదారు నివాసంలోనూ ప్రార్థనలు నిర్వహించి నూతన గృహంలో అడుగుపెట్టారు. ఇంటి వెలుపల మహిళా లబ్దిదారు పేరిట ఏర్పాటు చేసిన నేమ్ బోర్డును కూడా ముఖ్యమంత్రి స్వయంగా తగిలించారు. ప్రతీ ఇంటిపైనా పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ పొదుపు చేసే ఉపకరణాలను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈమేరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియన్సీ సంస్థతో రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం మరికొందరు లబ్దిదారులకు ఇళ్లకు సంబంధించిన స్వాధీన పత్రాలను ఇంటి తాళాలను అప్పగించారు. గతంలో పీఎవై కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను కూడా గత పాలకులు దుర్వినియోగం చేశారని సీఎం ఆక్షేపించారు. గత ప్రభుత్వం రూ.816 కోట్ల మేర అప్పు పెట్టిందని.. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు ప్రయత్నించిందన్నారు. పేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించిందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు.




**సంక్షేమంలో మార్చినెల కొత్త రికార్డులు**

గడచిన 21 నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని ..ఈ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం-వ్యయం ఎలా ఉన్నా... సంక్షేమానికి, అభివృద్ధికి మాత్రం లోటు లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్లకు ఇప్పటికి దాదాపు రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. తల్లికి వందనం, దీపం 2, స్త్రీశక్తి సహా ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామన్నారు. ఈ మార్చి నెల సంక్షేమంలో కొత్త రికార్డులు సృష్టించింది. వరాలను తెచ్చిందన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవం రోజు లక్ష మంది పారిశ్రామిక వేత్తలుగా ప్రకటించామని..ఈ ఏడాది 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని పెట్టుకున్నామని స్పష్టం చేశారు. రైతుకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులను విడుదల చేశామని.. 47 లక్షల మంది రైతులకు రూ. 2,676 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్టు వివరించారు. ఉగాది కానుకగా నిరుద్యోగ యువత కోసం 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చామని అన్నారు. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌కు నెల్లూరు జిల్లాలో శంకుస్థాపన చేసుకున్నామని.. రక్షణ రంగంలో మన రాష్ట్రం కీలకం అవుతుందన్నారు. వెయ్యి మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. 12.76 లక్షల మంది దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా ఈ నెలలోనే కల్పించామని సీఎం తెలిపారు. ఉగాది రోజున 6,787 మంది పేదలకు రూ. 56 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదల చేశామన్నారు. రంజాన్ తోఫాగా ఇమామ్, మౌజన్లకు రూ. 45 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించామని స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు రూ.226 కోట్ల పునరావాస నిధులను విడుదల చేశామన్నారు. అన్నింటికీ మించి రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో కీలకమైన ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని.. ఈ పరిశ్రమ ద్వారా రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, లక్ష ఉద్యోగాలు ఒకే ఒక్క పరిశ్రమతో మనకు దక్కాయన్నారు. గత ప్రభుత్వం చిన్న కాంట్రాక్టర్లకు నిలిపివేసిన రూ.2,000 కోట్ల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి 50 వేల కుటుంబాల్లో ఆనందాన్ని తీసుకువచ్చామని తెలిపారు. అంతకుమించి . 5 కోట్ల ప్రజల కలలు నెరవేర్చే ప్రజా రాజధానికి చట్టబద్ధత కల్పించమని కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో తీర్మానం చేశామన్నారు.

**2029 నాటికి 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం**

2029 నాటికి రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలు ఉండకూడదన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మొత్తం 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. 2014-19లో 8.19 లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టి పేదలకు అప్పగించామని వివరించారు. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ అస్తవ్యస్తం చేశారని వాటన్నిటినీ గాడిలో పెడుతున్నామన్నారు. గత పాలకులు పేదవాళ్ల పొట్టకొట్టారని.. వారికి తీరని అన్యాయం చేశార్నని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 6.5 లక్షల ఇళ్లు మాత్రమే కడితే 21 నెలల్లోనే తాము 5.5 లక్షల ఇళ్లను కట్టి పేదవాళ్లకు అప్పగించామన్నారు. గత పాలకులు ప్రజావేదికతో విధ్వంసాన్ని మొదలు పెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసి.. కేంద్రం ఇచ్చిన డబ్బులు కూడా మళ్లించారన్నారు. అవినీతి, అక్రమాలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఎం ఆక్షేపించారు. ఇళ్ల కోసం లబ్దిదారులు కట్టిన రూ.174 కోట్లను కూడా వాడేసుకున్నారని అన్నారు. 22 వేల మంది లబ్దిదారులకు ఆ డబ్బులను తక్షణమే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. 300 చదరపు అడుగుల ఇల్లు ఉచితమని, 350,400 చదరపు అడుగుల ఇళ్లు రాయితీపై ఇస్తామని ప్రగల్భాలు పలికి మోసం చేశారన్నారు. నివాస యోగ్యం కాని స్థలాలను ఇచ్చి ఇళ్లు కట్టించే ప్రయత్నం చేసి రూ.3,109 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం వ్యాఖ్యానించారు. శ్మశానాల్లో, వాగుల్లో, బురద నేలల్లో స్థలాలు ఇచ్చి ఎవరికీ ఉపయోగపడకుండా చేశారన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ పేదలు మురికివాడలు కాకుండా పరిశుభ్రమైన ప్రాంతాల్లో ఉండాలన్న లక్ష్యంతో అన్ని సదుపాయాలతో ఇళ్లను నిర్మిస్తున్నట్టు వివరించారు. విశాఖలో ప్యాలస్ కట్టుకున్న వ్యక్తి పేదలకు ఇళ్లు కట్టడానికి మీనమేషాలు లెక్కించారన్నారు.

**ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు**

అందరికీ ఇళ్లు కార్యక్రమం కింద రాష్ట్రంలో పేదలకు ఉచితంగా ఇళ్లస్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్రతీ ఇంటికీ పైపు ద్వారా గ్యాస్ సరఫరా చేస్తామన్నారు. ఉచిత సిలెండర్ కు ఇచ్చే డబ్బులు ప్రతీ రెండు నెలలకూ వినియోగదారులకు చెల్లిస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కూడా గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. కేంద్రాన్ని ఒప్పించి 2028 వరకూ ఈ పథకం కొనసాగించేలా చేశామన్నారు. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన కూడా జరుగుతుందని.. మహిళలకూ చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే మహిళలకు టీడీపీ, ఎన్డీఏలు స్వాగతం పలుకుతాయన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతోనే అనునిత్యం పనిచేస్తున్నామని సీఎం వివరించారు. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు వచ్చేలా వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. పెన్షన్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పౌర సేవల అమలులో ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. పౌర సేవలు అందించటంలో చక్కగా పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలియచేస్తున్నట్టు వివరించారు. సేవలు సరిగ్గా అందని చోట సరిచేసుకోవాలని సీఎం హెచ్చరించారు. ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని సీఎం స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయాన్ని అనుసరించే పాలన మెరుగు పర్చుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఓటేసి కూటమికి అధికారం ఇచ్చారని.. కానీ ఒకాయన ప్రతిపక్ష హోదా ఇమ్మని అడుగుతున్నారని.. ఆ హోదా ఇచ్చేది ప్రజలే కానీ తాను కాదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు ప్రజలకు మేలు చేయాలని కానీ విధ్వంసం చేయకూడదన్నారు. అలాంటి వారిని దూరం పెట్టాల్సిన అవసరముందన్నారు. 2028 నాటికి తాను రాజకీయ జీవితంలోకి అడుగుపెట్టి 50 ఏళ్లు పూర్తి అవుతుందని.. ఎలాంటి ఆరోపణలూ లేని తనపై కేసులు పెట్టి జైల్లో వేశారని ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని సీఎం ప్రశ్నించారు. ఇంకా కొందరు సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా పోస్టులు పెట్టి ఆడబిడ్డలను రోడ్డుపైకి లాగుతున్నారని.. దీనిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ముఖ్యమంత్రి బాగా పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని గత పాలకుడు ఏపీని గంజాయికి, డ్రగ్స్ కు అడ్డాగా మార్చారన్నారు. కూటమి ప్రజాప్రభుత్వం అనునిత్యం రాష్ట్రంలో సంపద సృష్టికే ప్రయత్నిస్తోందన్నారు. సమర్థవంతమైన నిర్వహణతో సంక్షేమం అభివృద్ధి సమతూకంగా చేపడుతున్నామన్నారు.

**మత్స్యకారులకు అండగా ప్రజాప్రభుత్వం**

అటానమస్ షిప్ యార్డు వల్ల స్థానిక మత్స్యకారులు ఎవరికీ అన్యాయం జరగదని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పొరుగు రాష్ట్రాల జాలర్లు మన జలాల్లోకి రానివ్వకుండా కట్టడి చేస్తామని స్పష్టం చేశారు. నెల్లూరు తీరప్రాంతానికి ప్రత్యేకంగా రెండు గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నట్టు వివరించారు. పొరుగు రాష్ట్రాల జాలర్ల కారణంగా స్థానిక మత్స్యకారులకు ఎలాంటి నష్టం జరక్కుండా చూడాల్సిన బాధ్యతను తిరుపతి, నెల్లూరు జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి అప్పగించారు. తమిళనాడు, పాండిచ్చేరి నుంచి వచ్చిన జాలర్లు ఈ ప్రాంతంలో చేపల వేట చేసుకోడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. అవసరం మేరకు మరో 4 బోట్లను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో జాలర్లకు ఇచ్చే భృతిని మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేలకు పెంచామని.. దీని కోసం 1.29 లక్షల మంది కుటుంబాల ఖాతాల్లో రూ.259 కోట్లు జమ చేశామన్నారు. ఇక మత్స్యకారుల పొట్టకొడుతూ గత ప్రభుత్వం తెచ్చిన 217 జీవోను కూడా రద్దు చేసి స్థానిక నీటి వనరుల్లో జాలర్లకే వేట అనుమతిని పునరుద్ధరించామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, కొలుసు పార్ధసారధి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# శబరిమల అంశంపై ప్రధాని మోడీ మౌనంగా ఎందుకున్నారు?

మొదటి పేజీ తరువాయి

సోమవారం కేరళలోని అదూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. 'ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ(ఎం), బిజెపి పార్టీల కూటమిని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటుంది. బిజెపి పూర్తి మద్దతు ఉన్న ఎల్‌డిఎఫ్‌కు వ్యతిరేకంగా మేము ఎన్నికల్లో పోరాడుతున్నాము. ఒకవైపు యుడిఎఫ్, మరోవైపు సిపిఐ(ఎం)-బిజెపి కూటమి ఉన్నాయి' అని అన్నారు. బిజెపికి ఇక్కడ (కేరళలో) యుడిఎఫ్ ఉండటం ఇష్టం లేదు. ఎందుకంటే జాతీయస్థాయిలో బిజెపిని సవాల్ చేస్తున్న ఏకైక శక్తి కాంగ్రెస్ అని వారికి తెలుసు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లతో మాకు సైద్ధాంతిక పోరాటం ఉంది అని రాహుల్ స్పష్టం చేశారు.ప్రతిపక్షనేతలు కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులకు గురయ్యారు. కానీ కేరళలో ఎల్‌డిఎఫ్ నేతలపై అలాంటి చర్యలు ఏవీ లేవు. వారిపై అలాంటి ఒత్తిడి లేదు అని రాహుల్ ఎన్నికల ప్రచారంలో ఎత్తిచూపారు. 'నాపై 36 కేసులు నమోదయ్యాయి. నన్ను 55 గంటలపాటు నిరంతరయాంగా విచారించారు. కానీ కేరళ ముఖ్యమంత్రి, ఎల్‌డిఎఫ్ నాయకులపై ఎలాంటి చర్యలు లేవు అని రాహుల్ అన్నారు. ఆదివారం ప్రధాని మోడీ పాలక్కాడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీ తరచుగా దేవాలయాలు, మతం గురించి మాట్లాడతారు. కానీ ఆదివారం మోడీ ప్రసంగంలో శబరిమల విషయంపై మాట్లాడలేదు. ఈ విషయంలో మోడీ ఎందుకు మౌనం వహించారు? అని రాహుల్ ప్రశ్నించారు. 'ఆయన శబరిమల గురించి మాట్లాడటం మర్చిపోయారు. అయ్యప్ప ఆలయానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించలేదు. దీన్నిబట్టి చూస్తే.. బిజెపి, ఎల్‌డిఎఫ్ కలిసి పనిచేస్తున్నాయని తెలుస్తోంది అని రాహుల్ ఆరోపించారు.

ప్రధానమంత్రి కేవలం ఎన్నికల ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నప్పుడే మతపరమైన అంశాలను లేవనెత్తుతారని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయనకు (మోడీకి) ఓట్లు వస్తే దేవాలయాల గురించి మాట్లాడతారు. లేకపోతే మౌనంగా ఉంటారు అని అన్నారు. శబరిమల ఆలయానికి సంబంధించిన అవకతవకలకు పాల్పడిన వారిని యుడిఎఫ్ అధికారంలోకి వచ్చినప్పుడు జవాబుదారీగా చేస్తామని రాహుల్ స్పష్టం చేశారు.

**మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం**

గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు. 'ప్రాజెక్టుల కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదు. అది మా పాలసీ' అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి

నిన్న ఆదివారం (మార్చి 29) నాడు మొత్తం 80,774 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 27,447 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆదివారం ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది.సాధారణంగా వారాంతాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండి, కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోతుంటాయి. అయితే, వారాంతం ముగియడంతో ప్రస్తుతం రద్దీ కాస్త అదుపులో ఉంది. భక్తులు తక్కువ సమయంలోనే దర్శనం చేసుకుంటున్నారు.

## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

ఈ మేరకు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఈ అంశాన్ని (ఃజీనీ ÷నీఔ।సబ) లేవనెత్తగా ఆర్థిక మంత్రి దీనిపై స్పందించారు. 'లాకర్లలోని వస్తువులను బ్యాంకు సిబ్బంది తనిఖీ చేయలేరు. అలా చేయడం బ్యాంకు రూల్స్‌కి విరుద్ధం. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయి. లాకర్ వార్షిక అ÷-దదెకు 100 రెట్లు పరిహారం చెల్లిస్తున్నాయి' అని ఆమె గుర్తుచేశారు. లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీలు చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని మంత్రి తెలిపారు.

## బంగారు గని వద్ద దుండగుల దాడి..

సాయుధ దుండగులు ఒక్కసారిగా పౌరులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రాంతంలోని గనిపై దాడి జరగడం ఇది రెండోసారి. ఈ ఘటనపై దక్షిణ సూడాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే, దేశ మైనింగ్ మంత్రిత్వ శాఖ ఈ దాడిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ దాడి దేశంలోని బలహీనమైన శాంతి ప్రక్రియకు మరింత విఘాతం కలిగిస్తుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## ఎమ్మార్వో ఆదేశాలకు బహిరంగ అవహేళన..





అధికారులు ఆపివేసిన అదే నిర్మాణానికి, ఎలాంటి లీగల్ అనుమతులు లేకుండా జెసిబి యంత్రాలతో రోడ్డు లెవెలింగ్ పనులు చేపట్టడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. "నిర్మాణం అక్రమమైతే... దానికి రోడ్డు ఎలా వేస్తారు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇంకా తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలకు రాజకీయ అండదండలు ఉన్నాయని, అధికారుల మౌనం కూడా దీనికి సహకారమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అధికారులు కార్యాలయ సమయం ముగిసిన తరువాత, రాత్రి వేళల్లోనే ఈ రోడ్డు పనులు జరగడం అనుమానాలకు తావిస్తోంది. ప్రజలకు అవసరమైన లీగల్ రోడ్లు మాత్రం నిర్లక్ష్యం పాలవుతుండగా, అక్రమ నిర్మాణాలకు ప్రత్యేకంగా రోడ్లు వేయడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**మొత్తం వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని**

పెందుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న ఈ పరిణామాలు, చట్టం అమలుపై పెద్ద ప్రశ్నార్థకంగా మారాయని "చట్టం అందరికీ ఒకటేనా... లేక అక్రమాలకు అండ ఉన్నవారికే వేరేలా?" అనే ప్రశ్నకు సమాధానం కోరుతూ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఏప్రిల్ 1 నుంచి జనాభా గణన మొదటి దశ : ఆర్‌జిఐ



ఈసారి అదనంగా, నివాసితులు తమ వివరాలను వారే స్వయంగా నమోదు చేసుకోగలిగే సదుపాయం కల్పించారు. ఈ సదుపాయం కేవలం దేశంలో నివసించే వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అయితే రెండో దశ ఎప్పుడు ప్రారంభమవుతుందో కొన్ని నెలల్లో తెలియజేస్తామని నారాయణ్ పేర్కొన్నారు.ఈ దశలో కులాన్ని కూడా లెక్కిస్తారు. ఎందుకంటే దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే కుల లెక్కింపు పద్ధతిని ఇంకా ఖరారు చేయలేదు. రెండవ దశలో మతాన్ని కూడా లెక్కిస్తారు అని నారాయణ్ అన్నారు. జనాభా గణన అధికారులు డేటా సేకరణకు వ్యక్తిగత మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తారని, స్వీయ గణన పోర్టల్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని దీనికోసం 16 అంకెల ఐడిని జారీ చేస్తారని ఆయన తెలిపారు. గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు సమాచారాన్ని సరిచూసుకోవడానికి వీలుగా ఆ ఐడిని వారికి చెప్పాలి. ఈ ప్రక్రియలో ఎలాంటి పత్రాలు లేదా రుజువులు సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. జనాభా గణన సమాచారం గోప్యంగా ఉంటుంది. ఎవరితోనూ పంచుకోబడదని ఆయన హామీఇచ్చారు. అలాగే ప్రజలు తమ సమాచారాన్ని నిజాయితీగా పంచుకోవడం అత్యవసరం. జనాభా గణన సమయంలో అందించిన డేటాపై దర్యాప్తుకు ఆస్కారం లేదు అని నారాయణ్ అన్నారు. 2021లో కోవిడ్ కారణంగా జనాభా గణన వాయిదా పడింది. దీంతో 2011 తర్వాత జరుగుతున్న మొదటి జనగణన కావడం గమనార్హం.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, మార్చి 31, 2026


# యువతకు 60,000 ఉద్యోగాలే లక్ష్యం: ఎంపీ సానా సతీష్ బాబు



ఢిల్లీ / అమరావతి ప్రజా భూమి ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ముందడుగు వేస్తున్నారు.రాష్ట్రంలో సుమారు 60,000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా నైపుణ్యాభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల క్లస్టర్ అభివృద్ధి పథకం అమలుపై రాజ్యసభలో ఆయన గళమెత్తారు.రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు మరియు శిక్షణకు అవసరమైన మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సానా సతీష్ బాబు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖను కోరారు. ఎంపీ చొరవతో ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయి. ముఖ్యంగా కాకినాడ, పెద్దాపురం, భీమవరం, సామర్లకోట క్లస్టర్ల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ-సిడిపి ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు మెరుగైన శిక్షణ అందించి, వారిని పారిశ్రామిక రంగానికి సిద్ధం చేయడమే దీని ప్రధాన ఉద్దేశం.తణుకులో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు అత్యంత వేగంగా సాగుతున్నాయని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పనులు పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడనున్నాయి.

కాకినాడ నియోజకవర్గ యువత కు మెరుగైన భవిష్యత్తును అందించడమే తన లక్ష్యమని, వారికి కేవలం ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి పొందేలా నైపుణ్యం అందించేందుకు కట్టుబడి ఉన్నామని సానా సతీష్ బాబు స్పష్టం చేశారు.ఎంపీ సానా సతీష్ బాబు తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రం మారడమే కాకుండా, వేల సంఖ్యలో నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు సుగమం కానున్నాయి.





# మూడు దశాబ్దాల సేవ..విద్యార్థుల జీవితాల్లో వెలుగులు... సోము కాన్వెంట్

### విద్యార్థులలో జ్ఞానం నింపి జీవితాలను మార్చిన సుదీర్ఘ విద్యాయాత్ర...

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం సర్కిల్ పేటలో ఉన్న సోము కాన్వెంట్ అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగులుగా వివిధ హోదాలలో స్థిరపడ్డారు. ఎంతోమందిలో జ్ఞాన దీపం వెలిగించి దాదాపు 40 సంవత్సరాలు విద్యను అందించారు. 1978 వ సంవత్సరం మొట్టమొదటిగా మచిలీపట్నంలో ప్రైవేట్ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సర్కిల్ పేట నందు స్థాపించారు. ప్రైవేటు పాఠశాలలు అందులోనూ తెలుగు మీడియం ప్రైవేటు పాఠశాలలు అరుదుగా ఉన్న రోజుల్లో సోము కాన్వెంట్ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడంలో విజయం సాధించింది. ఈ సోము కాన్వెంట్ ను యాజమాన్యం ప్రారంభించడానికి స్ఫూర్తి,కారణాలు పూర్తి కథనంతో ,సేకరించిన వివరాల ప్రకారం క్యానం వాయునందన్ రావు, శ్రీకృష్ణ రాజకుమారిల మూడవ కుమార్తె అయిన క్యానం సోము కుమారి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తరువాత ఉన్నత విద్యను మధ్యలోనే ఆపివేసి, ఆడపిల్లలు ఇంటికి పరిమితం కాకుండా సమాజంలో రాణించాలని, తను చదువుకున్న చదువు వృధా కాకుండా ఏదో సాధించాలనే తపనతో 1977 జూన్ లో తెలుగు మాధ్యమంలో ఒక ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించడానికి పూనుకున్నారు. 1977-1978 మొదటి సంవత్సరంలో ఆమె 1 వ తరగతికి 10 మంది విద్యార్థులను, ట్యూషన్ కోసం 6 మంది విద్యార్థులను సమీకరించారు. సోము కుమారి పిల్లలకు చదువు ప్రేమగా, శ్రద్ధతో బోధించడంతో తల్లిదండ్రులు ఎంతగానో ప్రభావితులయ్యారు. దీనితో తల్లిదండ్రుల మదిలో మొదలైన ఒక ఆలోచన సోము కాన్వెంట్. పదిమంది ట్యూషన్ తో పడిన బీజం పాఠశాల స్థాపించడానికి దారితీసింది. ఆ పాఠశాల మహావృక్షమై 'సోము కాన్వెంట్' గా పేరు సంపాదించింది. సోము కుమారి బోధన, పిల్లల పట్ల చూపిన శ్రద్ధ, తల్లిదండ్రులను, స్థానిక నివాసితులను ఆకట్టుకోవడంతో, 1980–81 కాలంలో నాల్గవ సంవత్సరానికి సోము కాన్వెంట్ విద్యార్థుల సంఖ్య 300కి పెరిగింది. పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నందున, వ్యవస్థాపకురాలు సోము కుమారి యొక్క ఇతర నలుగురు సోదరీమణులు 1978 నుండి 1983 వరకు సోము కాన్వెంట్లో చేరారు. సోము కాన్వెంట్లో విద్యార్థుల సంఖ్య 300కి పెరగడంతో, సోము కుమారి తల్లి అయిన క్యానం శ్రీకృష్ణ రాజకుమారి, జూలై 1981 లో తన సొంత డబ్బుతో సర్కిల్ పేట మెయిన్ రోడ్లో ఒక పెద్ద ఇంటిని కొనుగోలు చేసి, దానిని తన కూతురు నిర్వహిస్తున్న కాన్వెంట్ కు అద్దెకు ఇచ్చారు.1985-86 సంవత్సరంలో పాఠశాల విద్యార్థుల సంఖ్య 600కి పెరిగింది. అప్పటివరకు ప్రాథమిక , ప్రాథమిక ఉన్నత పాఠశాల గా ఉన్న సోము కాన్వెంట్ 1986 సంవత్సరం నుండి సోము ఉన్నత పాఠశాలగా మారి, శ్రీ సోము ఉన్నత పాఠశాలగా సరికొత్తగా రూపాంతరం చెందింది. 1989 నాటికి సోము కుమారి, ఆమె ఇద్దరు అక్కలు, ఒక చెల్లెలు వివాహం చేసుకున్నారు. 1989 నుండి 2005 వరకు, వ్యవస్థాపకురాలి చెల్లెలు అయిన క్యానం శ్రీకృష్ణ కేశవకుమారి, స్థానికంగా నివసిస్తున్న తన వివాహిత సోదరి విజయలక్ష్మి సహాయంతో పాఠశాలను నిర్వహించారు.2006 వ సంవత్సరంలో ఆరోగ్య సమస్యల కారణంగా పాఠశాలకు హాజరుకాలేక, క్యానం శ్రీకృష్ణ కేశవకుమారి పాఠశాలను మూసివేయాలని నిర్ణయించుకున్నారు. ఆమె పాఠశాల నిర్వహణను మచిలీపట్నం స్థానిక నివాసి అయిన కొల్లు ఫణింద్రకు బదిలీ చేయాలనుకుని చొరవ తీసుకుని, 2012లో పూర్తిగా అప్పగించారు. క్యానం శ్రీకృష్ణ కేశవకుమారి 2015 లో హైదరాబాద్ లో మరణించారు.మచిలీపట్నం, సర్కిల్పేట్లో సుమారు 30 సంవత్సరాలుగా విజయవంతంగా నడుస్తున్న శ్రీ సోము ఉన్నత పాఠశాల/సోము కాన్వెంట్, ఎంతోమంది ఇంజనీర్లు, వైద్యులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు మొదలైన ఎందరో విద్యావంతులను తయారు చేసింది. పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన కొందరు మంది విద్యార్థుల వివరాలు- శాయన సుధాకర్, న్యాయవాది, కార్యదర్శి, బార్ అసోసియేషన్, మచిలీపట్నం వావిలే రాయపురెడ్డి, హైకోర్టు న్యాయవాది, మచిలీపట్నం/హైదరాబాద్ ,డాక్టర్ రాళ్లపల్లి రామ్ ప్రసాద్, ఆర్థోపెడిక్ సర్జన్, మచిలీపట్నం, డాక్టర్ కె.ఎం. మహేశ్వరి, న్యాయార్, యు ఎస్ ఏ, తుమ్మల నరేంద్ర, ఐటీ ప్రొఫెషనల్, శశి కుమార్ కొల్లు, ఐటీ ప్రొఫెషనల్, ఎం సాంబశివ రావు, బిల్డర్, ఎం. శ్రీనివాసరావు, బిల్డర్, గుంటుపల్లి నరేంద్ర, బిల్డర్. ఇలా సోము కాన్వెంట్ కు చెందిన కొందరు పూర్వ విద్యార్థులు, మచిలీపట్నంలో పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరు కావాలని సోము కుమారిని, ఆమె సోదరీమణులను ఆహ్వానించారు. ఉపాధ్యాయురాలు సోము కుమారి వారు ప్రతిపాదించిన పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరు కావడానికి అంగీకరించారు. దీనితో పాఠశాల స్థాపించిన వ్యవస్థాపకురాలితో త్వరలో పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# చంద్రబాబు , పవన్, లోకేష్, బుద్ధప్రసాద్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం



అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి మోపిదేవి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ చిత్రపటాలకు కొక్కిలిగడ్డ, బొబ్బ ర్లంక గ్రామ ప్రజలు సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. మోపిదేవి నుండి కొక్కిలిగడ్డ వెళ్లే జిల్లా పరిషత్ రహదారి ఇటీవల నూతన రహదారిగా నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. దశాబ్దాల కాలంగా అధ్వానంగా ఉన్న రహదారిపై పడిన కష్టాలను కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతీకాలంలోనే నూతన రహదారి నిర్మాణం చేపట్టడంతో ఆయా గ్రామాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. కొక్కిలిగడ్డ, బొబ్బర్లంక గ్రామ సర్పంచ్లు దిడ్ల జానకి రాంబాబు, దొబ్బలపూడి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యులు దిడ్ల రాణి, సనాక వెంకట రాజేష్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చందన రంగారావు, టిడిపి , జనసేన మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు , పూషడపు రత్న గోపాల్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రావిరత్నగిరి, కూటమి నాయకులు దొప్పలపూడి జగదీష్, కేసాని శివుడు, మేరకనపల్లి నరేష్, ఎడ్లపల్లి లక్ష్మణరావు ఉన్నారు.



# టిడ్కో జి ప్లస్ త్రీ గృహాలను లాంఛనంగా ప్రారంభించి మంత్రి కొల్లు రవీంద్ర


మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:





పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారుసోమవారం ఉదయం రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తో కలసి రెండో విడతలో నగరంలోని రుద్రవరంలో 1089 మంది లబ్ధిదారులకు పీఎంఏవై... ఎన్టీఆర్ నగర్ టిడ్కో జి ప్లస్ త్రీ గృహాలను లాంఛనంగా ప్రారంభించి సంబంధిత పత్రాలను, నమూనా తాళం చెవులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు.అందులో భాగంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండో విడతగా 2,50,893 గృహాలను లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేస్తున్నారన్నారు. ఇది నిజంగా ఒక శుభదినం అని అన్నారు.ఆనాడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు వెంకయ్య నాయుడు సహకారంతో రాష్ట్రానికి 2లక్షల 50 వేల ఇల్లు మంజూరయ్యేలా కృషి చేశారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం షేర్వాల్ సాంకేతికతో ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు.అందులో భాగంగా మచిలీపట్నంలోని రుద్రవరంలో 6,400 ఇల్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించిన పనులు ప్రారంభించి దాదాపు పూర్తి చేశామన్నారు. ఎన్నికల తర్వాత ఆ పనులు పూర్తిగా ఆగిపోయాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క పేదవారికి ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చామన్నారు. సొంతిల్లు లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నట్లు తాము గమనించామన్నారు. ఆ ప్రకారం రుద్రవరంలో 1,440 ఇల్లు పూర్తి చేశామన్నారు ఇప్పటివరకు 1089 మంది రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారని వారికి నేడు ఇళ్ల తాళాలు అప్పగిస్తున్నామన్నారు.కొన్ని పునాది స్థాయిలో ఆగిపోయాయని, ఇంకా 1,800 ఇల్లు నిర్మించి పేదవారికి త్వరలో అందజేస్తామన్నారు. ఈ టిడ్కో గృహాల సముదాయంలో మురుగునీటి వ్యవస్థను, సెప్టిక్ ట్యాంకును, అంగన్వాడీ పాఠశాలను, కమ్యూనిటీ హాలును, షాపింగ్ కాంప్లెక్స్ ను, ప్రహరీని ఏర్పాటు చేయడంతో పాటు భద్రత కోసం గార్డును కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం సి ఎస్ ఆర్ నిధులను కూడా వినియోగిస్తున్నామన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే లబ్ధిదారులు నేరుగా తనను సంప్రదించాలని కోరారుకొంతమంది లబ్ధిదారులు టిడ్కోగృహాల కోసం ఇదివరకు 20, నుంచి 30 వేల రూపాయలు చెల్లించారని, ఆ మొత్తాలను వారికి తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమ ఫలాలు విజయవంతంగా అందరికీ అందజేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 64 లక్షల మంది లబ్ధిదారులకు సంవత్సరానికి 35 వేల కోట్ల రూపాయలు, నెలకు 2,700 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు.తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ ల సరఫరా, అన్న క్యాంటీన్, గుంతలు లేని రహదారులు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.రాబోయే రోజుల్లో పేద ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల భూమిని ఇళ్లస్థలాలుగా కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, అందులో భాగంగా ఇటీవల 1 లక్షా 50 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్సెలర్ మిటల్ స్టీల్ ప్లాంట్ ను త్వరలో పూర్తి చేసుకుంటున్నామన్నారు బందరు ఓడరేవు నిర్మాణం 2026..27 సంవత్సరానికి పూర్తయి ఓడలు కూడా రానున్నాయన్నారు. తద్వారా ఓడరేవు ఆదారిత పరిశ్రమలు కూడా రానున్నాయని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తినడానికి ఆహారము, కట్టుకోవడానికి దుస్తులు, ఉండటానికి ఇల్లు చాలా అవసరం అన్నారు.ఈ టిడ్కో జి ప్లస్ త్రీ ఇళ్లను ప్రభుత్వం ఎంతో నాణ్యతతో, అత్యాధునిక షేర్వాల్ సాంకేతిక తో నిర్మించిందన్నారు. పేదల జీవితాల్లో మార్పు దిశగా ఒక ఆస్తిని లభించినట్లు అయిందన్నారుటిడ్కో ఇళ్లలో మూడు రకాల కేటగిరీలు ఉన్నాయని, 300 చదరపు అడుగుల ఫ్లాట్ విలువ 6.55 లక్షల రూపాయలు కాగా ఆ మొత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా భరిస్తూ ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు కేవలం ఒక రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వటం జరుగుతుందన్నారుఅదేవిధంగా 365 చదరపు అడుగుల గృహాలకు సంబంధించి అయ్యే ఖర్చు 7 లక్ష 55 వేల రూపాయలలో 4.15 లక్షల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని, లబ్ధిదారుని వాటా కింద 25 వేల రూపాయలు మిగిలిన 3.15 లక్షల రూపాయలను వాయిదాల రూపంలో బ్యాంకు రుణం చెల్లించాల్సి ఉందన్నారు.అలాగే 430 చదరపు అడుగుల ఫ్లాట్ విలువ 8.55 లక్షల రూపాయ లు అవుతుందని, 4.40 లక్షల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని, లబ్ధిదారు డు తన వాటా కింద 50వేల రూపాయలు, 3.65 లక్షల రూపాయలు బ్యాంకు రుణం వాయిదాలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు నుండి పొందిన రుణం సకాలంలో తిరిగి చెల్లించాలని ఆల స్యం చేస్తే వడ్డీ పెరిగిపోతుందన్నారు. ముఖ్యంగా వాయిదా కంతుల కంటే కొంత ఎక్కువగానే పైకం చెల్లించినట్లయితే రాను రాను వడ్డీ తగ్గుతుందన్నారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రతి పేదవానికి శాశ్వత గృహం నిర్మించి ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇందులో భాగంగా మచిలీపట్నంలో గతంలోనే 6 వేల గృహాల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో ప్రస్తుతం రుద్రవరంలో 1440 గృహాలు నిర్మించడం జరిగిందని, రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న 1089 మందికి ప్రస్తుతం గృహాలు అందజేయడం సంతోషదాయకమన్నారు.

**కొందరు లబ్ధిదారుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.:**సామ రమేష్, వెంకట లలిత సామా రమేష్ మాట్లాడుతూ తాము చాలా పేదవారమని, మచిలీపట్నంలోని రామ లక్ష్మణ్ వస్త్రాల దుకాణంలో పనిచేస్తున్నానని, గొడుగు పేటలో అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, అద్దెలు చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నానని. 2018లో తాను 500 రూపాయలు టిడ్కో గృహాల కోసం చెల్లించాలని, ప్రస్తుతం తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో టిడ్కో గృహం ఏ.. 26లో ఫ్లాట్ నెంబర్ జి..8 పొందినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

**కూనపురెడ్డి లక్ష్మి:** తాను రోజువారి కూలీకి వెళుతుంటానని, మచిలీపట్నం లోని మల్కాపురంలో అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, చాలా పేదరాలినని, అద్దె చెల్లించుటకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, 2018లో 500 రూపాయలు టిడ్కో గృహం కోసం చెల్లించాలని, టిడ్కో గృహం ఏ..22లో ఎఫ్..6 ఉచితంగా తనకు దక్కడం చాలా సంతోషంగా ఉందని, అందు లకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయు డుకు,మంత్రి కొల్లు కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



**యనమల శ్యామల:**తాము పేద కుటుంబానికి చెందినవారమని పెదవుల్లిపాలెం లో అద్దె ఇంట్లో నివసిస్తున్నామని తన భర్త బాజీ బాబు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నారని కిట్కో గృహం కోసం 500 రూపాయలు చెల్లించామని ప్రస్తుతం ఏ 19 బ్లాక్ లో ఎఫ్...9 కిట్కో గృహం ఉచితంగా అందించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అందులకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబా బు నాయుడుకు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, మచిలీపట్నం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మార్కెటింగ్ ఏడి నిత్యానందం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, గృహ నిర్మాణ సంస్థ ఈఈ బుచ్చి బాబు, మునిసిపల్ డి ఈ నాగరాజు,



మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ , మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, , మాజీ కార్పొరేటర్ సమతాకీర్తి, స్థానిక నాయకులు వెంకటస్వామి, రమేషు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# తిప్పపాలెంలో నూతన పీఎంఏవై గృహం ప్రారంభించిన ఎమ్మెల్యే


### గృహ నిర్మాణాల సమాచారం సక్రమంగా చెప్పలేకపోయిన సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం



అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం సోమవారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ శివారు తిప్పపాలెంలో నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేశారు. తిప్పపాలెం లే-ఔటులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మంజూరైన రూ.1.80 లక్షలతో యండలూరి భవానీ నిర్మించుకున్న ఈ గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, లబ్ధిదారులకు తాళం అందచేశారు. ఈ సందర్భంగా లే-ఔటులో ఎన్ని గృహాలు మంజూరు అయ్యాయి? ఎన్ని పూర్తి అయ్యాయి? అని అడిగిన ఎమ్మెల్యేకు సరైన సమాచారం చెప్పని సిబ్బం దిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. సిబ్బందిపై చర్యలకు సిఫార్సు చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికా రి పెనుమూడి సాయిబాబుకు సూచించారు. అవనిగడ్డ మండలంలో గృహ నిర్మాణ సామాగ్రి లెక్కలు చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించగా, ఎన్నికల ముందు వచ్చిన 772 కట్టల సిమెంట్ గడ్డ కట్టేసిం దని సిబ్బంది వివరించారు. ఈ మేరకు అధికారులకు నివేదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, ఎంపీడీఓ మరియాదేవి, ఎంపీటీసీ బొప్పన భాను, మండల ప్రత్యేక అధికారి పల్లగాని విష్ణు, హౌసింగ్ ఏఈలు తాడేపల్లి కార్తికేయ, ఆది ధర్మేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీజీపీ ముందు లొంగిపోయిన మావోయిస్టులు




విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి : దళంతో కలిసి లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు నారాయణఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అయ్యింది.మేం ఇచ్చిన పిలుపుతో 9 మంది లొంగిపోయారు ప్రభుత్వం తరపున అన్ని రకాల బెనిఫిట్స్ అందిస్తాం అని డీజీపీ అన్నారు.

# సమాజంలో పేదరిక నిర్మూలనకు దాతల భాగస్వామ్యం ఆదర్శనీయం

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి

సోమవారం సాయంత్రం అవనిగడ్డ రెవిన్యూ హాలులో పీ-4 "ఆకాంక్ష నుంచి సాధన" స్వర్ణ ఆంధ్ర - 2047 సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం సమాజంలో పేదల అవసరాలు తీర్చేలా సాగటంతో పాటు అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహిస్తోందన్నారు. గ్రామాల్లో పేద విద్యార్థుల చదువుకు, నిరుపేద ఎస్టీల జీవనోపాధికి పీ-4 మార్గదర్శులు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకం అన్నారు. పీ-4 ప్రోగ్రామ్ మార్గదర్శులు పంద్రాజు లంకమ్మ ప్రసాద్, సూర్యదేవర సాంబశివరావు, యర్రంశెట్టి నాగబాబులను సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయి బాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, స్వచ్ఛ ఏపీ డైరెక్టర్ బోలెం నాగమణి, మార్గదర్శి పంద్రాజు లంకమ్మ ప్రసాద్, విద్యుత్ ఏడీఈ సుబ్రహ్మణ్యం, మత్స్య శాఖల అసిస్టెంట్ డైరెక్టర్ ప్రగతి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలుగుదేశం

### టీడీపీ కార్యకర్త మృతి.. వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల భీమా చెక్కు అందజేత



అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి కోడూరు: దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు.విశ్వనాధపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ క్రియాశీలక సభ్యుడు బత్తుల నాగరాజు చిత్రపటానికి సోమవారం కనపర్తి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి లోకేష్ సూచనలతో 5 లక్షల బీమా చెక్కులు మృతుని భార్యకు అందజేశారు.భవిష్యత్తులో బాధిత కుటుంభ సభ్యులకు ఎటువంటి అవసరం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, లోకేష్ ఇచ్చిన భరోసాను కనపర్తి వివరించారు.

పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులు లాగా చూసుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని , అర్ధరాత్రి వేళ ఫోన్ చేసిన లోకేష్ టీం సభ్యులు సహాయం చేయడంలో ముందుంటారని కనపర్తి తెలిపారు.ఈకార్యక్రమంలో దివి మార్కెట్ యార్డు చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు తోట సాంబశివరావు,టీడీపీ నాయకులు పరుచూరి దుర్గాప్రసాద్, రేపల్లె ప్రతాప్,కోట సాయి, జాన్ విల్సన్,ఐదే పిచ్చయ్య స్థానిక పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలూరులో ఆదిత్య విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి శివకుమార్

ప్రజాభూమి ఏలూరు

స్థానిక అగ్రహారం 1టౌన్ పరిధిలో ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగాలు అంది స్తామని చెప్పి అధిక ఫీజులు వసూలు చేస్తు న్నారని ఆరోపించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజులతో పోలిస్తే రెట్టింపు ఫీజులు వసూలు చేస్తున్నారని, అలాగే కాండేషన్, ల్యాబ్, రికార్డు వంటి పేర్లతో అద నపు భారాన్ని మోపుతున్నారని అన్నారు. సరైన రసీదులు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేయ డం కూడా తప్పని విమర్శించారు. క్యాంపస్ డ్రైవ్ పేరుతో విద్యార్థులను మభ్య పెట్టి, కొంతమందికే తక్కువ ప్యాకేజీతో ఉద్యోగాలు ఇస్తున్నారని, మిగతా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సమగ్ర దర్యా ప్తు జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కత్తి మీద సాముగా మారిన పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం

- ఆన్లైన్ బిల్లులకు ససేమిరా అంటున్న కొందరు యజమానులు
- చేతి డబ్బులు పెట్టుబడులు పెట్టి కడుతున్న కొందరు కార్యదర్శులు
- కుళాయిలు దమ్మి చేయమని అధికారుల ఆదేశం, పెద్దవారితో పెట్టుకోవడం కష్టమని అంటున్న కార్యదర్శులు



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నెల పూర్తిగా అయిపోవడంతో పంచాయతీ అభివృద్ధి అధికా రులుగా పేరుందిన గ్రామ కార్యదర్శిలకు పంచాయతీ పన్నుల వసూలు నూటికి నూరు శాతం పూర్తి వసూళ్లు చేయడం కత్తి మీద స్వాముగా మారింది. ఇప్పటికే 80% పన్నులు వసూలు చేసినప్పటికీ మిగిలిన 20 శాతం కూడా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు గ్రామ కార్యదర్శి ల మెడపై కత్తి పెట్టిన చందంగా ఒత్తిడి తెస్తున్నారు. దీంతో గ్రామ కార్యదర్శులకు పన్నులు ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందం గా తయారైంది.

**ఆన్లైన్ బిల్లులకు నో చెప్తున్న కొందరు యజమానులు:** గతంలో ఇల్ల పన్నుల కు రసీదు ఇచ్చి డబ్బులు తీసుకునేవారు. ఇప్పుడు ఆన్లైన్లో పన్నులు చెల్లింపు విధానం పెట్టడంతో కొందరు ఇల్ల యజమానులు తమకు ఆం డ్రాయిడ్ ఫోన్లు లేవని ముందు బిల్లులిస్తేనే గాని చెల్లించబోమని తిరిగి పంపిస్తున్నారు. దీంతో ఎంత నచ్చ చెప్పిన వినకపోవడంతో కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.

**కుళాయిలు దమ్మీ చేయమనే ఆదేశాలతో దిక్కుతోచని స్థితిలో కార్యదర్శులు:** గ్రామాల్లో కొందరు భూస్వాములు, రాజకీయ నాయ కులు సమయానికి ఇళ్లల్లో లేకపోవడం వల్ల, మరో కారణం వల్ల ఇంటి పన్ను కట్టలేని పరిస్థి తుల్లో వారి కుళాయిలను డమ్మీ చేయమని ఉన్నతాధికారుల ఆదేశాలు గ్రామ కార్యదర్శు లకు తలనొప్పిగా మారింది. ఆ సమయంలో వారి పరిస్థితి ముందు గొయ్యి,వెనక గొయ్యి అన్న మాదిరిగా తయారైనట్లు తెలుస్తోంది. పెద్దవారితో పెట్టుకోవడం కష్టమని ఎలా డమ్మీ చేయగలమని ఉన్నతాధికారులతో మొరపెట్టు కుంటున్నట్లు తెలుస్తోంది.

**చేతి డబ్బులు పెట్టుబడులు పెట్టుకుంటున్న మరికొందరు:** మార్చి నెలాఖరు నాటికి నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసిన వారే ఉద్యోగాలు బాగా చేస్తున్నట్లు లెక్కని ఉన్నతా ధికారులు హెచ్చరించడంతో కొందరు బయట అప్పు తెచ్చి మరి పెట్టుబడులు పెట్టి పన్నుల వసూలుకు కట్టి రసీదులు దగ్గర పెట్టుకుని తర్వాత వసూలు చేసే విధంగా ఉద్యోగాలు కాపాడుకుంటున్నట్లు సమాచారం. కాగా రాత్రి 8 గంటల దాకా ఈ పన్నులు వసూలు కోసం తిరగావాల్సి వస్తుందని, వెట్టి చాకిరీ ఉద్యో గముగా పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగం తయారయిందని మరికొందరు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. ఇప్పటికే కొంతమంది గుండెపోటులతో ఒత్తిడి తట్టుకోలేక మృతి చెందుతున్నారని ఇదే పరిస్థితి కొనసాగితే మరింత మంది అలా ప్రాణాలకు ముప్పు పరిస్థితి తెచ్చుకోవడం తప్పదని అంటున్నారు.

**ప్రజలకూ ఇబ్బందులే:** గ్రామ కార్యదర్శులు, సిబ్బంది కూడా పన్నులు వసూలు కోసం నిత్యం ఊళ్ళలో తిరగడంతో రోజువారి ప్రజలకు అవసరమైన సమస్యలు పరిష్కరించే నాధుడు లేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కార్యదర్శి ఆఫీస్ లో లేకపోతే సమస్యలు ఎలా పరిష్కరాలు అవుతాయని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

**50% రసీదులను ఆఫ్లైన్లో అనుమతించాలి:** ఇప్పుడు అనుసరిస్తున్న విధానంలో అన్ని ఆన్లై న్లో రసీదులు పంపడం కార్యదర్శులుకే కాకుం డా ప్రజలకు కూడా ఇబ్బందికరంగా మారిం దని, రసీదులు వెంటనే కావాల్సిన వారికి ఇచ్చే విధంగా గతంలో మాదిరిగా 50% మందికి ముందుగా రసీదులు ఇచ్చి నగదు పుచ్చుకునే విధంగా విధానాన్ని కూడా అమలు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీరామ్ నగర్‌లో చలివేంద్రం ప్రారంభం.. పలువురు ప్రముఖుల హాజరు



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

స్థానిక శనివార్ పేటలోని శ్రీరామ్ నగర్‌లో శ్రీశ్రీ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ సంస్థల డైరెక్టర్ శ్రీ శ్రీ శర్మ నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరై చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డివిజన్ ఇంచార్జిలు కడియాల విజయలక్ష్మి, సోమిశెట్టి రాము, చేకూరి గణేష్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ , స్థానిక నాయకులు లంక రాజబాబు, వేమూరి శ్రీధర్, మట్టా రంజిత్, ఎం వెంకటేశ్వరరావు, యలమర్తి లక్ష్మి, ఎం ఎస్ ఎన్ శర్మ గారు, పి వరప్రసాద్, పి రామారావు, మంచం వెంకటేశ్వరరావు వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొ న్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల స్ఫూర్తితో పోరాడాలి- పిడిఎస్ యు



ప్రజాభూమి బుట్టాయగూడెం

స్థానిక బిసి బాలుర వసతి గృహంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వసతి గృహంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు విద్యార్థులతో పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ యుజిసిని నిర్వీర్యం చేస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఉద్యోగఅవకాశాలు కల్పించ కుండా నిరుద్యోగులను తీవ్రమైన అన్యాయానికి గురిచేసిందన్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా బాంబు దాడులు యుద్ధం చేయడంపై నరేంద్ర మోడీ శాంతి చర్చలు జరపాలని స్పందించకపోవడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 77ను రద్దు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. దీనివలన పి జి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు కావడం లేదని అన్నారు. దీనివలన పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించడానికి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచకపోవడం వలన నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించకపోవడం వలన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించడానికి భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్ ల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వేంచేసి ఉన్న, ప్రసిద్ధ పంచ రామ క్షేత్రం శ్రీ క్షీరారా రామలింగేశ్వర స్వామి ని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సోమవారం దర్శించుకున్నారు. ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, దేవస్థానం కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు,వేద పండితులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామివారి దర్శనం అనంతరం చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాంటిసోరి స్కూల్ అధినేత కె. వి కృష్ణ వర్మ, బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్, ఎర్రం శెట్టి పద్మారావు కొల్లి కొండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టరు



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఎన్టీఆర్ గృహాల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఉంగుటూరు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ఉంగుటూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మ రాజుతో కలిసి ప్రజాసమస్యల పరిష్కార వేది క (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన ప్రతీ విజ్ఞప్తిని వాటిలో తెలియ జేసిన విషయాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి, నిబంధనల మేరకు పరిష్కరించాల న్నారు. పిజిఆర్ యస్‌లో అందిన ప్రతి అర్జీ రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ యస్ లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యం త ప్రాధాన్యతను ఇస్తున్నదని, కావున అధికా రులు క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్య లకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చేసి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. భూ సమస్యలు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్క రించుకోవాలని కోరారు. ఇంచార్జ్ ఆర్డీఓ దేవ కీదేవి, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ గంజి రాజ్ మనోజ్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తహసీల్దార్లు, రెవిన్యూ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభ

జిల్లా అధ్యక్షులుగా పి నారాయణద, కార్యదర్శిగా ఎం కిరణ్ కుమార్ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

జిల్లా పరిషత్ కాంప్లెక్స్‌లోని 4వ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ (బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్) అసోసియేషన్ (ఆప్బాదీజీూ) ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు మరియు ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియో జకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టులు నిజాయితీగా, నిష్పక్షపాతంగా వార్తలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. సమాజంలో జరుగు తున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకువచ్చే శక్తి జర్నలిస్టులకు ఉందని,వారి కృషి వల్లనే ప్రజలకు సరైన సమాచారం చేరుతుందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభు త్వం మరియు సంబంధిత సంస్థలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో ఆప్బాజీజీ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎస్.డి. జబీర్, ప్రధాన కార్యదర్శి వై.వి. హరీష్, సీనియర్ పాత్రికేయులు బాల సౌరి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కే శంకర్రావు,పి కళ్యాణ్ లు పాల్గొన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడు పి. నారాయణ, కార్యదర్శి కిరణ్ కుమార్,ఇతర కమిటీ సభ్యులు కు వచ్చిన జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించి సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమం ముగింపులో నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలి స్టుల ఐక్యతతో సంఘం మరింత బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక చేసిన జిల్లా కలెక్టర్




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హితబోధ చేశారు. ఉంగుటూరు మండలం కైకరంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని సోమవారం జిల్లా కల క్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ సౌక ర్యాలు, విద్యార్థుల విద్య అభ్యాసన స్థాయిలను పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో దోమల నియంత్రణ నెట్ లను ధ్వంసం చేసినట్లు గుర్తించి, వివరాలను వసతి గృహం వార్డెన్ని అడిగి తెలుసుకున్నారు. వస తిగృహంలోని విద్యార్థులే దోమల నియంత్రణ నెట్‌లను ధ్వంసం చేసారని తెలియజేయడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వసతి గృహం లో దోమలు ఎక్కువగా ఉండడంతో విద్యా ర్థులు విషజ్వరాల బారిన పడకుండా ఉండేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ వసతి గృహం లోనూ దోమల నియంత్రణ నెట్ లను ఏర్పా టుచేసిందన్నారు. కొందరు ఆకతాయిల కార ణంగా నెట్‌లు పాడైపోయాయని, దీని కార ణంగా దోమలు ప్రబలి మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలుతాయన్నారు. వస తిగృహంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వసతిగృ హం పరిసరాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిఘా పెట్టాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ప్రవర్తన నియంత్రణలో ఉండేలా, ఆకతాయి ధోరణి మార్చుకునేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని వసతి గృహం వార్డెన్ ను కలెక్టర్ ఆదేశించారు. భోజనం మెనూ ప్రకారమే అం దించాలన్నారు. టాయిలెట్లు, వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాల న్నారు. అనంతరం ఉంగుటూరు లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థినుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకు న్నారు. మెనూ, సౌకర్యాలు , భోజనం నాణ్య తను గురించి అడిగి తెలుసుకున్నారు. టాయి లెట్లు, వసతిగృహం పరిసరాలలో పరిశుభ్రత ను పరిశీలించారు. విద్యార్థినిల ఆహారానికి అవసరమైన కూరగాయలను ప్రకృతి సాగు ద్వారా వసతిగృహం ఆవరణలో పెంచే విధం గా (కిచెన్ గార్డెన్స్) చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వసతిగృహం వార్డెన్ ను ఆదేశించారు. ఇంచార్జ్ ఆర్డీఓ దేవకీదేవి, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ గంజి రాజ్ మనోజ్, ,సహా యక సాంఘిక సంక్షేమ శాఖాధికారి నాగసా యి, వార్డెన్ గణపతి, ప్రభృతులు పాల్గొన్నారు.

# పేదలు, మహిళల కళ్ళల్లో వెల్లువిరిసిన ఆనందం

- మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో 2016 టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు.
- లబ్ధిదారులకు ఇంటి తాళం తో పాటు చీర అందజేసిన మంత్రులు శ్రీనివాస్ వర్మ, నిమ్మల, జిల్లా కలెక్టర్ నాగరాణి తదితరులు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో పేదలు, మహిళల కలలో ఆనందం వెల్లివిరిసింది. పాలకొల్లులో రాష్ట్ర జలవ నుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో 2016 టిడ్కో ఇళ్ళ గృహప్రవేశాలు అటహాసంగా జరిగాయి. ఈ గృహప్రవేశాల కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి. నాగరాణి తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది లబ్ధిదారులతో ఎల్ అండ్ టి కాలనీ ప్రాంగణం అంతా పండగ వాతావరణం చోటు చేసు కుంది. ముందుగా టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల శిలాఫలకమం ను మం త్రులు శ్రీనివాస్ వర్మ, నిమ్మల, కలెక్టర్ నాగరాణి లు ఆవిష్కరించారు. లబ్ధిదారులకు ఇంటి తాళంతో పాటు చీర, పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. నూతన ఇళ్లల్లోకి ఇంటి కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఈరోజుటిడ్కో వాసులకు పండుగ రోజు 2014–19లో మొదటిసారి ఎమ్మెల్యేగా తెలుగుదేశం ప్రభుత్వం 6140 టిడ్కో ఇళ్ల పథ కానికి రూపకల్పన చేసిందని, అప్పట్లోనే కొన్ని గృహాలు 100 శాతం పూర్తికాగా మరికొన్ని 70 నుంచి 90 శాతం పూర్తయ్యాయి అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా వాటిని పూర్తి చేయకుండా.. మౌలిక సదుపాయాలు కల్పించకుండా వదిలేసిందన్నారు. టిడిపి ప్రభు త్వంలో పూర్తయిన ఇళ్ళను బ్యాంకుల్లో లబ్ధిదారుల పేరుతో తాకట్టు పెట్టి 160 కోట్ల రుణ సొమ్మును జగన్ దారి మళ్లించాడు అన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తి కావాల్సిన గృహాలకు అరబస్త సిమెం ట్, రూపాయి ఖర్చు చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వం లో పేదలు మహిళలకు సొంతింటి కల తీర్చాలంటూ టిట్కో ఇళ్ల కోసం వైకాపా ప్రభుత్వంపై నేను పెద్ద యుద్ధమే చేశాను. పోస్ట్ కార్డులు, నిరాహార దీక్షలు, ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర, లబ్ధిదారులతో కలిసి నిరసన కార్యక్రమాలు, సైకిల్ పై అమరావతికి సైతం వెళ్లాను అన్నారు. అప్పట్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న నన్ను పోలీసుల బలవంతంగా అరెస్ట్ చేసి అనేక పోలీస్ స్టేషన్లకు తిప్పడంతోపాటు 25 కేసులు నమోదు చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడైన గృహాలను , ఇంకా పనులు జరగాల్సిన గృహాలను అందరికీ అందించాలనే ఉద్దేశంతో పనులు వేగవంతంగా జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తూ వారం వారం పర్యవేక్షిస్తూ అందులో భాగంగానే నేడు 2016ప్రారంభించుకుంటున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. మిగిలిన మరో 1500 గృహాలను వచ్చే జులై కల్లా అంద జేసేలా పనులు వేగవంతంగా చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిం దని, ఈ ఏడాదిలో ప్రతి లబ్ధిదారుడికి ఇంటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాను అని చెప్పారు. ఎన్టీఆర్ టిడ్కో ఇళ్లు పాలకొల్లు నియోజ వర్గానికి సంబంధించి నా మానస పుత్రికలు. ఇక్కడ కావాల్సిన సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తా. మీరంతా కూడా కొత్త ఇళ్లల్లో ప్రవేశించి సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటున్నానని మంత్రి నిమ్మల తెలిపారు.

**నెంబర్ వన్ స్థానం నిమ్మలదే– కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ**

రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేలు 164 మందిలో నెంబర్ వన్ స్థానం ఎప్పటికీ మంత్రి నిమ్మల రామానాయుడు దేనని, రెండో స్థానం నుంచి మిగిలిన వారంతా పోటీ పడాలని స్వయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు చెప్పారని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఇటీవల కూటమి ఎమ్మెల్యేలతో చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారని, ఆ సమావేశంలో నేను కూడా ఉన్నానని ప్రజలతో నిత్యం మమేకమవు తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమంలో ముం దుకు తీసుకు వెళ్తున్న మంత్రి నిమ్మలను అభినందించారంటూ చెప్పు కొచ్చారు. ప్రజల కోసం పనిచేయాలనే ఉన్నటువంటి ప్రజా నాయకుడు నిమ్మల మీకు ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టమన్నారు. రాష్ట్రంలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలయికతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాయని మంచి ప్రభుత్వాన్ని ఆద రించాలని మంత్రి శ్రీనివాస్ వర్మ కోరారు. మంత్రి రామానాయుడు మండుటెండలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక టెంట్లు వేసి శీతల పానీయాలు అందిస్తూ భోజనాలను ఏర్పాటు చేశా రు. సభలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ విజ య్ సారథి, కూటమి నాయకులు బోణం చినబాబు,నాని, ఉన్నమట్ల కబర్ది, పెచ్చెట్టి బాబు, యర్రంశెట్టి పద్మారావు, గండేటి వెంకటేశ్వ రరావు,కర్నెన గవురు నాయుడు,కర్నేన రోజారమణి, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ,రుద్రరాజు సత్యనా రాయణ రాజు,బొప్పన హరి కిషోర్,చిలికూరి బాలాజీ,కడలి గోపి,తుల రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, మహమ్మద్ జానీ, రమేష్ రాజు, కొల్లి కొండ ప్రసాద్, అల్లూరి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం

- ఈతకోటలో రూ.1.62కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- స్వచ్ఛరథాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కూటమి పాలనలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ఈతకోటలో రూ.1.62కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈతకోట పంచాయతీ ఏరియాలో మాట్ల సత్యనారాయణ ఇంటి నుంచి ఎన్ హెచ్16 వరకూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ.50లక్షలతో నిర్మించిన సిసీ రోడ్లు, జని పిరెడ్డి గంగారావు ఇంటి నుంచి ఆర్అండ్ బి రోడ్డు వరకూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈతకోట నుంచి ముమ్మిడివరప్పాడు వరకూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు రూ.82 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో తడిచెత్త, పొడిచెత్త సేకరణ కీలకమన్నారు. "చెత్త ఇవ్వండి సరుకులు తీసుకోండి" అనే నినాదంతో స్వచ్ఛరథం ముందుకు వస్తుందన్నారు. సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా తమ ఇంటి ముందుకు వచ్చిన స్వచ్ఛరథానికి ఇచ్చి అందుకు తగినట్టుగా నిత్యావసరాలు పొందవచ్చున్నారు. స్వచ్ఛరదం వద్ద ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను అందించిన వారికి ఎమ్మెల్యే స్వయంగా అందుకు తగిన నిత్యావసర వస్తువులను అందజేశారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతీ పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# రాజధాని పేరిట 'మహా స్కాం'కూటమి ప్రభుత్వంపై జగ్గిరెడ్డి ఘాటు విమర్శలు

## "పిల్లలు పుట్టిన తర్వాత పెళ్లి చూపులు పెట్టినట్టే రాజధాని తీర్మానం" - అధికార ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ ఫైర్.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రాజధాని అంశంపై రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కుతున్న వేళ, అధికార కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సోమవారం రావులపాలెంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.

**రాజధాని తీర్మానం... నవ్వులపాలు!**

జగ్గిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న తాజా రాజధాని నిర్ణయం "పిల్లలు పుట్టిన తర్వాత మళ్లీ పెళ్లి చూపులు పెట్టినట్టే" ఉందని ఎద్దేవా చేశారు. 2014-2019 మధ్య సీఎంగా ఉన్నప్పుడు



అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా ప్రకటించని చంద్రబాబు, ఇప్పుడు కొత్తగా తీర్మానం చేయడం వెనుక పెద్ద మాయ ఉందని ఆరోపించారు.

**రాజధాని పేరుతో మహా స్కాం జరుగుతోంది"**

రాజధాని పేరిట కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో అవినీతి దందా నడుపుతోందని జగ్గిరెడ్డి మండిపడ్డారు. పాత రైతులకు న్యాయం చేయకుండా, కొత్త రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందని తీవ్ర విమర్శలు చేశారు. రైతుల నమ్మకాన్ని వమ్ము చేస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.

**"ఒక్క జగన్‌నే చూసి ఎందుకింత భయం?"**

కేవలం పులివెందుల ఎమ్మెల్యే అయిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని చూసి అధికార కూటమి ఎమ్మెల్యేలు ఎందుకు భయపడుతున్నారో ప్రజలకు చెప్పాలని జగ్గిరెడ్డి సవాల్ విసిరారు. "ఒక్క వ్యక్తి అంటే మీకు ఇంత భయమా?" అంటూ ప్రశ్నించారు.

**"కొత్తపేటలో బండారు టాక్స్... అవినీతి రాజ్యం!"**

కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పై కూడా జగ్గిరెడ్డి ఘాటు ఆరోపణలు చేశారు. బెల్ట్ షాపులు, లిక్కర్, మట్టి, ఇసుక మాఫియా మొత్తం అన్నీ కలిసి నియోజకవర్గాన్ని అవినీతిమయం చేస్తున్నారని విమర్శించారు. "బండారు టాక్స్" పేరిట ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు.

**"బెల్ట్ షాపులు ఎప్పుడు తొలగిస్తారు?"**

ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులు తొలగిస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని జగ్గిరెడ్డి ప్రశ్నించారు. "మీరు చెప్పిన బెల్ట్ ఎప్పుడు తీస్తారు?" అంటూ తీవ్రంగా నిలదీశారు.

**రాజకీయ వేడి పెరుగుతోంది**

రాజధాని అంశం, స్థానిక అవినీతి ఆరోపణలు-ఇవి కలిసిపోవడంతో కోనసీమ జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతోంది. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

# పేదవాడి సొంతింటి కలే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కందుల దుర్గేష్

- నిడదవోలులో వేడుకగా గృహ ప్రవేశాలు
- పందలపర్రులో లబ్ధిదారులకు ఇళ్లు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్
- గత ప్రభుత్వం విస్మరించిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించామని వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం నిడదవోలు రూరల్ మండలం పందలపర్రు గ్రామంలో 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) -- మన ఇల్లు మన గౌరవం' పథకం కింద నిర్మించిన గృహాల గృహప్రవేశ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. వేదమంత్రాల సాక్షిగా లబ్ధిదారులు తమ నూతన గృహాల్లోకి ప్రవేశించగా, ఆకుల వెంకటలక్ష్మి అనే లబ్ధిదారురాలికి మంత్రి దుర్గేష్ స్వయంగా ఇంటి తాళాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ .. నిడదవోలు నియోజకవర్గంలో 122 ఇళ్లు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ఇప్పటికే 691 ఇళ్లను లబ్ధిదారులకు అందించామని, ప్రస్తుతం మరో 113 ఇళ్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఒక కిచెన్, హాల్, బెడ్ రూమ్ సౌకర్యవంతంగా నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షల ప్రాథమిక సాయంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అదనపు తోడ్పాటును అందిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ క్రమంలో నిరుపేదలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షల ప్రాథమిక సాయంతో పాటు.. బీసీలకు అదనంగా రూ.50,000, ఎస్సీ/ఎస్టీ వర్గాలకు అదనంగా రూ.75,000 సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నీళ్లు, కరెంటు, రోడ్ల వంటి కనీస వసతులను విస్మరించగా, తమ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మౌలిక



సదుపాయాలు కల్పించి గృహ ప్రవేశాలకు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. పందలపర్రు లేఅవుట్‌లో 67 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 52 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు.

**టిడ్కో ఇళ్లపై ప్రత్యేక కార్యాచరణ:**

గత ప్రభుత్వం 2019-24 మధ్య కాలంలో టిడ్కో ఇళ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి దుర్గేష్ విమర్శించారు. మౌలిక సదుపాయాలైన నీరు, విద్యుత్, రోడ్లను విస్మరించడం వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడ్డారని, ఇటీవల మున్సిపల్ మంత్రి నారాయణ గారితో కలిసి నిడదవోలులో టిడ్కో ఇళ్లను పరిశీలించామని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక కార్యాచరణతో టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

**అభివృద్ధి పనులు - నిధులు:**

నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో రూ.28 కోట్ల శాస్కి నిధులు మంజూరు చేయించామన్నారు.'పల్లె పండుగ' 1 మరియు 2 ద్వారా గ్రామీణ రహదారులు, డ్రైన్లు నిర్మించామన్నారు. అదే విధంగా డ్రైన్లు, పుంత రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, షాదీఖానాలు, రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేస్తామన్నారు. పుష్కరాల నాటికి నియోజకవర్గంలో ఆలయాల పునరుద్ధరణ చేస్తామన్నారు.జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధి చేసిన గోదావరి జలాలను అందించడమే లక్ష్యమని, అమరజీవి జలధార పథకం ద్వారా ఉమ్మడి గోదావరి జిల్లాల దాహార్తిని తీరుస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. గతేడాది పెరవలిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు మరియు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్లు వినియోగంలోకి తేవాలి

గ్రీవెన్స్ లో మున్సిపల్ కమిషనర్‌కి పిర్యాదు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో గల పాత బస్టాండ్ వద్ద సులభ కాంప్లెక్స్ , అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లు వినియోగంలో తేవాలని మున్సిపల్ కమిషనర్ రాజుకి బిజెపి శ్రేణులు పలువురు వినతి పత్రం అందజేశారు ఈమేరకు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా. ఆయా చోట్ల వినియోగంలో లేని టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ రాజుకి సమస్యను తెలియజేసి వినతిపత్రం సమర్పించారు దీంతో ఆయన వెంటనే స్పందించి త్వరలో చేయిస్తానని మనసులో కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరర్ మాదాల చిరంజీవి, తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.

# గనిశెట్టి రామారావుకు ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట మండలం ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గనిశెట్టి రామారావు మరణంపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఘన నివాళులర్పించారు. సోమవారం ఉదయం కొత్తపేటలో నిర్వహించిన నివాళి కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొని రామారావు సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర్రావు మాట్లాడుతూ, రామారావు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసిన కృషి అపారమని కొనియాడారు. 1985 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే



ఐ.యస్. రాజు విజయానికి రామారావు కీలక పాత్ర పోషించినట్లు ఆమె గుర్తుచేశారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, రామారావు పార్టీకి సుదీర్ఘ కాలం అంకితభావంతో సేవలందించారని తెలిపారు. ఆయన నిబద్ధత, నాయకత్వ లక్షణాలు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ విద్య ఆదినారాయణ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, కొత్తపేట టీడీపీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్, సీనియర్ నాయకులు అద్దంకి చంటిబాబు, బూసి విష్ణుమూర్తి, ముద్రగడ ఫణిరాజు, మండల ఉపాధ్యక్షుడు బూసి వెంకటరామన్, శీలం సూర్య చంద్రరావు, నిమ్మకాయల చిన్నయ్య నాయుడు తదితరులు పాల్గొని రామారావు మృతి పార్టీకి తీరని లోటని నాయకులు అభిప్రాయపడ్డారు.

# డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈమేరకు సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. గత 17 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను తక్షణమే ప్రభుత్వం జీవో రూపంలో విడుదల చేయాలన్నారు . వార్డుల్లో పారిశుధ్య పనులకు సరిపడా సిబ్బందినితక్షణమే నియమించాలని,డ్రైవింగ్



లైసెన్స్ ఉన్న వారితోనే వాహనాలు నడపేలా చేయాలన్నారు.లైసెన్స్ లేకుండా ఉన్న వ్యక్తి డ్రైవర్లుగా వాహనాలు ఎక్కిస్తే వారు చేసే ప్రమాదాలకు మున్సిపల్ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు టెక్నికల్ వర్కర్లుగా గుర్తించి, తదనుగుణంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల పదవీ విరమణ వయో పరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. కార్మికుల కడుపు కొడుతూ పనులు చేయించుకోవడం అన్యాయమని, సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు బాబురావు,పిల్లి వెంకటరావు, గోరిపర్తి నరసింహారాజు, గుత్తుల తాతారావు, అన్నవరం, భీమశంకర్ తదితర వర్కర్స్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన ప్రయాణం




ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల లేమి సామాన్య ప్రజల ప్రాణాల మీదకు తెస్తోందనీ, మండలంలోని ములకనపల్లి పంచాయతీ పరిధిలో గల మడివి గుంపు మరియు సిరియా గుంపు గ్రామాల మధ్య ఉన్న వాగు స్థానిక గిరిజనులకు ప్రమాదకరంగా మారిందని ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం బృందంతో పాటు గ్రామస్తులు కలిసి ఈ వాగును క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానిక గిరిజనుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ రెండు గ్రామాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోతున్నాయని ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు పొంగిపొర్లుతున్న వాగును దాటలేక చదువుకు దూరమవుతున్నారనీ, వాగు ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో అదుపు తప్పి కింద పడిపోయిన సంఘటనలు గతంలో అనేకం జరిగాయనీ, ఈ వాగు నీటి ప్రవాహం అత్యంత వేగంగా ఉండటంతో, అత్యవసర వైద్యం కావాలన్నా గిరిజనులు వాగు అవతలే ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొందనీ, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి మాటలకే పరిమితమవుతోందని విమర్శించారు. అధికారులు స్పందించి తక్షణమే రెండు గుంపుల మధ్య రాకపోకలు సాఫీగా సాగేలా పక్కా వంతెనను నిర్మించాలనీ, వంతెన నిర్మాణానికి సమయం పడితే, తక్షణమే సిమెంట్లు తొరలు వేసి తాత్కాలికంగా రహదారిని పునరుద్ధరించాలనీ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం తగదు అని, గతంలో ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయం అని వెంటనే స్పందించకపోతే గిరిజనులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అని అన్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి, ఈ వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మరియు గ్రామస్తులు కుంజ రాజయ్య, మోసం సత్యనారాయణ, జల్లి రాము, పీసా శ్రీరాములు, కుంజ బుజ్జి, మడివి రామయ్య, మడివి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ఓ గుర్తింపు సాధించిన రావులపాలెం పంచాయతీకి అభినందనలు

-సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ మునిరెడ్డికి సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి-రావులపాలెం

ఐఎస్ఓ గుర్తింపు సాధించిన రావులపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించిన సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పూలదండలు వేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, అభివృద్ధి, పారదర్శక పాలనలో ఉన్నత ప్రమాణాలు పాటించడం వల్లే ఐఎస్ఓ గుర్తింపు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుగ్గుదుర్రులో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం.

-గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆధునిక వైద్య సేవలు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ .50 లక్షల రూపాయలుతో ఏర్పాటు చేసిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్త్ యూనిట్ ద్వారా మండలంలోని ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల పరీక్షలు సహా అన్ని రకాల వైద్య పరీక్షలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను దగ్గరగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ కె.వి సుబ్బరాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై సుప్రియ, డాక్టర్ జి స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కొప్పిశెట్టి స్వామి నాయుడు, గ్రామ సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్, రంపల రాజు, రెడ్డి శేషారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 31 మార్చి 2025

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### -విన్నవించిన యూటీయూసీ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని యూటీయూసి నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం కార్మిక శాఖ అధికారులు రమణారెడ్డి, చంద్రశేఖర్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు 1మార్చి 2026న జారీ చేసిన జీవో నెంబర్.6 ప్రకారం కార్మిక కమిషనర్ కార్యాలయం నుండి నాలుగు సంక్షేమ పథకాలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేయడం జరిగిందన్నారు. అయితే భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు ప్రమాదపు పనులు చేసే పనులు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. 2009 ప్రథమంగా సంక్షేమ బోర్డుస్కీం ప్రారంభంలో అనేక సంక్షేమపథకాలు అమలు జరిగాయని, ప్రమాదవశాత్తు కార్మికులకు ఏమైనా జరిగితే వాటికి సంబంధించిన జిఓ నెంబర్.6 లో పథకాలు చాలా వరకు లేవన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 2009లో ఏ పథకాలు ఉన్నాయో వాటన్నింటిని అమలు చేయాలని కోరారు. గత ఐదు సంవత్సరాల క్రితం నుండి పెండింగ్ లో ఉన్న దాదాపు 41 వేల క్లెయిమ్స్ ను పూర్తిగా అమలు చేయాలని, పథకాలకు వయోపరిమితిని విధించడం జరిగిందని, వయసు నిమిత్తం లేకుండా లేబర్ కార్డు ఉంటే సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ అమలు చేయాలని, ధరలకు అనుగుణంగా పరిహార చెల్లింపు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా లేబర్ కార్డు తీసుకొని సమయంలో అప్డేట్ పేరు మీదగా చాలామందికి ఆధార లింకు కాకుండా కార్డు అనర్హులుగా చూపిస్తోందని, ఈ సమస్యను కార్మిక శాఖ కమిషనర్ కేంద్ర కార్యాలయంలో సాఫ్ట్ వేర్ మార్చితే సమస్య పరిష్కారం అవుతుందని, తద్వారా అనేక మంది కార్మికులు కార్మిక కార్డులు చేయించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్మిక శాఖ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోయూటియసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. శ్రీనివాసులు, భవన నిర్మాణ రంగం కార్మికులు పవన్, బాలరాజు, హనుమంతు, మూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో సోమవారం అగ్ని ప్రమాదాల పట్ల జిల్లా అధికారులకు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నీటి ప్రమాదాల పట్ల, ఎన్ని రకాల అగ్ని ప్రమాదాలు ఉన్నాయి, వాటిని ఆర్పే పద్ధతులు గురించి, కిచెన్ సేఫ్టీ గురించి, కార్యాలయాల్లో సేఫ్టీ, ఎలక్ట్రికల్ ఫైర్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇటీవల హెచ్ఎన్ఎస్ఎస్, ఇతర కెనాల్స్ నీటిలో పడి కొందరు కొట్టుకొనిపోతున్నారని, వాటిపై దృష్టి పెట్టడం జరిగిందని, ఇందులో భాగంగా లైఫ్ జాకెట్ల గురించి, ఇంట్లో ఉన్న వాటర్ బాటిల్స్, వాటర్ బబుల్స్ ఎలా వాడాలి, ఎండిపోయిన కొబ్బరికాయలు ఎలా ఉపయోగించాలి, పారుతున్న నీటి నుంచి ఎలా బయటపడాలి, తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, పద్మావతి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిసిఓ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఎల్డియం నరేష్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ యుగేశ్వరిదేవి, ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని, ఎస్టీ విద్యార్థులు, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి: పి. వెంకటప్ప

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము




రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని, ఎస్టీ విద్యార్థులు ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప సంబంధిత అధికారులను ఆదేశించారు. ముందుగా షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు జేఎన్టీయూ అనంతరం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కే యూనివర్సిటీ)లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, రోస్టర్ పాయింట్ ప్రకారం రిజర్వేషన్ల అమలు, ఔట్‌సోర్సింగ్ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా అనే అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. 2008 నుండి 2026 వరకు భర్తీ చేసిన బ్యాక్లాగ్ పోస్టుల వివరాలు, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు స్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.



అలాగే ప్రమోషన్లలో రోస్టర్ పాయింట్ అమలు, ఎస్టీలకు ఉన్న ప్రాతినిధ్యం, విద్యార్థుల అడ్మిషన్లలో రిజర్వేషన్ సీట్లు, ఎంఫిల్, పిహెచ్‌డీ ప్రవేశాల్లో ఎస్టీలకు ఇచ్చిన అవకాశాలపై కూడా సమీక్షించారు. విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, గిరిజన విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్షిప్స్, హాస్టల్ సదుపాయాలు, మెస్, బాత్రూమ్ వంటి ప్రాథమిక సౌకర్యాల్లో ఎటువంటి వివక్ష జరుగుతుందా అనే అంశాలను పరిశీలించారు. యూనివర్సిటీల్లో క్యాస్ట్ ఫీలింగ్ లేదా ర్యాగింగ్ వంటి సంఘటనలు నమోదయ్యాయా అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇంకా గిరిజన విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ కోచింగ్, ప్రత్యేక శిక్షణ, ఫ్రీ పరీక్షా కేంద్రాలు, స్పోర్ట్స్ అవకాశాలు, ప్రాజెక్ట్ వర్క్ అవకాశాలు అందిస్తున్నారా అనే విషయాలను కూడా సమీక్షించారు.ఎస్టీ ఉద్యోగుల సమస్యలు, నమోదైన కేసులు, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు, అంతర్గత ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై కూడా కమిషన్ సభ్యులు దృష్టి సారించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావు ప్రొఫెసర్లు అజిత అంకారావు నాగభూషణం ప్రొఫెసర్లు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, బసవ జ్యోతి కుమార్ ఎస్టీ ఎంప్లాయిస్ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రతినిధులు, టీఎస్ఎఫ్ నాయకులు మరియు విజిలెన్స్ విభాగ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు

### -నలుగురికి రూ.10,000 వంతున జరిమానా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయిజిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణ భద్రత లక్ష్యంగా హిందూపురం సబ్ డివిజన్ పోలీసులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిఘా పెంచారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి న్యాయస్థానంలో హాజరుపరచి జరిమానాలు విధిస్తున్నారు. ఈ చర్యల్లో భాగంగా హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఆదివారం హిందూపురం రూరల్ యూపీఎస్ సీఐ చంద్ర ఆంజనేయులు తమ సిబ్బందితో కలిసి తూముకుంట చెక్‌పోస్ట్ వద్ద ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను సోమవారం కోర్టులో హాజరుపరచగా, హిందూపురం ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ రమాదేవి ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 40,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాల గాలిలో కలిసిపోతున్నాయన్నారు. అందుకే జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని తనిఖీలలో గుర్తించి వారిని న్యాయస్థానంలో హాజరుపరచి జరిమానాలు విధించడం కొనసాగుతుందని తెలిపారు. అలాగే, ఇటువంటి నిర్లక్ష్యానికి పాల్పడే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# పేదల సొంతింటి కల సాకారం

### - : తాడిపత్రి మండలం గన్నేవారిపల్లె నందు మొదటి ఫేజ్ లబ్ధిదారులు సుమారు 1024 మందికి తాళాలు అందచేసి గృహ ప్రవేశాలు చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, తాడిపత్రి ఎమ్మెల్యే..

- పండుగ వాతావరణంలో జిల్లాలో ఎన్టీఆర్ టిడ్కో,ఎన్టీఆర్ హౌసింగ్ గృహ ప్రవేశాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో లబ్ధిదారులు
- టిడ్కో ఫేజ్ 2 పనులు ఆరు నెలల్లోపు పూర్తి చేసి అందచేస్తాం... కలెక్టర్
- లబ్ధిదారులు తమకు అందచేసిన టిడ్కో ఇళ్లలో నివసించాలి: ఎమ్మెల్యే



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము





పేదల సొంతింటి కల సాకారం చేసి పట్టణ, మండల పరిధిలో ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో వారి ద్వారా చేపట్టబడిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం లబ్ధిదారులకు ఒక గొప్ప వరం శుభదినం అని, పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2.50 లక్షల టిడ్కో గృహాలను తిరుపతి జిల్లా నాయుడుపేట నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో మన అనంతపురము జిల్లాలో మంజూరైన సుమారు 5403 గృహాలలో తాడిపత్రి మండలం గన్నేవారిపల్లె నందు మొదటి ఫేజ్ లబ్ధిదారులు సుమారు 1024 మందికి తాళాలు అందచేసి గృహ ప్రవేశాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తాడిపత్రి మండలం గన్నేవారి పల్లె లేఔట్ నందు ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో వారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నందు లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, బిజెపి ప్రతినిధి ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రామప్ప, తాడిపత్రి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి డీఎం సివిల్ సప్లైస్ రమేష్ రెడ్డి, ఈఈ టిడ్కో సుధారాణి తాడిపత్రి మునిసిపల్ కమిషనర్ శివ రామకృష్ణ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నేడు పెద్ద ఎత్తున ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో సామూహిక గృహ ప్రవేశాలను చేయడం జరిగిందని, సంతోషంగా ఉందన్నారు. నేడు తాడిపత్రి మండల పరిధిలోని గన్నేవారి పల్లెనందు సుమారు 5184 గృహాలకు గాను ఫేజ్ 1 కింద 2304 గృహాలలో మొదటగా 1024 మంది లబ్ధిదారులు గృహ ప్రవేశం చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఫేజ్ 1 కింద మిగిలిపోయిన వాటిని ఏప్రిల్ నెల ఆఖరికి పూర్తి చేయడం జరుగుతుందని, మిగిలిన 2880 ఇళ్లను ఆరు నెలలలోపు పూర్తి అవుతాయని తెలిపారు. అలాగే ఎన్టీఆర్ హౌసింగ్ గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు అయిన ఇళ్లను వర్షాకాలం లోపు పూర్తి చేసి పురోగతి చూయించి పునాది నుండి గోడలు, గోడల నుండి పూర్తి వరకు, అలాగే రూఫ్ స్థాయిలో ఉన్న వాటిని పూర్తి చేసి వాటిని గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని, లబ్ధిదారులు దగ్గర ఉండి వారికి నచ్చిన విధంగా నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పొదుపు సంఘాలు, బ్యాంకులు గోడలు, పై చెత్తు వరకు వచ్చి పూర్తి స్టేజికి దగ్గరగా ఉన్నవారికి రుణాలు మంజూరు చేసి చేయూత అందించి పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం టిడ్కో గృహాలకు రంగులు మార్చి వాటిని ఆదరా బాదరగా ప్రారంభించారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న టిడ్కో ఇళ్లను పూర్తి స్థాయిలో కంప్లీట్ చేసి డ్రైనేజీ, రోడ్లు, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించామనీ అన్నారు. పేద వారి సొంతింటి కల సాకారం అయిందని ఇందులో నాణ్యమైన మెటీరియల్ టైల్స్, స్విచ్లు తదితర ఏర్పాటు చేయడం జరిగింది. ఇల్లు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారులు కూడా గృహ ప్రవేశం చేసి సంతోషంగా ఉండాలని అన్నారు. మీ అందరికీ చేతులు జోడించి కోరుతున్నాను మీరు మీకు మంజూరు చేసిన సొంత ఇంటిలో ఉండాలని కోరారు. గత ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పన లేకపోవడం వలన సదరు గృహాలలో ఉన్న కిటికీలు, వాకిళ్ళు, టైల్స్ తదితరమైనవి మాయం అయ్యాయని అన్నారు. 128 ఎకరాలు సేకరించి రాష్ట్రంలోనే ఉత్తమమైన ఆటో నగర్ తాడిపత్రి మండలం నందు ఏర్పాటు చేశాం. గతంలో జేసీ వారు ముందు చూపుతో గ్రామాల్లో త్రాగు నీరు, రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించామని, మన తాడిపత్రి మున్సిపాలిటీ ఉత్తమ మున్సిపాలిటీ గా నిలుస్తోందని తడి చెత్త పొడి చెత్త వేరుతో ప్రజలు సహకరించడం వలన బయట చెత్త వేయకుండా మున్సిపాలిటీ గ్రీన్ అండ్ క్లీన్ సిటీ గా మారుతోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నేడు 1024 మందికి వారి గృహాల తాళం చెవులను అందచేసి గృహ ప్రవేశం చేసుకుంటున్నామని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడ్కో గృహాలకు సంబంధించిన శిలా ఫలకాలను కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే కలెక్టర్ అన్నం వడ్డించారు. అంతకు మునుపు లబ్ధిదారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి తమ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ఎన్టీఆర్ హౌసింగ్ కింద తాడిపత్రి మండలం సంబంధించిన లబ్ధిదారులకు గన్నెవారి పల్లె నందు పలువురికి తాళం చెవులు, సర్టిఫికెట్ అందచేసి గృహ ప్రవేశం చేయించారు. జిల్లాలో నేడు హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమం కింద 3099 లబ్ధిదారులకు గృహ ప్రవేశ కార్యక్రమాలు అన్ని నియోజక వర్గాల్లో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శైలజ, తాడిపత్రి తహసీల్దార్ సోమశేఖర్ తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# "బంగారు కుటుంబాల"కు ఆదర్శం బాలకృష్ణ

### -మార్గదర్శకుల సన్మాన సభలో వక్తలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





అధికారంలో ఉన్నార లేకున్నా ప్రజా సంక్షేమమే పరమావధిగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సొంత నిధులతో ప్రజలకు సహాయం చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ఉన్నతాశయంతో తీసుకొచ్చిన బంగారు కుటుంబాల పథకానికి (పి-4) పథకానికి బాలకృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని బాలకృష్ణ పిఏలు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. పి-4 కార్యక్రమానికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ ప్రత్యేక అధికారి చక్రపాణి అధ్యక్షతన బంగారు కుటుంబాలు, మార్గదర్శకులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మార్గదర్శకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీవర్స్ కాలనీకి చెందిన ఆనంద్ తన కుమారుడికి చెవులు వినబడడం లేదని, పరీక్షలు నిర్వహిస్తే వైద్యులు చెవిటి మిషన్ తీసుకోవాలని సూచించారని, తనకు ఆర్థిక స్తోమత లేదని పేర్కొనడంతో అక్కడే ఉన్న బాలకృష్ణ పిఏ బాలాజీ బాలకృష్ణ సొంత నిధులతో రెండు రోజుల్లో మిషన్ అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతినెలా బాలకృష్ణ రూ. 30 నుంచి రూ. 40 లక్షలు సొంత నిధులు వెచ్చించి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నట్లు వివరించారు. దీనికి తోడు మొబైల్ ఆరోగ్య వాహనాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజూ వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను సైతం పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. క్యాన్సర్ ఆసుపత్రి స్థాపించి ఎంతోమంది పేదలకు ఖరీదైన వైద్యాన్ని సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. కరోనా విపత్కర సమయంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ఆసుపత్రికి వైద్య పరికరాలు ఇవ్వడంతో పాటు మందులను సైతం అందించడం జరిగిందన్నారు. హెరిటేజ్ సంస్థతో చర్చించి సేవా కార్యక్రమాలను చేయిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ఎంతోమంది పేదరికంతో బాధపడుతున్న వారు ఉన్నారని, ఇలాంటి వారిని ఆదుకోవడానికి బాలకృష్ణను స్ఫూర్తిగా తీసుకొని పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ఆర్థికంగా బాగా ఉన్నవారు ముందుకు వచ్చి పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారిని అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడంతోపాటు సూచనలను చేసి ఆ కుటుంబాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు ఆరో ప్లాంట్ అందించిన కెనరా బ్యాంక్ మేనేజర్ స్వరూప, తూముకుంట గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన రహేజా సంస్థ మేనేజర్, విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడంతోపాటు ఆర్థిక సహాయాన్ని అందించిన పొట్టి అరుణాచల రెడ్డిలతో పాటు మరికొంతమంది మార్గదర్శకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మండలం డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, లేపాక్షి, చిలమత్తూరు తహసిల్దార్ లు సౌజన్య లక్ష్మి, మనోజ్, ఎంపీడీఓ దామోదరమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఇతర అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్లు లేని పేదలందరికీ పక్కా గృహాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ళు లేని పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేసేందుకు బాలకృష్ణ కృషి చేస్తున్నట్లు పీఏలు వీరయ్య, బాలాజీలు పేర్కొన్నారు. పట్టణంలోని 35వ వార్డులో సోమవారం పేదల ఇళ్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి చక్రపాణితో కలిసి బాలకృష్ణ పిఏలు బాలాజీ, వీరయ్య పాల్గొన్నారు. తొలుత కూటమి ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ఇంటిని పీఏలతో కలిసి ప్రత్యేక అధికారి చక్రపాణి ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి తాళాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి పేదలకు ఇళ్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. 2014-19 మధ్యకాలంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో మూడు విడతలుగా సామూహిక గృహప్రవేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క ఇంటిని సైతం నిర్మాణం చేయలేదన్నారు. త్వరలో హిందూపురం పట్టణ సమీపంలో నిర్మాణం చేసిన టిడ్కో గృహ సముదాయంలో నిర్మాణం చేసిన ఇళ్లను పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి గృహాలను ప్రారంభించడానికి అవసరమైన చర్యలను బాలకృష్ణ తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేర్చేలా బాలకృష్ణ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హౌసింగ్ డిఈ సునీత, ఏఈ ఫణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైయస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
మంగళవారం 31 మార్చి 2025

# నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

## -యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు బి.చంద్రశేఖర్ పిలుపు

ప్రజాభూమి :పీలేరు

12వ పిఆర్సీని అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించాలని కోరుతూ ఏప్రిల్ 1 వ తేదీ అన్నమయ్య జిల్లా మదనపల్లి తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బి.చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం సాయంత్రం పీలేరు యుటిఎఫ్ ఆఫీసు నందు సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్సీని అమలు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, పిఆర్సీ అమలు చేయకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను చెల్లిస్తామని పేర్కొన్నదని అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా పిఆర్సీని అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక_యిలలో కేవలం 7500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారని, ఇంకా 27వేల కోట్ల పైబడిన బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రతిపక్ష హోదాలో హామీలిచ్చిన కూటమి నాయకులు అధికారం చేపట్టాక ఇచ్చిన హామీని విస్మరించడం ఉద్యోగులను వంచించడమేనన్నారు. సిపిఎస్ రద్దు విషయంలో ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని 2003 వ



సంవత్సరం లో నియమితులైన ఉద్యోగ ఉపాధ్యాయులకు సుప్రీం కోర్టు చెప్పినా వారికి ఓపియస్ అమలుచేయలేదని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నాలుగు డిఏ లు పెండింగ్ లోపెట్టిందని పేర్కొన్నారు. కరోనాలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం తగదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన సరెండర్ లీవులు మూడేళ్లుగా చెల్లింపులకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను చెల్లించడంలో అలసత్వం తగదన్నారు.ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. నాగలి ఉపాధ్యాయులకు పెండింగ్ ఉన్న జీతాలను చెల్లించాలని, కంటోన్మెంటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.వీటి సాధన కోసం ఏప్రిల్ 1వ తేదీ అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద జరగనున్న ఒక రోజు నిరాహార దీక్షలను జయప్రదం చేయుటకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మహిళా కన్వీనర్ శిరీష ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణ,రిటైర్ హెడ్మాస్టర్ మోహన్ చెంగల్రాయుడు ,కె.వి.పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్, వెంకటరమణ,రేగంటి సుధాకర్, అఫ్రోజ్ ,పీరయ్య తదితరులు పాల్గొన్నారు..

# స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు బడ్జెట్ 2026-27 పటిష్ట పునాది

## బడ్జెట్ అవగాహన కార్యక్రమంలో మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి స్పష్టీకరణ

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన మరియు ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బడ్జెట్ 2026–27 అవగాహన కార్యక్రమం భాగంగా, రోడ్లు , భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల మరియు అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి గారు, మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ భాష మరియు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం లో పాల్గొని బడ్జెట్ అమలు, కేటాయింపులు మరియు లక్ష్యాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి గారి దూరదృష్టితో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బడ్జెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అనేది కేవలం ఆర్థిక పత్రం మాత్రమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి దిశను నిర్దేశించే ప్రణాళిక పత్రం అని పేర్కొన్నారు. అందువల్ల జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల్లో ప్రతి అధికారి బడ్జెట్ అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత కీలకమని తెలుపుతూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ మరియు అభివృద్ధి నిర్ణయాలు ప్రజలకు సుస్పష్టంగా చేరేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు వేదికగా నిలుస్తాయని మంత్రి వివరించారు. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు బడ్జెట్ ప్రయోజనాలను అర్థం చేసుకుని వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయడం ప్రభుత్వ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన ఆర్థిక పరిమితులను ఎదుర్కొన్నప్పటికీ, క్రమబద్ధమైన ఆర్థిక నిర్వహణ మరియు అభివృద్ధి దృక్పథంతో రాష్ట్రం వేగంగా





పురోగమిస్తున్నదని, వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక మరియు సేవారంగాల్లో విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. 2024–25లో 11.75% వృద్ధి రేటు నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక బలాన్ని ప్రతిబింబిస్తుందని, స్వర్ణాంధ్ర@2047 లక్ష్య సాధనకు 15% వృద్ధి రేటు సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు.

బడ్జెట్ 2026–27 -- సమగ్రాభివృద్ధికి మార్గదర్శి

బడ్జెట్ 2026–27 ముఖ్యాంశాలను వివరిస్తూ, మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ. 3,32,205 కోట్లుగా నిర్ణయించబడిందని తెలిపారు. ముఖ్యంగా "సూపర్ సిక్స్" పథకాల అమలుకు ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తూ భారీ నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి ప్రత్యక్ష లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నమయ్య జిల్లాకు మొత్తం రూ. 6,010.53 కోట్లు కేటాయించడం ద్వారా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని మంత్రి వెల్లడించారు.

సూపర్ సిక్స్ పథకాల కింద కేటాయింపులు -- సామాజిక భద్రతకు బలమైన బాట

ఎన్టీఆర్ భరోసా -- రూ. 988.02 కోట్లు

తల్లికి వందనం -- రూ. 279.20 కోట్లు

అన్నదాత సుఖీభవ -- రూ. 263.63 కోట్లు

దీపం 2.0 -- రూ. 83.65 కోట్లు

స్త్రీ శక్తి -- రూ. 68.04 కోట్లు

ఆటో డ్రైవర్ల సేవలో -- రూ. 11.29 కోట్లు

ఈ పథకాల ద్వారా పేదలు, మహిళలు, రైతులు, కార్మికులు వంటి అన్ని వర్గాల ఆర్థిక భద్రతను బలోపేతం చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

శాఖల వారీ కేటాయింపులు -- గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం

అన్నమయ్య జిల్లాలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సంక్షేమ రంగాలకు సమతుల్యంగా నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి -- రూ. 749 కోట్లు

విద్యా శాఖ -- రూ. 171 కోట్లు

ఆరోగ్య శాఖ -- రూ. 156 కోట్లు

మహిళా, శిశు, వికలాంగులు & వృద్ధుల సంక్షేమ శాఖ -- రూ. 152 కోట్లు

నియోజకవర్గాల వారీ అభివృద్ధి కేటాయింపులు

మదనపల్లె -- రూ. 991.72 కోట్లు

రాయచోటి -- రూ. 1,756.29 కోట్లు

పీలేరు -- రూ. 1,619.88 కోట్లు

తంబళ్లపల్లె -- రూ. 926.16 కోట్లు

పుంగనూరు -- రూ. 716.48 కోట్లు

ఈ కేటాయింపుల ద్వారా సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. అధికారులకు దిశానిర్దేశం -- ప్రజలకు ప్రయోజనం చేరాలి. బడ్జెట్ కేటాయింపులు కేవలం పత్రాల పరిమితిలో ఉండకుండా, ప్రజలకు వాస్తవ లాభాలుగా మారేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి గారు ఆదేశించారు. ప్రతి రూపాయి ప్రజా జీవితాల్లో మార్పు తీసుకురావాలనే దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలని తెలిపారు.

స్వర్ణాంధ్ర@2047
-- భవిష్యత్ దిశగా రాష్ట్ర ప్రగతి

స్వర్ణాంధ్ర@2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో బడ్జెట్ 2026–27 కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత మరియు సమర్థ పరిపాలనతో ఈ లక్ష్యాన్ని సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జలధార ప్రాజెక్టు అమలుపై రాష్ట్రస్థాయి ఇంజనీర్ల బృందం పరిశీలన

## -జిల్లాలో జలసంరక్షణ చర్యలకు ప్రశంసలు - రాష్ట్రవ్యాప్త అమలుకు దారి

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి

అన్నమయ్య జిల్లాలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు జలవనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన "జలధార" ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతూ మంచి ఫలితాలను అందిస్తున్న నేపథ్యంలో, ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలనే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ, జలవనరుల అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) కమిషనర్ ఆధ్వర్యంలోని రాష్ట్రస్థాయి ఇంజనీర్ల బృందం ఈరోజు జిల్లాలో విస్తృతంగా పర్యటించింది. విజయవాడ నుంచి ఉదయం రోడ్డుమార్గంగా బయలుదేరిన ఇంజనీర్ల బృందం ముందుగా తిరుపతి చేరుకుని అక్కడి నుంచి రైల్వే కోడూరు, చిట్వేల్, పుల్లంపేట ప్రాంతాల్లో చేపట్టిన జలసంరక్షణ పనులను పరిశీలించింది. అనంతరం మధ్యా



హ్న సమయంలో రాజంపేటకు చేరుకుని, అక్కడి నుంచి సుండుపల్లి, రామాపురం మండలాల్లో కొనసాగుతున్న జలధార కార్యక్రమాలను పర్యటనలో భాగంగా, భూగర్భ జలాల పెంపు, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుద్ధి, నీటి మళ్లింపు వంటి అంశాలపై అమలు చేస్తున్న పనులను ఇంజనీర్ల సమగ్రంగా పరిశీలించారు. ప్రతి ప్రాంతంలో స్థానిక అధికారులతో చర్చించి, పనుల నాణ్యత, ఫలితాలు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలపై వివరాలు సేకరించారు. ప్రత్యేకంగా, జలవనరుల సమర్థ వినియోగం, చెరువుల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయానికి నీటి లభ్యత పెరగడం, భూగర్భ జలాల స్థాయి మెరుగుపడడం వంటి అంశాలను బృందం ప్రశంసించింది. జిల్లాలో అమలు చేస్తున్న జల సంరక్షణ చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడింది.సాయంత్రం సమయంలో మదనపల్లెకు చేరుకున్న ఇంజనీర్ల బృందం, జిల్లాలో అమలు చేస్తున్న జలధార కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇది రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయదగిన ఉత్తమ నమూనాగా ఉందని పేర్కొన్నారు. కడ కమిషనర్ ఆధ్వర్యంలోని ఈ బృందం సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో "వందరోజుల ప్రత్యేక జలసంరక్షణ కార్యక్రమం"గా జలధార పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం విధివిధానాలు రూపొందించనుంది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారి నాయకత్వంలో జిల్లాలో చేపట్టిన జలవనరుల అభివృద్ధి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అధికారులు తెలిపారు. ప్రజా భాగస్వామ్యంతో జల సంరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని సంకల్పించారు. ఈ పర్యటనతో జిల్లాలో చేపట్టిన జలధార ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయిలో మరింత ప్రాధాన్యత లభించనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీతారాములకు పద్మశాలీయుల 'పట్టువస్త్రాల' సమర్పణ

ప్రజాభూమి, ఒంటిమిట్ట: వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 31వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 1గంటకు పద్మశాలీయుల తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, సారె సమర్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో గత ఆరేళ్లుగా ఈ సంప్రదాయం కొనసాగుతుంది.



అమ్మవారిని తమ ఆడబిడ్డగా భావించే పద్మశాలీయులు, గరుడ సేవ రోజున టీటీడీ లాంఛనాలతో, ఆలయ మర్యాదలతో ఈ వేడుకను నిర్వహించనున్నారు. సోమవారం ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలో పద్మశాలి సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీయులందరూ సంప్రదాయ వస్త్రధారణతో, కుటుంబ సమేతంగా తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాందాసు వెంకట్, అవ్వారు రవిశంకర్, శ్రీరాందాసు వెంకటకృష్ణయ్య, బొడిచెర్ల శివయ్య, శ్రీరాందాసు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 7674841800, 9966875570 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# సమాజానికి ఆదర్శం రామావతారం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

సమాజానికి ఆదర్శం శ్రీ రామావతారమని భువన విజయ సాహితీ వేదిక అధ్యక్షులు, రచయిత బొల్లు రామ్మోహన్ అన్నారు. ఒంటిమిట్టలోని టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రామ నామాలు, ధార్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యసించారు. బొల్లు మాట్లాడుతూ యుగాలుగా హిందూ ధర్మాన్ని ఆచరిస్తున్న ప్రతి ఒక్కరికి శ్రీరాముడు యుగపురుషుడని తెలిపారు. ఆయన గుణగణాలు , రూపం, నడవడిక, ఆచరించిన ధర్మం ప్రతి మనిషికి ఆదర్శప్రాయమని చెప్పారు. జీవితంలోకి ప్రవేశించిన ప్రతి ఒక్కరూ శ్రీరాముడి లాగా ఉండాలని కోరుకుంటూరు కానీ తనకు తానుగా శ్రీరాముడుగా ఉండటానికి ఆచరణ గాని అందుకు తగిన ప్రయత్నం గాని చేయరని వివరించారు. రామో విగ్రహవాన్ ధర్మః - ధర్మో రక్షతి రక్షితః. శ్రీరాముడే ధర్మానికి నిలువెత్తు నిదర్శనం, శ్రీరాముడు ధర్మాన్ని వీడలేదు, ధర్మాన్ని ఆచరిస్తూ, రక్షిస్తూ వచ్చాడని తెలిపారు. దీంతో ఆయన ఈనాటికి హిందూ సమాజానికి మరువలేని భగవంతుడయ్యాడని వెల్లడించారు.





# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మాసాంతర సమావేశం - డైరీ ఆవిష్కరణ

## - మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి - అధ్యక్షుడు డాక్టర్ యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లి శాఖ ఆధ్వర్యంలో మాసాంతర సమావేశం స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ లో నిర్వహించినట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లి శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ యోగీశ్వర బాబు లు తెలిపారు. ఈ సమావేశంలో మానవత సంస్థ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలపై సభ్యులతో కలిసి చర్చించారు. అనంతరం మానవత సభ్యుల సమక్షంలో మానవత డైరీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ బాడీ ఫ్రీజర్స్ నిల్వ ఉంచేందుకు అవసరమైన భవనాన్ని స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించినట్లు తెలిపారు. దాతల సహకారం ఎప్పటికి మరువలేనిదని అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలను వేంపల్లి మండలంతో పాటు పరిసర మండలాలకు కూడా సేవా కార్యక్రమాలు విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కో-చైర్మన్ శ్రావణ్ కుమార్, కార్యదర్శి కొండారు చైతన్య కుమార్, సుభాష్, రామముని రెడ్డి, డాక్టర్ ఎస్.ఎఫ్. భాష, డా.రంగయ్య, బాబా షరీఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కేపీ. వెంకట రమణ, గోవర్ధన్, గోపి, తేజ తదితరులు పాల్గొన్నారు



# మెగా ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాభూమి :కలికిరి

కొట్టాల గ్రామంలో కలికిరి మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. టమోటా మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, డైరెక్టర్లు శ్రీనివాస్ వర్మ, రాంబాబు ఆధ్వర్యంలో పత్తేగడ పంచాయతీ కొట్టాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు వైద్య & పశుసంవర్ధక శాఖ డాక్టర్ వెంకట రమణ పాల్గొని పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశువుల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుకోవాలని, పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులందరూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికుంటపల్లి సర్పంచ్ రెడ్డి రాము, గ్రామ నాయకులు చల్లయ్య, మునిసల్లయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# గార్లమిట్ట వరపూసంత 3.3లక్షలు

ప్రజాభూమి :కంభంవారిపల్లి

మండలం లోని గార్లమిట్ట గ్రామపంచాయతీ కూరగాయల సంత వేలం పాట లో 3.3లక్షలు పలికింది పాటలో 6మంది పాల్గొన్నారు గార్లమిట్టకు చెందిన ఖ. రెడ్డెయ్య దక్కించుకున్నారు అని పంచాయతీ కార్యదర్శి సునీత తెలిపారు వేలం పాట మండల ఉపా అభివృద్ధి అధికారి హరిప్రసాద్, సర్పంచ్ సమక్షంలో పరదర్శకంగా జరిగినట్లు తెలిపారు



# వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి నియమితులైన సందర్భంగా, కడప జిల్లా వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మి నారాయణ రెడ్డి కృషికి తగిన ఫలితం దక్కిందని అభినందించారు. ఇదే విధంగా పార్టీ ప్రయోజనాల కోసం డిసి గోవిందు రెడ్డి ఆశీషులతో కష్టపడి పనిచేసి, పార్టీకి మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి, చాపాటి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



# నూతన విద్యా సంవత్సర ప్రారంభం నాటికి పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించండి యస్ టి యు డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

మనబడి -మన భవిష్యత్తు క్రింద మౌలిక వసతులు రూపకల్పనకు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో సరిపడువంటి మౌలిక వసతులు లేక విద్యార్థులతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .మరి ముఖ్యంగా మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో పెయింటింగ్ ,టేబుల్స్, సబ్జలల్ల సమస్య జటిలముగా ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే ప్రభుత్వం మనబడి -మన భవిష్యత్తు క్రింద మౌలిక వసతులు లేని పాఠశాలలకు వసతుల రూపకల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆ పాఠశాలల అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను డ్రా చేసుకునే సౌలభ్యం కల్పించి వచ్చే విద్యా సంవత్సరం ఆరంభం కల్లా ఆ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కలిగించి నూతన విద్యార్థులను చేర్పుకునేలా ఉపాధ్యాయులకు సహకరించాలని ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు. సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదేవిధంగా మండల వనరుల కేంద్రంలో నిత్యం అందుబాటులో ఉంటూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారంలో దోహదపడాల్సిన ఉన్న సి ఆర్ ఎం టి లకు వెంటనే ఎం టి ఎస్ అమలు పరచాలని డిమాండ్ చేశారు.



# మదనపల్లె చిన్నారి కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం --.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

ప్రజాభూమి బ్యూరో మదనపల్లె

ఇటీవల మదనపల్లెలో చిన్నారి హత్య నేపథ్యంలో... నేడు చిన్నారి తల్లిదండ్రులకు పరామర్శించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,చిన్నారి తల్లిదండ్రులను ఓదార్చి, ధైర్యం చెప్పి, బాధిత కుటుంబానికి అండగా ఉండేందుకు రూ. 10 లక్షల చెక్ ను అందించిన మంత్రి. మదనపల్లి మండలం నీరుగట్టువారిపల్లిలో ఫిబ్రవరి 17వ తేదీన చోటుచేసుకున్న చిన్నారి హత్య సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. అమాయక బాలిక ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, రానున్న రోజుల్లో అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం చిన్నారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ , జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మరియు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
మంగళవారం 31 మార్చి 2025

# సీఎంఈ విజయవంతం -- వైద్యుల సహకారానికి ఐఎంఏ కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.





ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తిరుపతి శాఖ ఆధ్వర్యంలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వారు నిర్వహించిన సీఎంఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తైన సందర్భంగా పాల్గొన్న వైద్యులందరికీ ఐఎంఏ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరంలోని వైద్యులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయడం ఆనందదాయకమని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఏ.ఆర్. రెడ్డి తెలిపారు. కోశాధికారి డాక్టర్ పి. రెడ్డప్ప కూడా వైద్యుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య రంగ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవడం, ప్రభుత్వం--వైద్యుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వైద్య సేవల అభివృద్ధి, నాణ్యమైన సేవల అందింపు, వైద్య వృత్తిలోని సవాళ్లు--అవకాశాలపై విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ శ్రీహరి రావు, డాక్టర్ సునంద కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు ఐఎంఏ అధ్యక్షుడు ఆర్ ఆర్ రెడ్డిని కోశాధికారీ డాక్టర్ రెడ్డప్పను అభినందించారు.



# నెలబల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



నాయుడుపేట పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం నెలబల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం లభించింది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి వర్యులు పార్థసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, సూళ్లూరుపేట, గూడూరు, చంద్రగిరి ఎమ్మెల్యే లు నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, పులివర్తి నాని, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు గౌ. ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.




# తెలంగాణ స్పోర్ట్స్ హ్యాకథాన్‌లో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్



ప్రపంచంలోనే తొలి స్టేడియం ఇన్నోవేషన్ లీగ్‌గా పేరుగాంచిన ప్రతిష్ఠాత్మక స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ముఖ్యతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన స్పోర్ట్స్ హ్యాకథాన్‌కు నిర్వాహకుల్లో ఒకరైన సందీప్‌కుమార్ మక్తాల ఆహ్వానం మేరకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు, సాంకేతికతను సమన్వయం చేసే ఈ వినూత్న వేదిక ద్వారా క్రీడారంగానికి మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. భవిష్యత్తులో క్రీడలు, టెక్నాలజీ రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని, ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే వేదికపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్యతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్‌లో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు పదివేల మంది క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.




# గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవాలయంలో......

## ఘనంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



సోమవారం ఏర్పేడు మండలం గుడిమల్లం లోని శ్రీ పరుశురామేశ్వర స్వామి ఆలయం నందు కుంభాభిషేకం సందర్భంగా నూతన ధ్వజస్తంభ నిర్మాణానికి దాత అయిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు సోదరులు బీద రవిచంద్ర యాదవ్. ఈరోజు నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించే కార్యక్రమానికి ఆలయానికి చేసిన సందర్భంగా వారికి ఆలయం వెలుపల శ్రీకాళహస్తిని ఈశ్వరుని శేష వస్త్రముతో వారిని వారి సతీమణి సత్కరించి నాయకులతో కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అనంతరం వారికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో వస్త్రంతో సత్కరించి స్వాగతం పలికిన అనంతరం స్వామివారి సేవలో పాల్గొని నూతన ధ్వజస్తంభానికి సంబంధించినటువంటి పూజా కార్యక్రమాలను బీదా రవిచంద్ర దంపతులు నిర్వహించి ఆ యొక్క ధ్వజస్తంభాన్ని పాలు పంచామృతంతో అభిషేకం చేసి వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠింపచేశారు.



# గిరిజన దళితులు అనుభవంలో సాగు భూములకు,ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి..





ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పేరడం,మధనంబేడు,ఆంభాకం గ్రామాలలోని గిరిజన,దళితుల అనుభవంలో ఉన్న భూములకు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ వంట వార్పు నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ సత్యవేడు మండలంలో ఆంభాకం పేరడం మదనంబేడు గ్రామాలలో గిరిజనులు దళితులు ఇంటి స్థలాలు లేవని ప్రభుత్వ భూమిలో ఇల్లేసుకొని గత నాలుగు సంవత్సరాల నుంచి తాసిల్దార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న కూడా పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ఇంటి పట్టాల కోసం సాగు భూమి పట్టాల కోసం అనేక పర్యాయాలుగా పాదయాత్ర ధర్నాలు రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ రెవెన్యూ అధికారులలో చలనం లేదని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు మరియు గ్రావెల్ క్వారీలకు అనుమతులు ఇవ్వడంలో మాత్రం ఆగమేఘాల పైన చర్యలు తీసుకుంటారని మండిపడ్డారు పేద ప్రజల సమస్యలపై స్పందించాలంటే కాలయాపన చేస్తూ రేపు రా ఎల్లుండి రా అంటూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆవేదన చెందారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ లో దరఖాస్తు చేసినప్పటికీ ఎండార్స్మెంటులు చేతికిచ్చి మీ పని అయిపోయింది అన్నట్టు రెవెన్యూ అధికారులు వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా తహసిల్దార్ స్పందించి తక్షణమే దళిత గిరిజనులకు సాగు భూమి పట్టాలు,ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులలో మేత బీడు భూమిగా ఉన్నందున సత్వరం పట్టాలు ఇవ్వలేకపోయామని వెంటనే రికార్డులందు ప్రభుత్వ భూమిగా మార్పు చేసి సాగుభూమి పట్టాలు ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాన్ని అరుణాచలం యువజన సంఘం నాయకులు మురళి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కృష్ణయ్య,మునస్వామి,ఎల్లయ్య, రాజేంద్ర మహేంద్ర మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ నాయకుని పాడె మోసిన ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి

- లీలాయాదవ్ మరణం ఆ కుటుంబానికి, పార్టీకి తీరని లోటు
- కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన చెవిరెడ్డి
- కన్నీటి వీడ్కోలు పలికిన పార్టీ నేతలు, కార్యకర్తలు



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసిన యువ నాయకుడు తుంటి లీలాయాదవ్ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి కుటుంబం దిగ్భ్రాంతికి గురైంది. చెవిరెడ్డికి ప్రధాన అనుచరుడుగా తన ఎన్నికల్లో చురుగ్గా పనిచేసిన లీలాయాదవ్ మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హుటాహుటిన హైదరాబాదు నుంచి బయలుదేరి తిరుపతి వచ్చారు. అనంతరం తిరుపతి రూరల్ మండలం రణధీరపురం పంచాయతీ బీటీఆర్ కాలనీ 6వ లైన్‌లో నివాసం వుంటున్న లీలాయాదవ్ ఇంటికి చేరుకుని మృత దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. లీలాయాదవ్ సతీమణి ఎంపీటీసీ లక్ష్మీని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ప్రారంభమైన అంతిమ యాత్రలో కొంత దూరం పాడె మోసిన చెవిరెడ్డి మృతుని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. లీలాయాదవ్ మరణం ఆ కుటుంబానికే కాకుండా పార్టీకి తీరని లోటని ఆవేదనను వ్యక్తం చేశారు. చెవిరెడ్డి రాకతో లీలాయాదవ్ సోదరుడు తుంటి సుధాయాదవ్‌తో పాటు ఇతర కుటుంబీకులు కన్నీరు మున్నీరై ఏడుస్తుండగా ఓదార్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు కన్నీటి వీడ్కోలు పలికారు.

# నాయుడుపేట లో పేదల సొంతింటి పండుగ

## - టిడ్కో గృహాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు!

- ప్రభుత్వ లక్ష్యం.. ప్రతి పేదవానికి సురక్షిత ఆశ్రయం: బిరదవాడ సభలో ముఖ్యమంత్రి ధీమా.
- లబ్ధిదారులతో ముఖాముఖి: తన చేతులతో గృహ ప్రవేశాలు చేయించిన బాబు.
- టిడ్కో ఇళ్లు కాదు.. అవి పేదల ఆత్మగౌరవ ప్రతీకలు: సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం.
- నాయుడుపేట జనసముద్రం.. బిరదవాడలో వెల్లువెత్తిన అపూర్వ స్పందన.

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేటటౌన్




తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం బిరదవాడ పుదూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన టిడ్కో గృహసముదాయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల సొంతింటి కల సాకారం చేసే క్రమంలో భాగంగా ఈ మెగా హౌసింగ్ ప్రాజెక్టును ఆయన ప్రజలకు అంకితం చేశారు.

గృహ ప్రవేశం - లబ్ధిదారుల ఆనందం: హెలిప్యాడ్ నుంచి నేరుగా టిడ్కో గృహాల వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి లబ్ధిదారులు ఘనస్వాగతం పలికారు. స్వయంగా రిబ్బన్ కట్ చేసి, కొందరు లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. నూతన గృహాల్లో పాలు పొంగించిన కుటుంబాలతో సీఎం ముచ్చటించారు. ఇళ్ల నాణ్యత, విద్యుత్, తాగునీరు వంటి వసతులపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమకు సొంతింటి కల నెరవేర్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు.

బహిరంగ సభలో గర్జించిన బాబు: అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. "టిడ్కో గృహాలు కేవలం ఇళ్లు మాత్రమే కావు, అవి పేద కుటుంబాల ఆత్మగౌరవానికి గుర్తులు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసినా, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పేదలకు అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. నాయుడుపేట ప్రాంత పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై కూడా ఆయన కీలక హామీలు ఇచ్చారు.

పర్యవేక్షణలో యంత్రాంగం: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ మరియు ఇతర కీలక నేతలు ఈ సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన జనంతో బిరదవాడ ప్రాంతం పసుపుమయంగా మారింది.

# రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



రెండు రోజుల పాటు జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ .కి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, టాస్పోర్స్ ఎస్పీ శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జె వి. రమణ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ హరి రావు, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలతో గవర్నర్ కి స్వాగతం పలికారు. గవర్నర్ తన పర్యటనలో భాగంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్సెస్ ఆడిటోరియంలో నిర్వహించనున్న 13వ స్నాతకోత్సవం కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్. నజీర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా ఆటో డ్రైవర్లు -- ఇరుక్కొని ప్రయాణిస్తున్న కార్మికులు, ప్రయాణికులు

ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఆటో రిక్షాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సాధారణంగా అనుమతించిన దానికంటే ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకుని ఆటోలు రహదారులపై దూసుకుపోతున్నాయి. ప్రయాణికులు ఇరుక్కొని మరీ ప్రయాణించడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమయాల్లో విద్యార్థులు, ఉద్యోగ సమయాల్లో సాధారణ ప్రజలు ఆటోలలో కిక్కిరిసిపోయి ప్రయాణించడం తరచూ కనిపిస్తున్న దృశ్యంగా మారింది. కొందరు ఆటో డ్రైవర్లు ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశంతో భద్రతా నిబంధనలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇలా అధికంగా ప్రయాణికులను ఎక్కించడం వల్ల చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. ఈ పరిస్థితిపై ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ తరహా నిబంధనల ఉల్లంఘనలను అరికట్టడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, తప్పిదం చేసే డ్రైవర్లపై జరిమానాలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తరపున ప్రత్యేక అభినందనలు! తెలియజేశారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన: సందర్భంగా బి. మహేష్ (అధ్యక్షులు)బి. రాజా (సెక్రటరీ) మరియు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు మీ పదవీ కాలంలో అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి గొప్ప సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నామని దేశాండి అరుణాచలం. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు. సత్యవేడు.చెప్పారు.

# ప్రాణాలపై ఆటలాడుతున్న గ్యాస్ పైప్‌లైన్ తవ్వకాలు -- ఎన్టీఆర్ నగర్ మలుపు ప్రమాదాలకు పిలుపు

**ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ**



తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని కేటీ రోడ్డు ప్రధాన రహదారిపై తులాని ప్రాజెక్ట్ వారు గ్యాస్ పైప్‌లైన్ కోసం తవ్విన కాలువలను మరమ్మత్తులు తూతూ మంత్రంగా చేయడంతో తీవ్ర ప్రమాదాలకు దారి తీస్తోంది. ముఖ్యంగా బుచ్చినాయుడు కండ్రిగ నుండి వరదయ్యపాలెం మండలం వరకు మలుపుల వద్ద పెద్ద పెద్ద కాలువలు గుంతలను పూడ్చకుండా అలాగే వదిలేయడంతో రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఎదురు వస్తున్న వాహనం పక్కకు తొలగాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బి.ఎన్ కండ్రిగ మండలం నుంచి శ్రీ సిటీలోని పరిశ్రమలకు రోజూ వేల సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు ప్రయాణిస్తుండగా, ఈ గుంతల కారణంగా వారు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎన్టీఆర్ నగర్ మలుపు వద్ద ఉన్న వంతెన పరిస్థితి మరింత భయానకంగా మారింది. భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల ముప్పు పెరిగింది. ఈ సమస్యను గమనించిన తలారి వెట్టు మాజీ సర్పంచ్ స్వయంగా ముందుకు వచ్చి ట్రాక్టర్లతో సుమారు పది ట్రిప్పుల మట్టిని తీసుకొచ్చి గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. దీంతో కొంతవరకు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. అయితే సంబంధిత అధికారులు, తులాని ప్రాజెక్ట్ నిర్వాహకులు వెంటనే స్పందించి రహదారిని పూర్తిగా మరమ్మత్తు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

నాయుడుపేట మండలం పుదూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామూహిక గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బి.తాతయ్య బాబు, ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా, ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు రెండున్నర లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయన్నారు. మూడు నెలల క్రితం విజయవంతంగా నిర్వహించిన మూడు లక్షల గృహప్రవేశాల తర్వాత, మరోసారి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేపట్టడం ప్రభుత్వం సంకల్ప బలం, ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్లను ప్రజలకు తెలియజేశారు. 2019--24 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా చెల్లించడం, కాంట్రాక్టర్లకు బకాయిలు పేరుకుపోవడం, విద్యా సంస్థలు మరియు ఆసుపత్రులకు చెల్లింపులు నిలిచిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా కనిపించాయన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి మరియు పునర్నిర్మాణం కోసం విశ్వాసంతో ప్రస్తుత నాయకత్వానికి చారిత్రాత్మకమైన మద్దతు ఇచ్చారన్నారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడంతో పాటు, సంక్షేమం మరియు అభివృద్ధి మధ్య సమతుల్యత సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ గృహప్రవేశాల కార్యక్రమం, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడంలో కీలక అడుగుగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ, రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ.. టిడ్కో గృహ నిర్మాణాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా 2014--19 కాలంలో ప్రారంభమైన గృహ నిర్మాణ ప్రాజెక్టుల నేపథ్యాన్ని, అమలు విధానాన్ని మరియు తరువాత ఏర్పడిన పరిస్థితులను వివరించారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో పేదలకు నాణ్యమైన, దీర్ఘకాలం నిలబడే ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. దేశ విదేశాలలో గృహ నిర్మాణ నమూనాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో సుమారు 7 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, గృహాల పరిమాణాలను 300, 365, 430 చదరపు అడుగులుగా మూడు రకాలుగా రూపకల్పన చేశారన్నారు. మహిళలు స్వయంగా ముందుకు వచ్చి పెద్ద ఇళ్లు కావాలని కోరుకోవడంతో ఈ మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ గృహాలను ఆధునిక షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించామని, ఇది సాధారణంగా ఎత్తైన భవనాలకు ఉపయోగించే సాంకేతికత అని మంత్రి గారు వివరించారు. ఈ టెక్నాలజీ ద్వారా నిర్మించిన ఇళ్లు దీర్ఘకాలం నిలబడటంతో పాటు భద్రతా ప్రమాణాలు కూడా మెరుగ్గా ఉంటాయని చెప్పారు. గృహాల్లో కల్పించిన సదుపాయాల గురించి మాట్లాడుతూఏ-గ్రేడ్ టైల్స్, టేకు చెక్కతో ప్రధాన ద్వారం, హై క్వాలిటీ విండోలు, గ్రానైట్ వంటగది ప్లాట్‌ఫామ్, స్టెయిన్‌లెస్ స్టీల్ సింక్, కబోర్డ్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ (యు జి డి)సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి), తాగునీరు, విద్యుత్ సదుపాయాలు అదేవిధంగా, ఈ గృహాలను కేవలం ఇళ్లుగా కాకుండా పూర్తి స్థాయి గేటెడ్ కమ్యూనిటీలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. పార్కులు, జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ సదుపాయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీలు వంటి సామాజిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. తరువాతి కాలంలో ప్రాజెక్టు పరిమాణం తగ్గించబడటం తో పాటు అనేక ఇళ్లు పూర్తి కాలేదని మంత్రి గారు విమర్శించారు. బ్యాంక్ లోన్ల విషయంలో కూడా సమస్యలు తలెత్తి, లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత తీసుకొని, బాధితుల తరపున సుమారు ?140 కోట్లు బ్యాంకులకు చెల్లించి, వారి ఖాతాలను సరిచేసినట్లు వెల్లడించారు. అదనంగా, అడ్వాన్స్ చెల్లించిన 83,865 మంది లబ్ధిదారుల సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చివరగా, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, గృహ నిర్మాణ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని మంత్రి . హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో పదివేలకు పైగా గృహాలను రూ. 735 కోట్ల నిర్మాణం వ్యయంతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నేడు నాయుడుపేట నందు 2,064 గృహాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే బెన్ ఫిషరీ లెడ్ కన్స్ట్రక్షన్ పథకం కింద జిల్లాలో 16 వేల ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఇందులో సూళ్లూరుపేట నియోజకవర్గంలో 4,260 ఇళ్ళు నిర్మాణం పూర్తి చేశామని వీటిని కూడా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పాల్గొంటున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తిరుపతి జిల్లా ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనిషి కలలకు ఇల్లు పునాది వంటిదని ఆ పునాది బలంగా ఉంటేనే భవిష్యత్తు బలంగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాల్గొనడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో పదివేలకు పైగా టీడ్కో గృహాలను రూ. 735 కోట్ల నిర్మాణం వ్యయంతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నేడు నాయుడుపేట నందు 2064 టిడ్కో గృహాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే బెనిఫిషరీ లెడ్ కన్స్ట్రక్షన్ పథకం కింద జిల్లాలో 16 వేల ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని ఇందులో సూళ్లూరుపేట నియోజకవర్గంలో 4260 ఇళు ్ళ నిర్మాణం పూర్తి చేశామని వీటిని కూడా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పాల్గొంటున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .కి తిరుపతి జిల్లా ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాయుడుపేట ప్రాంతంలో టిడ్కో గృహాల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింద న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు గృహాలను అందజేశారన్నారు. 2014-19 కాలంలో నిరుపేదల కోసం టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభమైందని, అయితే గత ప్రభుత్వం ఈ ఇళ్లను పూర్తి చేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేగంగా చర్యలు తీసుకొని, 34 ఎకరాల విస్తీర్ణంలో 2060 టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి, ముఖ్యంగా మహిళలకు ఒక భావోద్వేగ అంశమని, ముఖ్యమంత్రి కేవలం ఇళ్ల తలుపులే కాకుండా ప్రజల ఆశల తలుపులను కూడా తెరిచారని కొనియాడారు. అదేవిధంగా, ఉచిత ఇసుక విధానం వల్ల పేదలు సులభంగా ఇళ్ల నిర్మాణం చేపట్టగలుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి ఒక పెద్ద కొడుకులా బాధ్యత తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంకా, తుడ గ్రూప్ సంస్థ దేశానికి ఎంత విశ్వసనీయతను సంపాదించుకుందో, అదే విధంగా ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఒక నమ్మకమైన నాయకుడిగా, బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని అన్నారు. నాయుడుపేటలో నిర్వహించిన గృహాల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల స్పందన .. ఆదిలక్ష్మి మహిళా లబ్ధిదారురాలు తన అనుభవాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఆమె మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా అద్దె ఇంట్లో నివసిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. 2018లోనే సొంత ఇల్లు మంజూరైనప్పటికీ, గత ప్రభుత్వ కాలంలో అది తమకు అందలేదని పేర్కొన్నారు. చాలా ఏళ్ల నిరీక్షణ తర్వాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి . చేతుల మీదుగా తనకు సొంత ఇంటి కల నెరవేరడం పట్ల అపార ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని భావోద్వేగంతో తెలిపారు. ఈ గృహాల పంపిణీ కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతుండడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గృహ లబ్ధిదారులు షేక్ మస్తానీ, గండవరం రాజమ్మ, షేక్ దిల్షద్ , కడివేటి ఆదిలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, సులూరుపేట ఆర్డీవో దేవేంద్ర రెడ్డి, తాసిల్దార్లు జిల్లా అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి తెర.. టిడ్కో లబ్ధిదారులకు విముక్తి: ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ!

- 34 ఎకరాలు.. 2,060 ఇళ్లు: పుదూరు టిడ్కో గృహాల పంపిణీతో మహిళల సొంతింటి కల సాకారం.
- చంద్రబాబు ప్రారంభించిన ప్రాజెక్టును గత ప్రభుత్వం అటకెక్కించింది: ఎమ్మెల్యే విజయశ్రీ ధ్వజం.
- సొంతింటి కల - మహిళకు భావోద్వేగం: కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైన అద్భుతం.
- బిదవాడలో పండుగ వాతావరణం: లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేసిన ఎమ్మెల్యే.



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేట పర్యటన సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ గత ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాయుడుపేట మండలం పుదూరులో నూతనంగా నిర్మించిన 2,060 టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.


గత ప్రభుత్వ వైఫల్యాల ఎండగట్టడం:ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ “2014-19 మధ్యకాలంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. కానీ, గత ఐదేళ్ల పాలనలో ఆ ప్రాజెక్టును పూర్తి చేయకుండా, కేవలం రాజకీయ కక్ష సాధింపుతో పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు” అని విమర్శించారు. ఇళ్లు పూర్తయినా లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేసి వారి సొంతింటి కలను దూరం చేశారని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వ ఘనత:ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసిందని ఆమె కొనియాడారు. పుదూరులో సుమారు 34 ఎకరాల్లో నిర్మించిన 2,060 ఇళ్లను నేడు లబ్ధిదారులకు అందించడం గర్వకారణంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం వల్లే నేడు వేలాది కుటుంబాలకు గూడు దక్కిందని ఆమె పేర్కొన్నారు.

మహిళల ఆత్మగౌరవం: సొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక కల అని, ముఖ్యంగా మహిళలకు ఇది అత్యంత భావోద్వేగంతో కూడిన అంశమని ఎమ్మెల్యే విజయశ్రీ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ఈ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, పుదూరు టిడ్కో గృహ సముదాయంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు మరియు భారీ సంఖ్యలో మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోలాహలంగా క్రీడాభారతి కబడ్డీ పోటీలు

## క్రీడలో మానసిక శారీరక దృఢత్వానికి సోపానాలు- తిరుచానూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మౌనిక మునిశేఖర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్

క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి సోపానాలని తిరుచానూరు మార్కెట్ యార్డ్ పాలమండలి చైర్మన్ ఊరుబిండి మౌనిక మునిశేఖర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర ప్రసాద్,హెచ్ ఎన్ ఆర్ ప్రాజెక్టు ప్రోపరేటర్ కామసాని నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. క్రీడాభారతి, హెచ్ఎన్ఆర్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కబడ్డీ పోటీలను నిర్వహించారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి అండర్ 14, అండర్ 19 బాలుర,బాలికల జట్లకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. 70 జట్లు పోటీపడ్డాయి.సోమవారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న ప్రాచీన క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడా భారతి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. నెట్ సెల్ ఫోన్ ప్రపంచంలో క్రీడాలను యువత విద్యార్థులు పూర్తిగా మర్చిపోతున్నారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం ఏర్పడుతుందని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు, క్రీడా స్ఫూర్తి ఏర్పడుతుందని తెలిపారు. కబడ్డీ వంటి భారతీయ ప్రాచీన క్రీడలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.క్రీడాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంయోజక్ చంద్రశేఖర్ జాగీర్, అఖిల భారత క్రీడా భారతి కేంద్ర ప్రముఖ్ అశోక్,జిల్లా క్రీడా భారతి అధ్యక్షులు, ధనజయ రెడ్డిలు మాట్లాడుతూ భారతీయ ప్రాచీన క్రీడలను కాపాడుకునేందుకు నేటి యువతలో స్ఫూర్తిని నింపేందుకు దేశవ్యాప్తంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2039 ఒలంపిక్ లో కబడ్డీ పోటీలను ప్రవేశపెట్టాలన్నదే క్రీడభారతి లక్ష్యం అని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 3000 కేంద్రాలలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కబడ్డీ పోటీలో విజేతలు వీరే..: అండర్ 14 విభాగంలో ఏడు బాలికల జట్లు, 17 బాలుర జట్లు పోటీపడ్డాయి. అండర్ 19 విభాగంలో 9 బాలికల జట్లు 21 బాలురు జట్లు పోటీపడ్డాయి. అండర్ 14 గర్ల్స్ విభాగంలో ఏ ఎస్ ఏ స్పోర్ట్స్ క్లబ్, అనుంపల్లి జడ్.పి. హెచ్.ఎస్, నారాయణ ఓఎంసీఎస్ వాడు వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. అండర్ 19 గర్ల్స్ విభాగంలో కె వి ఎస్ -ఎ జట్టు, కెవిఎస్ -ఎ జట్టు, కేశవరెడ్డి జట్లు వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. అండర్ 14 బాయ్స్ విభాగంలో వెరిటాస్ సైనిక్ స్కూల్, నింద్ర ప్రభుత్వ పాఠశాల, ప్రశాంత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. అండర్ 19 బాయ్స్ విభాగంలో ఎస్వి డిఫెన్స్ పాఠశాల మొదటి స్థానంలో, బిఆర్ పల్లి ప్రభుత్వ పాఠశాల రెండో స్థానంలో ,ఎస్వి డిఫెన్స్ అకాడమీ నింద్ర ప్రభుత్వ పాఠశాలలు సంయుక్తంగా మూడవ స్థానంలో నిలిచాయి. ఓవరాల్ ఛాంపియన్షిప్ జూనియర్ బాయ్స్ వెరిటేజ్ సైనిక్ స్కూల్ సీనియర్ బాయ్స్ మంత్ర జట్లు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు ఛాంపియన్ ట్రోఫీలను మెడల్స్ ను ప్రధానం చేశారు. కబడ్డీ పోటీలు నిర్వహణకు కృషిచేసిన రామస్వామి నరసింహారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీడభారతి రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, దక్షిణ భారత క్రీడా భారతి సభ్యులు, సురేంద్ర రెడ్డిమిట్టపల్లి, ఆర్ సి పురం టిడిపి మహిళా అధ్యక్షురాలు గుణసుందరి, గాజుల రవి, కాలనీ సామాజిక సాధికారిక సంక్షేమ కమిటీ సభ్యులు, జగదీష్ ,మురుగయ్య, దామోదర,రాజారామ్ ,ఉమేష్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కోచ్ లను గ్రామ కమిటీ పెద్దలను ఘనంగా సత్కరించారు.

# సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో డా. పూరి మిట్ల కుమారి కి ఘన సన్మానం





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

విజయవాడ లో తెలుగు దేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కొని విజయవాడ లో వేడుకలు ఘనంగా నిర్వహించడం ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా, పూరిమిట్ల కుమారి నీ ,ముఖ్య మంత్రి ,ఆప్యాయంగా పలకరించారు. సుపరిపాలన, తొలి అడుగు , పార్టీ కార్యక్రమంలో, విశేషం గా కృషి చేసినందుకు , పలితంగా , పసుపు శాలువాతో సన్మానించి, మెమెంటో ను అందచేశారు, ఈ సన్మానం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది , ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ బలోపేతనికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు, నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ .తెలుగు దేశం పార్టీ ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతుందని పేద ప్రజల అభివృద్ధి కి, సంక్షేమనికి, నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు, డా.పూరిమిట్ల కుమారి మాట్లాడుతూ సీఎం సమక్షంలో సన్మానం పొందడం , వల్ల ఆనందం వక్తంచేశారు. జాతీయ తెలుగు దేశం పార్టీ జనరల్ సెక్రటరీ మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ , ఆప్యాయంగా పలుకరించి, గ్రామస్థాయి, బూత్ లెవెల్, పార్టీ అభివృద్ధికి కృషీ చేసినందుకు, పార్టీ కి కష్టపడినవారికి, తగిన గుర్తింపు ఉంటుందని అభినందించారు. ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మరియు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కి, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, పళ్ళ శ్రీనివాసులు కి కృతజ్ఞ లు తెలిపారు, ఈ కార్య క్రమంలో ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# యుద్ధాలు ఆపండి! మానవ ప్రాణాలు కాపాడండి!

**సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..**

**ఒకరి ప్రాణాలు మరొకరు బలిగొనడం అనాగరిక చర్య అని సి ఐ టి యు మండల కార్యదర్శి నాగరాజు**





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం లకువ్యతిరేకంగా కేవీబి పురం మండలం కళత్తూరులో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ యుద్ధ ఉన్మాదంతో మనుషుల ప్రాణాలు బలుకొనడమే కాక ఆస్తులు ధ్వంసం చేస్తూ ప్రాణాల కూడా హరించే వేస్తూ అశాంతికి నిలయంగా అమెరికా ఇజ్రాయిల్ దేశాల వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. వారు చేస్తున్న యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలలో ఆర్థిక సంక్షోభాలు తలెత్తడమే కాక నిత్యవసర ధరలు, గ్యాస్ పెట్రోల్ ధరలుఆకాశాన్ని అందుతున్నాయని ఆవేదన చెందారు. మనదేశంలో రైతు ఉత్పత్తులను కూడా ఎగుమతి చేసుకోలేని పరిస్థితికి కారణమని తెలిపారు .ఈ నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని ప్రశ్నించారు తక్షణమే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు యుద్ధాలకు ముగింపు పలికి నష్టపోయిన వారికి పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కూడా అగ్రరాజ్యంపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నానమ్మ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శక్తి పీఠంలో బ్రహ్మోత్సవ కుంభాభిషేకం,నవగ్రహ మహోత్సవాలు ప్రారంభం






ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు పక్కనున్న శ్రీ శక్తి పీఠంలో బ్రహ్మోత్సవ కుంభాభిషేకం, నవగ్రహ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం కుర్తాళ శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు, శ్రీ శక్తి పీఠ వ్యవస్థాపక పరమాచార్యులు జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో, మంత్ర మహేశ్వరి, శ్రీ శక్తి పీఠాధీశ్వరి శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ మహాస్వామిని అత్యంత వైభవంగా పూజ,ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ శక్తి పీఠం ఏర్పాటుచేసి ఆరవ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవ కుంభాభిషేకం, నవగ్రహ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి పీఠంలో స్వర్ణాకర్షణ భైరవ మంత్ర హోమము, లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. 31శక్తి కాళీ మంత్ర హోమము, అథర్వణ మహా బలి. ఏప్రిల్ 01 ఆకాశ శ్రీ చక్ర మహామేరువుకు మహాకుంభాభిషేకం, మహా చండీ యాగము, ఏప్రిల్ 02 జగద్గురువుల పాద పూజ. ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవ కుంభాభిషేకం నవగ్రహ మహోత్సవాలు, అభిషేకం, హోమము, కళ్యాణం నిర్వహించినట్లు వారు తెలిపారు. బ్రహ్మోత్సవ కుంభాభిషేకం సందర్భంగా ఉచిత హోమంలో పాల్గొనేందుకు భక్తులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.శ్రీశక్తీపీఠం . ఓ ఆర్ జి / కుంభ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలన్నారు. లేదా క్రింది ఫోన్ నంబర్లను 9160455255 । 8858853690 । 7737928773 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తిపీఠ కార్యనిర్వాకులు శ్రీకాంత్, ప్రసాద్, శ్రీ మన్న వాల్లన్, హేమ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం తాతయ్య కాలవకు చెందిన అనిల్ (25) రాత్రి ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. కందాడకు చెందిన అనిల్ కు తల్లిదండ్రులు లేకపోవడంతో చిన్నప్పటినుండి తాతయ్య కాలవ అమ్మమ్మ ఊరిలో పెరిగాడు. ఏమైందో ఏమో కానీ ఆదివారం రాత్రి ఉరివేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి గాజులమండ్యం పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇటీవల జరిగిన బాల్ బ్యాడ్మింటన్ 44వ సౌత్ జోన్ ఛాంపియన్షిప్



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

తమిళనాడు 27 నుంచి 29 వరకు ఐసీఐ హయ్యర్ స్కూల్ టెంకాసి తమిళనాడు లో జరిగిన ఛాంపియన్షిప్ నందు అద్భుతమైన ప్రతిభను కనపర్చిన ఆంధ్రప్రదేశ్ మహిళ జట్టు మూడో స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా గెలుపొందిన టీం లో శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా కళా డిగ్రీ కళాశాల కు చెందిన డిష్మిత, పద్మప్రియ క్రీడాకారులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ పిడి నరసింహారావు వారిని సత్కరించే అభినందించారు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ వెంకట స్వామి ఈ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ కళాశాల బృందం క్రీడాకారులకు అభినందనలు తెలిపారు

## మామిడి తోటల పరిశీలించిన రాస్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం, భీమవరం, పనపాకం పంచాయతి అరిగిలవారి పల్లె,చంద్రగిరి గ్రామాల్లోని మామిడి తోటలను రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సందర్శించారు. ఈ సందర్శనలో ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ జనవరి ఆఖరివారం నుండి ఫిబ్రవరి రెండవ వారంలోపు వచ్చిన పూత పిందె కట్టి సుమారు 150-200 గ్రాముల బరువు పెరిగిన దశలో వున్నాయని చెప్పారు. తర్వాత ఫిబ్రవరి రెండవ పక్షంలో ఆలస్యంగా వచ్చిన పూత అధిక పగటి ఉష్ణోగ్రత,చల్లటి రాత్రి ఉష్ణోగ్రతలు వలన పురుగు, తెగుళ్ల ఉధృతి పెరగటంతో పాటు లేత చిగురు రావటం కారణంగా పిందె సరిగా కట్టలేదని తెలియచేశారు. పూత సమయంలో చీడపీడల నివారణకు వాడవల్సిన మందుల కంటే అదనంగా 2 రకాల సస్యరక్షణ మందులను కలిపి వినియోగించడం, అంతేగాక, ఆ సమయంలో పురుగు, తెగుళ్ల తీవ్రతను గుర్తించి సకాలంలో సరైన సస్యరక్షణ మందులను వినియోగించకపోవటం కూడా పూత, పిందె రాలిపోవడానికి కారణమని ఆయన తెలిపారు.ప్రస్తుతం అధిక నాణ్యమైన కాయ దిగుబడికి పాటించవలసిన మెళకువలు గూర్చి వివరించారు.ప్రస్తుతం గచ్చకాయ, నిమ్మ కాయ దశలో వున్న మామిడి తోటలలో తేనె మంచు పురుగు, తామర పురుగు, పచ్చ పురుగు నల్ల మచ్చ తెగులు నివారణకు అసిఫేట్ 1.5 గ్రా హెక్సాకొనజోల్ 2మిలీ, మల్టి-కె 10గ్రాములు, సూక్ష్మ పోషక మిశ్రమాన్ని 5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ సమయంలో పిందె రాలుడు నివారణకు సరిపడ నీటి తడులనివ్వాలని సూచించారు. అలాగే, ఫ్రూట్ కవర్స్ 150గ్రాముల కాయ దశలోవున్నప్పుడు తొడగటం వలన పండుఈగ,నల్ల మచ్చ తెగులను సమర్థవంతంగా నివారించుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, అనిల్ కుమార్, రాస్ ప్రాజెక్టు సిబ్బంది సాయి చంద్ర బాబు, కిషోర్ నీరజ్ మరియు మామిడి రైతులు పానేటి చెంగల్రాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి లేనిపోని విమర్శలు మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టండి

### -రాచమల్లు ను విమర్శించే స్థాయి నీకు లేదు

ప్రజాభూమి,పులివెందుల



బీటెక్ రవి లేనిపోని విమర్శలు చేయడం మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, రాచమల్లు ప్రసాద్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీకు లేదని వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, బీసీ కన్వీనర్ చెన్నూరు కార్తీక్, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు సుంకర రవి, సోషల్ మీడియా కన్వీనర్ కలందర్ లు అన్నా రు. సోమవారం వారు జగన్ కాపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరాచమల్లు కు బిసి ల పై ప్రేమ ఉంది కాబట్టే బిసి అని తెలిసిన కూతురిని ఇచ్చి వివాహం చేసి హుందాగా వ్యవ హరించారు అన్నారు.ఒక్క రాచమల్లు కాదు కోట్ల మంది అభిమానులు జగన్ కోసం ప్రాణాలు అర్పించడానికి సిద్ధంగా ఉన్నారు .మీ ప్రభుత్వం లో కూటమి నేతలు దళితుల పై , బీసీ లపై దాడులు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అయినా కూడా మీ స్వార్థ రాజకీయాల కోసం బీసీ,దళితుల గురించి చులకనగా చేసి దిగజార్చి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు.మీ రాజకీయ లబ్ధి కోసమే వైయస్ కుటుంబ విషయాల్లో అనవసర జోక్యం చేసుకోవడం మీకు పరిపాటి గా మారింది అన్నారు.ఒకప్పుడు పులివెందుల అంటే అభివృద్ధికి చిహ్నంగా ఉండేది కానీ ఇప్పుడు టీడీపీ నేతల ఆధ్వర్యం లో పులివెందుల అంటే రాయలసీమ స్థాయిలో జూదాలకు నిలయంగా పేరు గాంచింది అన్నారు.రెండేళ్లు పూర్తి కావస్తున్నా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది అన్నారు. ఇకనైనా మోస పూరిత విమర్శలు ప్రకటనలు మానుకొని పులివెందుల నియోజక వర్గ పరిధిలో, ఆగిపోయిన అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తిచేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకుంటే ప్రజలు కూడా హర్షిస్తారు అన్నారు. 20 నెలలు కావస్తున్న ఏ ఒక్క అభివృద్ధి పనైనా చేశారో చూపించాలన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం- మంత్రి సవితమ్మ

ప్రజా భూమి, కడప సిటీ :



కడపలో ఘనంగా టిడ్కో గృహాల పంపిణీ..కడప నగరంలోని లక్ష్మీ నగర్‌లో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సవితమ్మ , ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన టిడ్కో ఇళ్లను, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసి పేదలకు అందజేయడం సంతోషంగా ఉంది. ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం. లబ్ధిదారులు అందరూ తమ స్వంత ఇళ్లలో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్, యూనిట్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర -2047 లో భాగంగా జీరో పావర్టీ పి4 యం బి కె 10-20 కార్యక్రమ వార్షిక ఉత్సవాలు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సి వి ఎ పి యూనిట్ వారి ద్వారా చంద్రగిరి నియోజకవర్గం స్థాయిలో పంచాయతీ సెక్రటరీలతో పి4విధానం పై వార్షిక ఉత్సవం నిర్వహించారు.దానిలో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన బి.రామ మోహన్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ శివరామ్ సుబ్బయ్య, యంగ్ ప్రొఫెషనల్ నవీన్ కుమార్, ఎంపీడీవో అమర్నాథ్ రెడ్డి, నరసింగాపురం సింగిల్ విండో చైర్మన్ వినోద్ కుమార్ రెడ్డి అధ్యర్యంలో నియోకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సి వి ఏ పి యు) నందు జీరో పావర్టీ పి4 -ఎం.బి.కె 10 - 20 కార్యక్రమాన్ ఘనంగా నిర్యహించడం జరిగింది.ఆర్డీవోకి సాదర స్వాగతం పలికిన ఎమ్మార్వో , ఎంపీడీవో, యంగ్ ప్రొఫెషనల్, విజన్ సిబ్బంది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్డిఒ, ఎమ్మార్వో ,ఎంపీడీవో, యంగ్ ప్రొఫెషనల్. ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పి4(పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్ట్నర్ షిప్) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా 10 శాతం ధనికులు/పారిశ్రామికవేత్తలు (మార్గదర్శులు) అట్టడగు 20 శాతం ఉన్న పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) దత్తత తీసుకుని, వారి ఆర్థిక స్థితిగతులు పెంచేలా సహాయపడతారు అని నియోజకవర్గ ప్రత్యేక అధికారి తెలిపారు.





అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడురాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పి4 వార్షికోత్సవం జూమ్ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా, మండల స్థాయి అధికారులు, విజన్ సిబ్బంది, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు , కార్యకర్తలు పాల్గొన్నారు.2025 - 26 సంవత్సరానికి పి4 కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు దత్తత తీసుకున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివేళల ద్రోహత పడుతుందని తెలిపిన నియోజకవర్గ ప్రత్యేక అధికారి (ఆర్డీవో ).చంద్రగిరి నియోజకవర్గంలో మరి కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని కూటమి ప్రభుత్వం, అధికారులకు దిశా నిర్దేశం చేసిన నియోజకవర్గ ప్రత్యేక అధికారి (ఆర్డీవో).చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి రూరల్, చంద్రగిరి మండలాలకు చెందిన రెండు కుటుంబాలను పి4 విధానంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరిగిందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి (ఆర్డీవో) తెలిపారు. పి4 విధానం పై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి పనితీరు చాలా బాగుంది అని తెలియజేసిన ముఖ్యమంత్రి .ఈ కార్యక్రమంలో ఉత్తమ మార్గదరుసులైన హిమశేఖర్ ని మరియు గౌతమ్ ఆనంద్ ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి (ఆర్డీవో) వారు సన్మానించి ప్రశంసా పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, యంగ్ ప్రొఫెషనల్, విజన్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు,కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి జనోద్ధారకుడు చంద్రబాబు -డా.జి.దశరథాచారి,డైరెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఆర్థికంగా ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొంటున్నా కూడా బిసిల అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న సియం చంద్రబాబు బిసి జనోద్ధారకుడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ డా.జి.దశరథాచారి కొనియాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్లుగా సోమవారం విజయవాడ నగరంలోని బిసి భవన్ వద్ద జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో డైరెక్టర్‌గా దశరథాచారి తో పాటు పలువురు బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన దశరథాచారి ని శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దశరథాచారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బిసి వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటికే ఉన్న 34% రిజర్వేషన్లకు కోత పెట్టి 10% తగ్గించి రాష్ట్ర వ్యాప్తంగా 16,000 వేల మంది బిసి లకు వివిధ పదవులను దూరం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి చర్యలకు విరుగుడుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చట్టసభల్లో బిసి లకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి నిర్ణయించడం ద్వారా బిసి వర్గాల సాధికారతకు చంద్రన్న నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పార్వతి, డైరెక్టర్ డా.జి.దశరథాచారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు,గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వజ్రం కిషోర్, పేట బాలాజీ రెడ్డి,కోట చంద్రశేఖర్,కుమార్, కన్నావరం హరిబాబు,మణి,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పండిట్ దీన్ దయాళ్ మహాఅభియాన్ ప్రశిక్షణ

### పార్టీని క్షేత్ర స్థాయిలో అభివృద్ధి కోసం శిక్షణ తరగతులు

### బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం-కోలా ఆనంద్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తిలో స్థానిక ఎన్ వి ఎస్ కన్వెన్షన్ హాలు వేదికగా భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ మహా అభియాన్ ప్రశిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ శిక్షణ తరగతుల ప్రాముఖ్ గా భాధ్యత తీసుకొని రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీ బలోపేతం, సిద్ధాంతాల వ్యాప్తి, ప్రజాసేవతో పాటు దేశ కోసం పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశాన్ని కోలా ఆనంద్ చేయడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చిట్టచివరి వ్యక్తికీ చేరే విధంగా ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత వహించాలని తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలుగుతూ, ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇటువంటి శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, బాగీత్ వెంకటేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, జీపాలెం తేజోవతి, తిరుమలశెట్టి నరేష్, సీనియర్ కార్యకర్తలు జీవి అమర్నాథ్, చాగణం శైలజ, కె. ప్రసాద్, కన్నా వెంకటేశ్వర్లు, ప్రజ్ఞాశ్రీ, కునాటి నాగరాజు, కొండేటి గోపాల్, రామ్ ఉమా సింగ్, లింగాబతిన గోపాల్, పి. ధర్మయ్య, ఇమ్మిడిశెట్టి మోహన్, రమణ రెడ్డి, మద్దు వాసుయాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, జి. యతీష్, కృష్ణా రెడ్డి, విజయ కుమార్, మోదుగుల నాగరాజ, పెద్దపాలెం రవి ఆచారి, శ్రీపురం సుధాకర్, కిరణ్మణి, వెంకటేష్, నాగ శేషు, రాజనాల శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, శ్రీకాళహస్తి అర్బన్ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శిశు మరణాల పై సమీక్ష సమావేశం



ప్రజా భూమి, కడప సిటీ :

సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ డెత్ ఆడిట్ కమిటీ ఇంచార్జ్ జిల్లా వ్యాధి నిరోధిక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణులు అసిస్టెంట్ ప్రొఫెసర్, జిజిహెచ్ రిమ్స్, కడప, డాక్టర్ రాజశేఖర్ , కడప జిల్లాలో నవంబర్ 2025 సంవత్సరము నుండి ఫిబ్రవరి 2026 వరకు జరిగిన "శిశు మరణాల" పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల,పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు శిశు మరణాలు సంభవించిన కారణాల యొక్క వివరాలను కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగినది. పుట్టినప్పటి నుండి 05 సంవత్సరం లోపల వచ్చు ఆరోగ్య సమస్యల పై ఎం.ఎల్.పి.ఎస్ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నవజాత శిశువుల సంరక్షణ సేవలు, సరియైన సమయంలో అందించాలని, అంగన్వాడి సెంటర్లలో ఉన్న పిల్లలకు,చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమములో, గ్రామములో ఉన్న శిశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, గర్భవతి సమయంలో ఆరోగ్య సంరక్షణ సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో, పట్టణ ఆరోగ్య కేంద్రాల లో శిశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించుటకు ప్రణాళికలు తయారు చేసుకోవలయునని,వ్యాధి నిరోధక టీకాలు అందరికీ వేపించాలని వైద్యాధికారులకు డాక్టర్ ప్రవీణ్ కుమార్ సూచనలు ఇవ్వడం జరిగినది. చిన్నపిల్లల వైద్య నిపుణులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జిజిహెచ్ రిమ్స్, కడప, డాక్టర్ రాజశేఖర్ నవజాత శిశువుల కొరకు రిమ్స్ నందు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిరెడ్డి సి హెచ్ ఓ ,కుమారి డిప్యూటీ హెయో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి భాషకు ఘన సన్మానం

### 110 ఓట్లకు 74 ఓట్లు సాధించారు నిజాయితీ నిబద్ధతతోనే 40 ఓట్ల మెజారిటీ

### బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రశంసలు

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా తన ప్రత్యర్థి పై 40 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన పి. రెడ్డి భాషాను రాయచోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. రాయచోటి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని న్యాయవాదులు అందరి తరపున ప్రధాన కార్యదర్శి పి. రెడ్డి భాష ను ఘనంగా సన్మానించారు. గత 15 సంవత్సరాలుగా రాయచోటి బార్ అసోసియేషన్ ఆదాయ వ్యయాల రికార్డులను కచ్చితంగా వ్రాసిన చరిత్ర ఒక రెడ్డి భాషా కే దక్కుతుందని ఆయన అన్నారు. అందుకే న్యాయవాదులు అందరూ కూడా అతనిపై నమ్మకం ఉంచి రెండవ సారి కూడా ప్రధాన కార్యదర్శిగా 40 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలిపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి వి.సిద్దయ్య, ట్రెజరర్ కృష్ణమ , లైబ్రరీ సెక్రటరీ మహబూబ్జాన్ స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ టీవీ రమణ , న్యాయవాదులు శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్ రాజు ఆనంద్ కుమార్, టి ఈశ్వర్ హుమయున్ భాష, దేవేందర్ రెడ్డి ధనుంజయ్ కుమార్ ఉదయగిరి రామాంజులు వీరభద్రయ్య,ఎం రవిశంకర్ నిరంజన్, టీవీ రమణ, సుబ్బరాయుడు హరీష్, మల్లికార్జున నాగేంద్ర, ఇర్షాద్, రామచంద్ర, శివకుమార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బంది కలగకుండా పనిచెయ్యండి

## -జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత..

ప్రజాభూమి, ఒంటిమిట్ట: అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించేందుకు అందరూ కలిసి బాధ్యత యుతంగా పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారికి ఏప్రిల్ 01 కల్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాల సమర్పణ మరియు కళ్యాణోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ మరియు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై జిల్లా ఇన్చార్జి మంత్రి సోమవారం మధ్యాహ్నం ఒంటిమిట్ట టిటిడి అతిధి గృహం నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిటిడి జేఈఓ వీరబ్రహ్మం లతో కలిసి సమన్వయ సమావేశం టిటిడి మరియు జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ... ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా... కన్నుల పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదన్నారు. మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు టీటీడీ మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో గత పది రోజులుగా పనిచేయడం జరుగుతున్నదన్నారు. గ్యాలరీలలో త్రాగునీరు ప్రసాదాల పంపిణీ, ఎక్కడ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు గ్యాలరీలలోకి వెళ్లక ముందే ప్రసాదం అంద జేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి గ్యాలరీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సెక్టోరల్ అధికారులను ఇన్చార్జిగా నియమించి పర్యవేక్షించడం జరుగు



తున్నదని, భక్తులందరూ కల్యాణ వేడుక తిలకించేందుకు ఎల్ఈడి స్క్రీన్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక సహాయ బృందాలు భక్తులకు సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున భద్రత, పార్కింగ్, అన్న ప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగు దొడ్లు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్కులు, సూచిక బోర్డులు,పారిశుద్ధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వంటి అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వివరించారు.. టిటిడి తరపున కల్యాణోత్సవం నకు చేసిన ఏర్పాట్ల ను జె ఈ ఓ వి.వీర బ్రహ్మం వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకొంటూ... భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం, కమాండ్ కంట్రోల్ ద్వారా భక్తులకు సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు సంబంధిత భద్రత అంశాలను సివిఎస్ఓ మురళీకృష్ణ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వివరించారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన,ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ,కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నాయకులు భూపేష్ రెడ్డి, రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, జగన్ మోహన్ రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## రాష్ట్రంలో కూటమిపాలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా సాగుతోంది

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం -ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రంలో కూటమిపాలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా సాగుతోందని, నిలిచిపోయిన అభివృద్ధి పనులు ఇంతవరకు ఎక్కడ జరగలేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నా రు. సోమవారం ఆయన నివాసం ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం దారుణం అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. నిరుద్యోగ



భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన శనగల డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు ఇంకా అప్పులు చేయా ల్సిన పరిస్థితి నెలకొనిందని ఆయన అన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం

## - టిడిపి నియోజకవర్గ ఇంఛార్జీ బీటెక్ రవి

## - పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన వారికి ఘన సన్మానం

ప్రజాభూమి, వేంపల్లె

పార్టీ అభివృద్ధికి కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. ఆదివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పులివెం దులలోని టిడిపి కార్యాలయంలో కార్యక ర్తలకు, నాయకులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పులివెందుల నియోజకవర్గంలో అనేక విధాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే వేంపల్లె అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని, బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిడిపి టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, బీసీ నాయకులు దక్కా రమేష్ తదితరులను ఘనంగా సత్కరించారు.




# వివేకానంద సేవాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి పోరుమామిళ్ల :


మండలం ఓబులాపురం గ్రామ సమీపంలోని నగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద వృద్ధాశ్రమంలో సోమవారం కవలకుంట్ల లూర్ధయ్య, ధర్మపత్ని సంతోషమ్మ, కుటుంబ సభ్యులు అవ్వతాతలకు భోజనం ఏర్పాటు చేశారు.వివేకానంద సేవాశ్ర మంలో 35 మందికి అనాధలకు విశేష అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన కవలకుంట్ల లూర్ధయ్య, వారి కుటుంబ సభ్యులు అవ్వతతలకు భోజనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ దయచేసి ఆశ్రమాన్ని సందర్శిం చండి నచ్చితే సహాయం చేయండి అన్నం పరబ్రహ్మస్వరూపం అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న ఫ్రెండ్స్ ప్రస్తుతం మన వివేకానంద సేవ శ్రమంలో మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో మతిస్థితి కోల్పోయిన 30 మంది అభాగ్యులు ఉన్నారు,స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని రామకృష్ణ రెడ్డి దంపతులు అవ్వ తాతల కోసం మంచి ఆహ్లాదకరమైన ఆశ్రమాన్ని నిర్మించి వారిని కన్న బిడ్డలు లాగా పోషిస్తూ ఉండటం అభినందనీయమన్నారు.ఇలాంటి సేవా గుణం కలిగిన వ్యక్తులను ఎంతగానో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కవలకుంట్ల లూర్ధయ్య,వారి సతీమణి కవలకుంట్ల సంతోషమ్మ, వారి కుమారులు: జయచంద్ర,బుజ్జి బాబు, మధుబాబు, కోడలు:అరుణ, రాణి,సునీత,కుమార్తెలు: వేళాంగిణి, మరియమ్మ, సౌజన్య,మనమల్లు మనవరాలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి గారూ!అమరావతి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా? - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

ప్రజా భూమి, కడప సిటీ :

చంద్రబాబు ప్రభుత్వం అమరావతి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేయడం ఏ మాత్రం భావ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై కాగ్ అక్షింతలు వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని,రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం లేదని,రాష్ట్ర భవిష్యత్తు అంధకార బంధురమని 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ నివేదిక వ్యాఖ్యానించడం జరిగింది. ఇప్పటికే అటు ప్రత్యక్ష అప్పులు ఇటు పరోక్ష అప్పులతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. ఈ నేపథ్యంలో గోరుచుట్టు మీద రోకటి పోటులా రాజధాని అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి 29 వేల కోట్ల రూపాయలు, హడ్కో నుంచి 11 వేల కోట్ల రూపాయలు, జర్మనీకి చెందిన కఫె బ్యాంకు నుండి 5వేల కోట్ల రూపాయలు,నాబార్డ్ నుండి పదివేల కోట్ల రూపాయలు,ఎన్ ఏ బి ఎఫ్ ఐడి బ్యాంకు నుండి 7000 కోట్ల రూపాయలు, అప్ఫక్ నుండి 1500 కోట్ల రూపాయలు,మొత్తం కలిసి 63500 కోట్ల రూపాయలు అప్పు చేయడం గర్హ నీయమని తులసిరెడ్డి ఆవేదన వెలబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధానిలో రాజభవన్,రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ శాసనమండలి భవనం, హైకోర్టు, తదితర మౌలిక సదుపాయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. పదేపదే డబుల్ ఇంజన్ పాట పాడుతున్న చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం నుండి చట్టప్రకారంగా రావలసిన గ్రాంట్ ను ఎందుకు తెప్పించలేకపోతున్నారని తులసి రెడ్డి నిలదీశారు. బిజెపి మోసగారితనం,టిడిపి చేతకానితనానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐపి పెట్టిందా అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ సచివాలయాన్ని కేవలం 28 ఎకరాలలో నిర్మించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో సచివాలయం, రాజభవన్,హైకోర్టు,అసెంబ్లీ ఇవన్నీ కూడా కేవలం 300



ఎకరాలలో నిర్మించడం జరిగింది . అలాంటిది ఆంధ్రప్రదేశ్ రాజధానికి తొలి విడతలోనే రైతుల నుండి 34,823 ఎకరాలు సేకరించడం జరిగింది . ఇది కాక 18925 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది.రెండు కలిసి తొలి విడతలోనే 53,745 ఎకరాల భూమి ఉంది.ఈ నేపథ్యంలో మళ్లీ 44677 ఎకరాలు అవసరమా అని తులసి రెడ్డి సూటిగా ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదా ? ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ వ్యాపారా?అని తులసి రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 616 కోట్ల రూపాయల ఖర్చుతో శాశ్వత సచివాలయాన్ని, ఢిల్లీలో 900 కోట్ల రూపాయల ఖర్చుతో శాశ్వత పార్లమెంటు భవనాన్ని నిర్మించగా ఆంధ్రప్రదేశ్లో తాత్కాలిక సచివాలయాన్ని రు 1151 కోట్లతో నిర్మించడం జరిగింది . మళ్లీ ఇప్పుడు శాశ్వత సచివాలయం కోసం రు 4689 కోట్లు ఖర్చు చేస్తారట! ఇంత దుబారా అవసరమా అని తులసి రెడ్డి ప్రశ్నించారు. అద్భుతమైన భవనాలకు సైతం చదరపు అడుగుకు 1800 రూపాయలు నుండి 4500 ఖర్చు అవుతుంది.కానీ ఆంధ్రప్రదేశ్లో సచివాలయానికి చదరపు అడుగుకు 8339 రూపాయలు, హైకోర్టుకు 7286 రూపాయలు, అసెంబ్లీకి 10244 రూపాయలుఖర్చు చేయడాన్ని దుబారా అనాలనా లేక అవినీతి అనాల్నా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో అద్భుతమైన సచివాలయాన్ని రెండు సంవత్సరాలలో, ఢిల్లీలో అద్భుతమైన పార్లమెంటు భవనాన్ని మూడు సంవత్సరాలలో పూర్తిచేసి జాతికి అంకితం చేయడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్లో 11 సంవత్సరాల అయినా రాష్ట్ర సచివాలయం పూర్తి కాలేదు . ఇందులో ఆరు సంవత్సరాలు చంద్రబాబు పాలన. కేవలం రాజధాని డిజైన్లు తయారు చేసేందుకు 402 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గర్హ నీయం. రాజధాని విషయంలో అటు వైకాపా పార్టీ, ఇటు తెలుగుదేశం పార్టీ దొందు దొందే అని తులసి రెడ్డి అన్నారు. మూడు ముక్కలాటతో వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేయగా, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ చంద్రబాబు కాలం గడుపుతున్నాడని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటికైనా రాజధాని కోసం అప్పు తేవడం మానుకొని, కేంద్ర ప్రభుత్వం నుండి చట్ట ప్రకారంగా గ్రాంట్ తెప్పించి వీలైనంత త్వరలో రాజధాని అమరావతిని నిర్మించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలోని ఎర్రిపల్లె గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని హరిచంద్ర (46)అనే వ్యక్తి మృతి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది పోలీసుల కథనం మేరకు పులివెందుల పట్టణం అహోబిలా పురానికి చెందిన హరిచంద్ర జెసిబి వాహనాలను బాడుగకు పెట్టుకొని సంసా రాన్ని పోషించుకునేవాడు .అయితే ముత్తుకూరు సమీపంలో జెసిబి వాహనాలు పని చేస్తుండడంతో హరిచంద్ర తన ద్విచక్ర వాహనంలో పని వద్దకు వెళుతుండగా ఎర్రిపల్లె సమీపంలోకి రాగానే గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనా న్ని ఢీకొనడంతో హరిచంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హరిచంద్ర మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. హరిచంద్ర కు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. బుజ్జి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు



## ఏప్రిల్ ఒకటి నుండి అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోనిస్థానిక వై ఎస్ వి ఆర్ ఎం జూనియర్ బాలికల కళాశా లలో ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరంకు ఏప్రిల్ 1 నుంచి అడ్మిషన్స్ ప్రారంభమ గుచున్నవని ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాల లోఎంపీసీ , బైపీసీ , సీఈసీ, హెచ్ ఈ సీ, గ్రూపులు ఉన్నట్లు ఆయన తెలిపారు.



## మంత్రి తోపాటు రామయ్యను దర్శించుకున్న స్టేట్ డైరెక్టర్ వీరభద్రుడు



ప్రజాభూమి, సిద్దవటం: ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు,కడప జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముడి కళ్యాణ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కోదండ రాముని సన్నిధికి ఏతించి శ్రీ సీతారామ లక్ష్మణుల వారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది. వారితోపాటు సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు పాల్గొని కోదండరామున్ని దర్శించుకున్నారు.

## రైతులకు శనగల డబ్బులు వెంటనే జమ చేయాలి

ప్రజాభూమి,పులివెందుల



రైతులకు ఇవ్వాల్సిన శనగల డబ్బులు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, నెలరోజుల నుండి శనగలు కొనుగోలు చేస్తున్నారే తప్ప రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు నెలరోజులవుతున్న ఇంతవరకు ఇవ్వడం లేదని నూర్ భాషా సంఘ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఓతూరు రసూల్, వైకాపా, పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి లు అన్నారు. సోమవారం వారు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల మండల వ్యాప్తంగా రైతులు పండిన శనగలను సుమారు 4వేల క్వింటాళ్ల శనగలను కొనుగోలు చేసి గోదాంలో భద్రపరిచారని, నెల రోజులవుతున్నా ఇప్పటివరకు రైతులకు శనగల డబ్బులు వారి ఖాతాలలో జమ కావడంలేదని వారు అన్నారు. కొనుగోలు చేసే ముందు 15 రోజుల లోపల శనగల డబ్బులు మీ ఖాతాలో పడతాయని చెప్పి ఇంతవరకు నెల అవుతున్న వేకపోవడానికి గల కారణమేమిటిని వారు ప్రశ్నించారు. రైతుల ఖాతాలలో డబ్బులు ఎప్పుడు జమ అవుతాయో అధికారులు కూడా చెప్పడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వమేమో శనగలను కొనుగోలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప రైతులు పడుతున్న తిప్పలను పట్టించుకున్న పాపాన పోలేదని వారు అన్నారు. పంట పండించేందుకు చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని రైతన్న లు ఆవేదన వ్యక్తం చెందుతున్నారని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు ఇవ్వాల్సిన శనగల డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని వారు అన్నారు.

## నవనీత కృష్ణుడి అలంకారంలో ఒంటిమిట్ట రామయ్య

ప్రజాభూమి, ఒంటిమిట్ట: శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం స్వామివారు నవనీత కృష్ణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా సాగింది. మార్గమంతా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం బాలకృష్ణుడు వెన్నదొంగగా ప్రసిద్ధి. యశోదమ్మ ఇంట్లోనే కాక రేపల్లెలోని ప్రతి ఇంటికీ వెళ్లి వెన్నను ఆరగించేవాడని కథలు చెబుతాయి. ఈ బాలకృష్ణుడి లీలలను స్మరింపజేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్‌తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్‌లో భువన శృతి ప్రతిభ

ప్రజాభూమి, సిద్దవటం: చెన్నైలోని వినాయక మిషన్ యూనివర్సిటీ వేదికగా ఈ నెల 26 నుండి 29 వరకు నిర్వహించిన 'అస్మిత ఖేలో ఇండియా' జాతీయ స్థాయి మహిళల కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో కడప నగరంలోని నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థిని పురమా భువన శృతి విశేష ప్రతిభ కనబరిచారు. సిద్ధవటం మండలం భాకరాపేట గ్రామానికి చెందిన శృతి, దేశవ్యాప్తంగా జరిగిన ఈ క్రీడల్లో కడప ఖ్యాతిని చాటుతూ 5వ స్థానంలో నిలిచినట్లు కోచ్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా భువన శృతి మాట్లాడుతూ.. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడమే తన ఏకైక లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. తమ కుమార్తె జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడం పట్ల తల్లిదండ్రులు పురమా శ్రీనివాసులు, పుత్తా రేణుకాదేవి హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యం మరియు గ్రామస్తులు శృతిని అభినందించారు.



## గండి అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమలో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఉప ప్రధాన అర్చకులు రాజాస్వామి, రఘుస్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# గంగిరెడ్డి సేవలు ప్రశంసనీయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కళాకారుల సంక్షేమం కోసం చైతన్య సంస్థ నిర్వాహకులు గంగిరెడ్డి చేసిన సేవలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. సోమవారం కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గంగిరెడ్డి సంతాప సభను నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాకారుల ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ, కళాకారుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులుగా గంగిరెడ్డి కళాకారుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు పూలతోట శివకుమార్, అంజప్ప, జానకి మనోహర్, శ్రీధర్ గౌడ్, మల్లేష్, కృష్ణారెడ్డి, జె బి అంజనేయులు,ఐఐక్యవేదిక ప్రోగ్రాం డైరెక్టర్ దయానంద్, సింగర్ గంగాధర్ రామలక్ష్మి, ఎస్.ఆర్.విజయలక్ష్మ, ధనమ్మ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, మార్చి 31, 2026




## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం

### జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
చట్టవ్యతిరేక జూద కార్యకలాపాలపై కృష్ణాజిల్లా పోలీసుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారని కృష్ణాజిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు తెలిపారు.133 మంది జూదానికి అలవాటు పడిన వారిని కొంతమంది నిర్వాహకులను జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నార న్నారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటంతో బాటు ప్రజల ఆర్థిక, సామాజిక భద్రతను పరిర క్షించేందుకు కృ ష్ణాజి ల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ ను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్, పేకాట, కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక జూద కార్యకలాపాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అన్ని సబ్ డివిజన్‌లు, సర్కిల్‌లు, పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద ప్రాంతాలు, పూర్వ చరిత్ర కలిగిన బెట్టింగ్ నిర్వాహకుల కదలికలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న జూద కేంద్రాలపై నిఘా ఉంచారు.జిల్లావ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, జూదానికి అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు చేపట్టారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 133 మంది జూదానికి అలవాటు పడినవారు కొంతమంది నిర్వాహకులను అదుపులోకి తీసుకొని, వారిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం వారిపై బైండోవర్ చర్యలు తీసుకుని, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తులో ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక లాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించి విడుదల చేశారు.క్రికెట్ బెట్టింగ్, పేకాట, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలు వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. ఈ కార్యకలాపాలు ప్రజలను ఆర్థికంగా దెబ్బతీయడమే కాకుండా నేరాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని,ఇకపై జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చట్టవ్యతిరేక జూద కార్యకలాపాలు నిర్వహించినా, లేదా ప్రోత్సహించినా, వారు ఎంతటి వారైనా సరే ఎటువంటి ఉపేక్ష లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇటువంటి కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 112 కు తెలియజేయాలని కోరారు.కృష్ణా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. త్వరలో గంజాయి, జూదం, బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రత్యేక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## పేదరిక నిర్మూలనలో ప్రజాభాగ్యస్వామ్యం అభినందనీయం : ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



పామర్రు, ప్రజా భూమి ప్రతినిధి :
సమాజంలో పేదరిక నిర్మూలనకు దాతల భాగస్వామ్యం ఆదర్శనీయమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం సాయంత్రం పాలసీతర కేంద్రం సమావే శపు హాలులో పీ-4 "ఆకాంక్ష నుంచి సాధ న" స్వర్ణ ఆంధ్ర - 2047 సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం సమాజంలో పేదల అవసరాలు తీర్చేలా సాగటంతో పాటు అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహిస్తోందన్నారు. గ్రామాల్లో పేద విద్యార్థుల చదువుకు, నిరుపేద ఎస్టీల జీవనోపాధికి పీ-4 మార్గదర్శులు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదా యకం అన్నారు.

పీ-4 ప్రోగ్రామ్ మార్గదర్శులైన పలువురు ను సత్కరించారు. కార్యక్రమంలో నియోజ కవర్గ ప్రత్యేక అధికారి జిల్లా డ్వామా పీడీ శివప్రసాద్ యాదవ్ వెంకటేశ్వరరావు, ఏం సి చైర్మన్ జన్ను సోంబాబు, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఒల్లూరుపల్లి గణేష్, ఎంపీడీఓ కాంద్రు జ్యోతి లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా జడ్పీ సీఈఓ గా డాక్టర్ జై అరుణ నియామకం పట్ల పలువురు అధికారుల హర్షం




పామర్రు, ప్రజా భూమి ప్రతినిధి :
కృష్ణాజిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా డాక్టర్ జె.అరుణ నియామిస్తూ రాష్ట్ర ఉన్నతాధికారులు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు కృష్ణా జిల్లా పంచాయతీ అధికారిగా కొనసాగిన డాక్టర్ అరుణ పదోన్నతిపై జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఈఓ గా కొలువుదీరనున్న అరుణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా ప్రతినిధులు సహ ఉద్యోగుల సమన్వయంతో కృష్ణాజిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తానని తనకు పదోన్నతి లభించడం పట్ల ఆనందంగా ఉందని అవి అన్నారు. ప్రభుత్వ అమలు చేసే పథకాలను క్షేత్రస్థాయిలో అమలు జరిగే విధంగా తన వంతు చేస్తానన్నారు. అరుణకు పదోన్నతి రావడం పట్ల పామర్రు నియోజకవర్గంలోని ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

## వేసవిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక

### మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి:
గత ఐదు సంవత్సరాలలో ప్రజలు మౌలిక వసతులు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని రాష్ట్ర గను లు భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో నగ రంలో చివర ప్రాంతాలకు నీరు అందించేందుకు ప్రత్యేకమైన రెండు వాటర్ ట్యాంకర్లను నగరపాలక సంస్థ నుండి నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన రెండు నీటి సరఫరా వాహనాలను ఆయన నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. గత ఐదు సంవత్సరాలు నిర్లక్ష్యాన్ని గురైన మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం నేడు ప్రత్యేక అధికారి కలెక్టర్ ద్వారా ప్రజల సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## సత్యమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి : దేవినేని ఉమా

ప్రజాభూమి నందిగామ:
ఎన్‌టీఆర్ జిల్లా నందిగామ మండలం అంబారుపేటలో జరుగుతున్న శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం జాతర మహోత్సవాలు భక్తుల సందడితో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం నాడు ఆలయానికి విచ్చేసిన ఉమాకు ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని దేవినేని ఉమా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, సత్యమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. జాతర మహోత్సవాల్లో భాగంగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు పూజా కార్యక్రమాలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణాజిల్లా డిఇఓ యు వి సుబ్బారావు సోమవారం పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.సోమవారం నిర్వహించిన పదవ తరగతి సోషల్ స్టడీస్ పరీక్ష సందర్భంగా కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. మచిలీపట్నం మండలం లోని సెయింట్ జాన్స్ హై స్కూల్, సిపిఎంహై స్కూల్, భాష్యం హై స్కూల్, బాలాజీ విద్యాలయం, నగరపాలక సంస్థ హై స్కూల్ దేశాయిపేట, నారాయణ హై స్కూల్ వంటి రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.అదేవిధంగా, భాష్యం హై స్కూల్, బాలాజీ హై స్కూల్ మరియు నారాయణ హై స్కూల్ లో నిర్వహిస్తున్న మూడు ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలను కూడా సందర్శించారు.మొత్తం 9 పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం, పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, సంబంధిత అధికారులకు అవస రమైన సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయని తెలిపారు.

## నగరంలోని 4 దేవస్థానాలకు హుండీ లెక్కింపు

### ఆలయ ఈవో కొండవీటి మురళీకృష్ణ



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
నగరంలో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం గ్రూప్ దేవస్థానములకు సోమ వారం హుండీ లెక్కింపు జరిగింది. 1)శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవ స్థానం, బందరు కోట - 13, 451/- రూపాయలు2)శ్రీ ఏకాంబరే శ్వర స్వామి వారి దేవస్థానం, బందరుకోట-19,165/-రూపాయలు 3)శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, సర్కిల్ పేట- 39,611/-రూపాయలు4)శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం, జగన్నాథ పురం 46,991/-రూపాయలు వచ్చాయని ఆలయ ఈవో కొండవీటి మురళీకృష్ణ తెలిపారు. సదరు 4 దేవస్థానములకు హుండీ లెక్కింపు నకు దేవస్థానముల ధర్మకర్తల మండలి వారు శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సమ్మెట ఆంజనేయ స్వామి పర్యవేక్షించారు.

## కూటమి ప్రభుత్వానికి, మండలి బుద్ధ ప్రసాద్ కి ధన్యవాదాలు



అవనిగడ్డ/కోడూరు ప్రజాభూమి ప్రతినిధి
54 సంవత్సరాల నుండి పడుతున్న కష్టాలు ఈరోజుతో తీరాయికోడూరులో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా తారు రోడ్డు నిర్మాణం పూర్తి కాలనీవాసుల్లో ఆనందంఉపాధి నిధులు రూ.22లక్షలతో ఎస్సీ కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణ పనులను కొన్ని రోజుల క్రితం ప్రారంభించి త్వరగా పూర్తిచేయించిన మన ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులుకోడూరు: ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ముందడుగు రోడ్డు వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.22 లక్షలతో పల్లె పండుగ కార్యక్రమం కింద 400 మీటర్ల తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ఈ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించిన అతి తక్కువ రోజుల్లోనే తారు రోడ్డును పూర్తి చేసినందుకు గాను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలియజేసారు. 54 సంవత్సరాల నుండి ఈ రోడ్డు చిన్న డొంకగా ఉండి వాన వస్తే బురద నీళ్లతో గుంటలుగా ఉండి అనేకసార్లు ప్రమాదాల గురై చాలామంది పడిపోవడం దెబ్బలు తగడం కూడా జరిగిందని,పంచాయతీలో చిన్న చిన్న పనులు చేస్తూ గుంటలు పూడ్చేవారని ఎన్నో సంవత్సరాలు తర్వాత పూర్తిగా తారు రోడ్డు వేసి మమ్మల్ని ఆనందంప చేసినందుకు మన శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారికి ఈ ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీ వారందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసైనికులు,తెలుగుదేశం నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా షేక్ కరీముల్లా ఘన విజయం

### -తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీ చేసి మెజారిటీతో గెలుపు
### –న్యాయవాదుల ఆశీస్సులతో ఘన విజయం

ప్రజా భూమి నందిగామ :



నందిగామ పట్టణంలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి షేక్ కరీముల్లా (ఎల్‌కే) ఘనవిజయం సాధించా రు. ఈ ఎన్నికల్లో ఆయనకు న్యాయవాదుల నుంచి విశేషమైన మద్దతు లభించింది. ప్రత్యర్థి అభ్యర్థిపై స్పష్టమైన మెజారిటీతో గెలుపొందిన కరీముల్లా అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. ఆయన అనుచరులు, సహచర న్యాయవాదులు అభినందనలు తెలియజేస్తూ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా షేక్ కరీముల్లా గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శతంగిరాల సౌమ్య గారికి ప్రతి న్యాయవాదికి కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, పారదర్శక పరిపాలన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచే దిశగా పనిచేస్తానన్నారు.ఈ విజయంతో నందిగామలో తెలుగుదేశం పార్టీకి చెందిన న్యాయవాదుల శక్తి మరింత బలపడినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

## జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించిన కృష్ణాజిల్లా పోలీసులు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
బెట్టింగ్, జూదం, సామాజిక రుగ్మతలు రూపుమాపడం, గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై హెల్ప్ లైన్ బ్రహ్మాస్త్రం. ఆదేశాల మీరితే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. గడిచిన ఆరు నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా జూద కార్యకలాపాలపై, గంజాయి పై విస్తృత దాడులు నిర్వహించారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలిం చేందుకు కృష్ణాజిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించారు.

ప్రజల నుంచి వేగంగా సమాచారం సేకరించి తక్షణ స్పందన ఇవ్వడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు.జిల్లాలో జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్, పేకాట, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలు, అలాగే గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం వంటి నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాలు అరికట్టడం, ఈవ్ టీజింగ్ రూపుమాపడం, అశ్లీల నృత్యాలు అరికట్టే దిశగా తీసుకున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ తరపున 9440904702 నెంబర్ తో హెల్ప్ లైన్ ను ఈరోజు అధికారికంగా జిల్లా ఎస్పీ వి. విద్యాసా గర్ నాయుడు ఇతర పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ నేపథ్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలలో నేరుగా లేదా పరోక్షంగా పాల్గొనే వ్యక్తులు, నిర్వాహకులు, ప్రోత్సాహ కులు ఎవరైనా గుర్తించబడితే వారిపై చట్ట ప్రకా రం కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద కూడా కేసులు నమోదు చేయబడతాయని క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో జరుగుతున్న అక్రమ డబ్బు లావాదేవీలు, పేకాట శిబిరాలు నిర్వహించడం, కోడిపందాలు నిర్వహించడం, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించేందుకు పటిష్ట ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంగా అనగా సెప్టెంబర్ 2025 నుం డి ఫిబ్రవరి 2026 వరకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, కోడిపందాల దాడులు, రాబడిన విశ్వసనీ య సమాచారం నిర్మానుష్య ప్రదేశాల లో డ్రోన్ కెమెరాల సహాయంతో మేరకు మెరుపు దాడులు చేసి ఎక్కడికక్కడ కేసు నమోదు చేయడమే కాక ఇకపై ఎలాంటి జూద కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సెప్టెంబర్. 2025 - ఫిబ్రవరి 2026 వరకు పేకాట కోడిపందాల స్థావరాలపై చేసిన దాడులకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఈ దాడులు జిల్లా వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని ఎవరైనా



పోలీసు వారి ఆదేశాలను ఉల్లంఘించి జూద కార్యకలాపాలు నిర్వహిం చిన, ప్రోత్సహించిన, సహకరించిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, నిల్వ, విక్రయం వంటి చర్యలపై జీరో టాలరెన్స్ విధానంతో పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇలాంటి నేరాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా పట్టుబడిన కేసుల పూర్వపరాలు తెలిపారు.

ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న అనుమానాస్పద కార్యకలా పాలపై వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని కోరారు. సమా చారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయ గలమని ఎస్పీ అన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ విధమైన చర్యలను సహించబోమని, చట్టాన్ని అతిక్ర మించే ప్రతి ఒక్కరిపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లాలో జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన జూదం, పేకాట, కోడిపందాలు, క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్, బాల్యవివాహాలు, ఈవ్ టీజింగ్, గంజాయి వంటి వాటికి సంబంధించిన సమాచారాన్ని నూతనంగా ప్రారంభించిన ఈ హెల్ప్ లైన్ ద్వారా తెలియజేయాలన్నారు. ఇతర సమస్యల గురించి 112 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయన్నారు. సమా జంలో శాంతిభద్ర తల పరిరక్షణకు ప్రజా రక్షణా ర్థం ఏర్పాటు చేయబడిన ఈ హెల్ప్ లైన్ నెంబర్ ను ఎవరైనా ఆకతాయిలు సరదాగా ఫోన్ చేయ డం, పోలీసు వారి సమయాన్ని వృధా చేయడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి ఒక్కరు విలువైన సమాచారం అందించ డానికి ఉపయోగించాలని ఎస్పీ తెలిపారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# పశు సంపద రక్షణతోనే రైతుకు ఆర్థిక పుష్టి

- మంత్రి కందుల దుర్గేష్
- మల్లేశ్వరంలో ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- మల్లేశ్వరం గ్రామ అభివృద్ధికి రూ. 1.96 కోట్లు కేటాయించామని ప్రకటన
- 60 ఏళ్లుగా బాగుపడని పుంత రోడ్లను ఏడాదిన్నరలోనే పూర్తి చేసి చూపించాం

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

రైతన్న ఆరుగాలం శ్రమించి సాగు చేసే వ్యవసాయానికి వెన్నెముక వంటి పశు సంపదను ప్రతి రైతు ప్రాణప్రదంగా కాపాడుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పశువులు పాలు ఇవ్వడం లేదని తక్కువ ధరకు అమ్ముకోవద్దని, వాటికి సరైన వైద్యం, పోషణ అందించి ఫెర్టిలిటీ (సంతానోత్పత్తి) పెంచుకోవడం ద్వారా లాభాలు పొందవచ్చని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం సబ్సిడీపై రూ. 1100 విలువైన కాన్సంట్రేటెడ్ ఫీడ్‌ను కేవలం రూ. 550లకే అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గానికి ప్రత్యేకంగా 60 మినీ గోకులాలను మంజూరు చేయించామని వివరించారు. ఈ సందర్భంగా శిబిరంలో పశువులకు ఉపయోగపడే మందులు, వ్యాక్సిన్ లను సంబంధిత రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో ధాన్యం బకాయిల కోసం రైతులు నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే, కొన్ని సందర్భాల్లో 6 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందని మంత్రి దుర్గేష్ గర్వంగా ప్రకటించారు. 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ. 20,000 పెట్టుబడి సాయాన్ని కులమతాలకు అతీతంగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో





మల్లేశ్వరం గ్రామ అభివృద్ధికి రూ. 1 కోటి 96 లక్షల 87 వేలు కేటాయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. స్థానికంగా వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని రైతులు ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన మంత్రి దుర్గేష్ అగ్రికల్చర్ మినిస్టర్‌తో మాట్లాడి శాశ్వత ప్రాతిపదికన డాక్టర్‌ను నియమిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను సరళమైన తెలుగులో కరపత్రాల రూపంలో రైతులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం కులమతాలకు అతీతంగా 'అన్నదాత సుఖీభవ' కింద సాయం అందిస్తోందని స్పష్టం చేశారు. పశువుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో 197 మంది రైతులు ఈ పాలసీ కింద రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. మల్లేశ్వరం గ్రామానికి సంబంధించి 4 గోకులం షెడ్ల కోసం రూ. 8 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. తుఫానులు లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మనతో పాటు పశు సంపదను కూడా ప్రాధాన్యత క్రమంలో కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ పి రతి దేవి, పాలకవర్గ సభ్యులు, పశువైద్య నిపుణులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి స్వర్ణయుగం

- మంత్రి కందుల దుర్గేష్
- నడిపల్లికోట పాఠశాల అభివృద్ధికి, అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 24 లక్షలతో మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన
- 21 నెలల్లో రూ. 3.25 కోట్లతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడి
- ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దుతామని హామీ

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాలల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం పెరవలి మండలం నడిపల్లికోట గ్రామంలోని నెం:2 పాఠశాలలో సమగ్ర శిక్ష నిధులు రూ. 23.95 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 'అమ్మఒడి' పేరుతో మోసం చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. బ్యాగులు, పుస్తకాలు, షూస్, యూనిఫాం అంది. విద్యార్థుల ఆరోగ్యమే పరమావధిగా 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' ద్వారా నాణ్యమైన సన్నబియ్యం, కోడిగుడ్డు, చిక్కీలతో కూడిన మెనూను అందిస్తున్నట్లు చెప్పారు. బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయడంతో పాటు, 'బాలికా రక్ష' పథకం కింద శానిటరీ ప్యాడ్స్ అందిస్తూ వారికి పూర్తి భద్రత కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, చదువుతో పాటు వృత్తి శిక్షణా నైపుణ్యాలు కల్పించి భవిష్యత్తులో వారికి ఉద్యోగ భద్రత కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం



దన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**నడిపల్లికోట గ్రామ సమగ్ర అభివృద్ధి – నిధుల వివరాలు**

గత 21 నెలల కాలంలో నడిపల్లికోట గ్రామానికి మొత్తం రూ. 3.25 కోట్లు కేటాయించామని మంత్రి దుర్గేష్ వివరించారు. పల్లెపండుగ-1 ద్వారా బీసీ కాలనీ, హరిజన వాడల్లో రూ. 49 లక్షలతో సీసీ రోడ్లు, పల్లెపండుగ-2 ద్వారా రూ. 49.20 లక్షలతో గ్రామీణ రహదారులు నిర్మించామన్నారు. పంచాయతీ నిధులతో మరో రూ. 11 లక్షల పనులు చేపట్టామని తెలిపారు. ఏషియన్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ. 25 లక్షల నిధులతో పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధి చేసిన గోదావరి నీటిని అందిస్తామన్నారు. నాబార్డు ద్వారా రూ. 1.50 కోట్లు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా రూ. 25 లక్షలు, పశు సంరక్షణ కోసం రూ. 4 లక్షలతో 2 గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. సీఎం సహాయనిధి క్రింద గ్రామంలోని బాధితులకు రూ. 4.17 లక్షల ఆర్థిక సాయం అందించామని పేర్కొన్నారు. తాము అధికారం లోకి వచ్చాక రూ. 30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్లు నిర్మిస్తున్నామని, నిడదవోలు నియోజకవర్గాన్ని విద్యా, రహదారులు, మహిళా పురోగతిలో నంబర్ 1గా నిలుపుతానని ధీమా వ్యక్తం చేశారు. "నేను ఎమ్మెల్యే కంటే ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందడానికే ఇష్టపడతాను" అని మంత్రి దుర్గేష్ భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి సర్పంచ్‌కు ఘనంగా సన్మానం జరిపిన గ్రామ ప్రజలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ను(దేవి ) నందు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం జరిపి సర్పంచ్ గ్రామనికి చేసిన సేవలను కీర్తించి సమాజ సేవే తన సేవగా భావించారని అన్నారు. ఈ కార్యాక్రమం లో రేలంగి ముకుందరావు, కంచర్ల బాబులు ,దంపతులు,కరాటం నాని (సురేష్),సాపిరెడ్డి తాతజీ,గుర్రం ధర్మరాజు, కరాటం దొరబాబు, కరాటం సూర్య భాస్కరరావు,కొలిశెట్టి ప్రకాష్,కె. మనోహర్, కరాటం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీను, కె.గణపతి, అల్లాడి సత్తిబాబు,కరాటం స్వామి నాయుడు,వై.బాబులు,అబ్బిరెడ్డి రాముడు తదితరుల ఆద్వర్యంలో గ్రామ ప్రజలు సన్మానం జరిపారు.

# మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి సుభాష్.
- రూ. 1.46 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- సచివాలయాలు, సిమెంట్ రోడ్లు ప్రారంభం
- మెరుగైన పాలన కోసమే గ్రామ సచివాలయాలు

ప్రజాభూమి ప్రతినిధి–కె.గంగవరం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలంలో రూ. 1 కోటి 46 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కె గంగవరం మండలం కోట గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, దంగేరు గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, అదే గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను మంత్రి సుభాష్





ప్రారంభించారు. అలాగే శివల గ్రామంలో రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 9 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నియోజవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్, ఎంపీడీవో ఎం శ్రీనివాస్, ఏఈ యేసు రత్నం, టిడిపి మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, డిసి అధ్యక్షులు నిడదవోలు సుబ్రమణ్యం, పప్పుల మసేను వెంకన్న, సిర్రా రాజకుమార్, రవ్వా భూషణం, కాటే సుబ్రమణ్యం, ఎంపీపీ పంపన నాగమణి,ఖండవల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి మురార్జీ, గాలి మకర జ్యోతి వెంకటేశ్వర్లు, మల్లిడి వెంకటరావు, ముంగి రమేష్ బాబు, గంద్రోజు శేషాద్రి, దంగేటి నాగేశ్వరరావు, చంద్రు వీర్రాజు చౌదరి, జగతా వెంకటరమణ, మేడిశెట్టి బాబి, చొల్లంగి వెదురులయ్య, కంచుమర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగుస్తున్న కోట గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్, వార్డు సభ్యులను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సత్కరించారు. అదే గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వంతెన మంత్రి సుభాష్ పరిశీలించారు.

# 2047కు పేదరికం లేని సమాజం నిర్మించడమే ధ్యేయం

- ప్రతీ కుటుంబం ఎదగాలి, ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలి అనేదే పీ4 లక్ష్యం.
- కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన పీ4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

2047 వ సంవత్సరానికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తవుతున్న సమయానికి పేదరికం లేని సమాజం నిర్మించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన పీ4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ధనికులు, పేదల అభివృద్ధికి కృషి చేయాలనేదే పీ4 లక్ష్యం అన్నారు. ప్రతి కుటుంబం ఎదగాలి, ప్రతి యువకుడికి అవకాశాలు రావాలి, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనేదే స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ఉద్దేశమన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారు మార్గదర్శులుగా, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు బంగారు కుటుంబాలుగా ఈ కార్యక్రమంలో ఉంటాయన్నారు. పీ4 అంటే ఆర్థిక సాయం మాత్రమే కాదని ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవచ్చని,ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చని, లేదా నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగ కల్పన చేయవచ్చని లేదా మరో రూపంలో సాయం అందించవచ్చన్నారు. గత ఒక సంవత్సరం కాలంలో కొత్తపేట నియోజకవర్గంలో పి4 కార్యక్రమం ద్వారా 8,629 బంగారు కుటుంబాలు నమోదు అయ్యాయన్నారు. ఇప్పటికే 1,995 కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకున్నారన్నారు. మార్గదర్శకులు అందర్నీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. ఇప్పటివరకు మొత్తం 372 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి సమాజ సేవలో భాగస్వాములు అయ్యారని కొనియాడారు. మరింత పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్రేయపురం మండలానికి చెందిన ఇద్దరు పీ4 మార్గదర్శకులు అల్లం వరప్రసాద్, కుసుంపూడి రామరాజులను సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా వానపల్లికి చెందిన డివిఆర్ స్కూల్ అధినేత, డి.వెంకటేశ్వరరావు, తాజా ఉద్యోగ క్యాలెండర్ నేపథ్యంలో పలువురు నిరుద్యోగులకు కోచింగ్ కోసం సహాయం అందించనున్నట్లు ప్రకటించారు. అలాగే కట్టుంగ గ్రామానికి చెందిన కరుటూరి నాగేంద్ర గ్రామానికి చెందిన మాక బేబీ కి రూ.5 వేలు, అంకంపాలెం గ్రామానికి చెందిన కుడప కృష్ణయ్య గ్రామానికి చెందిన మట్టా దానయ్య కి రూ. 5వేలు, వెలిచేరు గ్రామానికి చెందిన రాగిరెడ్డి సత్యనారాయణ అదే గ్రామానికి చెందిన సాలిశెట్టి కృష్ణవేణి రూ. 5వేలు, గూడెయ్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు వాడపాలెంకు చెందిన ఆదిలక్ష్మి (ఒంటరి మహిళ) కి నెలకు రూ. 2,000/చొప్పున సహాయం అందించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మార్గదర్శులను ప్రశంసించారు. అనంతరం పీ4 వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న లైవ్ కార్యక్రమాన్ని అందరితో కలసి వీక్షించారు.

# నరకప్రాయంగా తుని మెయిన్ రోడ్డు

మురుగునీటిలోనే ప్రజల ప్రయాణం, పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి–తుని



తుని పట్టణంలోని ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకూ అగమ్యగోచరంగా మారుతోంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమై, మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. దీనికి తోడు ఎక్కడికక్కడే పేరుకుపోయిన చెత్తాచెదారంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ కాలువలు సరిగ్గా పూడిక తీయకపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి ప్రవహించి చెరువును తలపిస్తోంది. దీనివల్ల పాదచారులు కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. నిల్వ ఉన్న నీరు మరియు కుళ్ళిన చెత్త కుప్పల వల్ల ఆ ప్రాంతమంతా తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. ఈ పరిసరాల్లో దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ రోడ్డులో గుంతలు పడటం, ఆ గుంతల్లో మురుగునీరు నిలవడంతో వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ కాలువలకు పూడిక తీయించాలని, పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తుని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దేవుళ్ళు ఊరేగింపుకు రథం సిద్ధం

దాతృత్వం చాటుకున్న బేకరీ చిన్న



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

వివిధ ఉత్సవాల సమయం లో దేవాలయాలులో దేవుని ఊరేగించుకునేందుకు వీలుగా సుమారు 60 వేల రూపాయల ను వెచ్చించి స్థానిక నందిని బ్యాకరీ యజమాని లకంసాని వరప్రసాద్ చౌదరి దంపతులు తయారు చేయించిన ప్లాట్ ఫారం రథంను సోమవారం ఆలయానికి అప్పగించారు. స్వామి అయ్యప్ప యాత్రలే కాకుండా, ధర్మ శాస్తా అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేయటం, అయ్యప్ప భక్త బృందాల పూజలు చేపట్టడం చేసే లకంసాని ప్రసాద్ (చిన్నా) ఈ రథాన్ని తయారు చేయించి, దైవ కార్యక్రమాల్లో దేవుళ్ళ ను ఊరేగించే కార్యక్రమాలకు వినియోగించాలని పెద్దలు సింహాద్రి జనార్ధనరావుకు అప్ప గించారు. ప్రస్తుతం ఈ వాహనాన్ని బాబా ఆలయం లో ఉంచారు. ఎటువంటి దైవ కార్యక్రమాలకైనా వినియోగించాలన్నది తన ఆలోచన అని వరప్రసాద్ వెల్లడించారు. ఈ సంధర్బం గా గ్రామస్థులు, అయ్యప్ప పీఠం భక్తులు నామన పరమేశ్వర రావు, ఉడతా వీరేంద్ర, గోకవరపు మాణిక్యం, వెల్డింగ్ షాప్ చంద్రం, అప్పన శ్రీకాంత్, కంకిపాటి సాయి, చంద్ర ధర గుప్తా, కేదార్, సొలస గాంధీ, కుమార్, గోకవరపు రవి, కంకిపాటి సాయి, కునపరెడ్డి శ్రీను, తదితరులు పాల్గొనగా, అర్చకులు పరస రత్నజి పూజలు చేసి రథాన్ని ఆలయం లో పెట్టించారు.

# తూ తూ మంత్రంగా గ్రావెల్ రోడ్డు పనులు

- పోసింది కొంత బిల్లు కొండంత..
- అధికారుల పర్యవేక్షణ శూన్యం..
- గుత్తేదారు చెప్పిందే మాట చేసిందే పని..



ప్రజాభూమి ప్రతినిధి– కూనవరం

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అలాగే 16 పంచాయతీలో ఎక్కడ మట్టి రోడ్లు నిర్మాణం జరగాలన్న రోడ్లకు విరు వైపులా మురికిని కాలువలు తవ్వాలన్న పక్క మండలాల కాంట్రాక్టర్లు మన మండలంలో ఉన్న మరో ఇద్దరు కాంట్రాక్టులు కలసి కుమ్మక్కయి అభివృద్ధి పనులను అధ్వానం చేస్తున్నారు అధికారుల పర్యవేక్షణ శూన్యంగా ఉంటుంది గ్రావెల్ రోడ్లు నిర్మాణంలో తూతూ మంత్రంగా రోడ్లు నిర్మాణం ఉదాహరణకు ఒక వీధిలో సుమారు 20 ట్రాక్టర్ల గ్రావెల్ పొయ్యవలసి వస్తే అక్కడ మాత్రం పది ట్రిప్పులతో సరిపెట్టి బిల్లు మాత్రం 20 ట్రిప్పులకు రాసుకున్నట్టు సమాచారం అలాగే మండలం మొత్తం కూడా ఇలాగే జరిగినట్టు సమాచారం ఒక్క మేజర్ పంచాయతీకి సుమారు 1500 ట్రాక్టర్లు గ్రావెల్ తోలినట్టు సమాచారం అయితే ఒక ట్రాక్టర్ 300 రూపాయలు ఇచ్చినట్టు సమాచారం అయినా ఇంకా కొన్ని వీధులు గ్రావెల్ పోయకుండా దర్శనమిస్తున్నాయి వాటికి కూడా పోసినట్టు లెక్కలు వేసి ఉంటారు, ఇలా అయితే మండలం మొత్తం ఎంత మొత్తంలో ఎన్ని ట్రాక్టర్లు తోలి ఉంటారు ఎంత మొత్తంలో ప్రభుత్వ సొమ్ము వృధా అయినట్టు సంబంధిత అధికారులు పనుల నాణ్యత పై పర్యవేక్షించాలని సరిగ్గా వేయని గ్రావెల్ రోడ్లు బిల్లులను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మద్యం, జంక్ ఫుడ్స్ ప్రమాదం

– తాళ్లపూడి మానవతా శాఖ అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



తాళ్లపూడి మండలం అన్నదేవరపేట లో జరిగిన మానవతా తాళ్లపూడి శాఖ నెలవారి సమా వేశం రోటీన్ కి భిన్నంగా జరిగింది. మానవతా సమావేశం లో ఆరోగ్యం పై జాగ్రత్తలు గురించి మాట్లాడారు. మద్యం వల్ల కుటుంబ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యం సర్వనాశనం అవుతున్నాయని, మనిషి అనారోగ్యానికి వాడవలసిన మందుల దుర్వినియోగంతో కిడ్నీలు పాడవడం, జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ వల్ల సమాజంలో వ్యాధులు అధికం కావడం, ఈ మూడు రకాల మందులను అదుపు చేయగలిగితే మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది అనే భావనను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్దన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య మాస్టారు, ట్రెజరర్ హనుమంతరావు మాస్టారు, గ్రామ పెద్దలు మరియు మానవతా సభ్యులు అల్లూరి విక్రమాదిత్య, ముఖ్యఅతిథిగా ముళ్ళ పూడి శ్రీ రామ చంద్ర మూర్తి చేపూరి బంగారం గారు వెలుగుబంటి బాలకృష్ణ గారు ఇతర మాన వతా సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రస్తు తం ఆయన సంస్థ కు అందజేసిన ఫ్రీజర్ బాక్స్ కాక వచ్చే సంవత్సరం కూడా మరోక ఫ్రీజర్ బాక్స్ అందజేయబోతున్నట్టు ప్రకటించారు.

ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 31, మార్చి 2026

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించిన మంత్రి సుభాష్

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సుభాష్.
### మధ్యాహ్న భోజన పథకం అమలుపై మంత్రి ఆకస్మిక పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి–కె.గంగవరం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలం కోట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది? రుచికరంగా ఉందా? సరిపడినంత పెడుతున్నారా ?అంటూ పలు విధాలుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. కూరల్లో కారం తక్కువగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమలో ఏపీడబ్ల్యూజేఎఫ్ తొలి మహాసభ
### కొత్త కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తొలి మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.జిల్లా అధ్యక్షుడిగా మట్టపర్తి శ్రీనివాస్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా పెయ్యల వెంకటేశ్వరరావు, మట్టపర్తి రవీంద్రనాథ్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వాకాడ బాబులు, కోశాధికారిగా కదలి సూరిబాబు బాధ్యతలు చేపట్టారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆకుల సురేష్, సహాయ కార్యదర్శులుగా తాటికాయల ధనరాజు, బొక్క రాజు ఎంపికయ్యారు.ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బడుగు వెంకటేశ్వరరావు, నామాడి ఫణిశేఖర్, పేపకాయల రాజు, సత్యాల కిరణ్, కొండేపూడి బుల్లిరాజు, కారుపల్లి శ్రీనివాస్, యంద్ర శ్రీనివాస్, దేవానందం, బొక్క తమ్మరాజు తదితరులు ఎన్నికయ్యారు.అదేవిధంగా ఏపీబీజేఏ సంఘానికి సంబంధించిన కొత్త కార్యవర్గం కూడా ఏర్పడింది. అధ్యక్షుడిగా కదలి రాజు, ఉపాధ్యక్షుడిగా దొడ్ల మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా పరమట భీమ మహేష్, కోశాధికారిగా విజయ్ నియమితులయ్యారు. సహాయ కార్యదర్శిగా అద్దంకి భాస్కర్ ఎంపిక కాగా, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మోత వెంకటేశ్వరరావు, కొండేపూడి గణపతి, మొహమ్మద్ అతా హుస్సేన్ (అబ్బాస్), విత్తనాల చిట్టిబాబు, ఎం. విజయ్, దంగేటి వెంకటేశ్వరరావు, నల్లి జగదీష్, మట్టపర్తి రాజు తదితరులు బాధ్యతలు స్వీకరించారు.ఈ మహాసభలో పలువురు జర్నలిస్టులు పాల్గొని, సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు రద్దు అసత్యం.
### –మండల పాస్టర్స్ ఫెలోషిప్.

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.



ఎస్సీ, ఎస్టీలు క్రైస్తవ మత ప్రార్థనకు వెళితే తమ రిజర్వేషన్లు కోల్పోతారనే ప్రచారంలో వాస్తవం లేదని మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పలివెల దావీదు అన్నారు. బుట్టాయిగూడెం లో సోమవారం దావీదు అధ్యక్షుతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ అనేక మంది మతోన్మాదులు ఎస్సీ ఎస్టీలు క్రైస్తవ మతప్రార్థనకు వెళ్ళితే వారికి ఉన్న రిజర్వేషన్లు తీసివేపిస్తామని, ఆ కులము నుండి వెలివేపిస్తామని ప్రజలలో భయానక పరిస్థితి కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇది అసత్యం అని, కులానికి, మతానికి సంబంధం లేదని ఈ విషయంలో ప్రజలు భయపడవద్దని అన్నారు. ప్రభుత్వం దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో మత విద్వేషాలు కలిగించి, ప్రార్థనలకు వెళుచున్న వారిని హింసిస్తున్నారని, వారికి రక్షణ కలిగించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు మడి జోసపు, కనిపే జార్జిముల్లర్ గౌరవ అధ్యక్షుడు డా.టి.పాల్, కార్యధర్శి కె.దానియేలు, ఉపాధ్యక్షుడు గొడ్డు యోసేపు, ఉపకార్యధర్శి పులపాకుల కుమార్ పాల్, యేసుపాదం, యడ్లపల్లి దానియేలు, సాల్మాన్ రాజు, కూరం ఏలియా, కె యస్ రాజు, సరియం రాంబాబు. సరియం ఇస్సాకు, బషీర్ పాల్, గుండి ఫిలిప్ హాజరయ్యారని పేర్కొన్నారు. పాస్టర్స్ కు మద్దతుగా న్యూడెమోక్రసి పార్టీకి చెందిన తగరం బాబూరావు, రాఘవ వినోద్ సమావేశానికి హాజరై మద్దతు పలికారని చెప్పారు. మండలం నలుమూలల నుండి పాస్టర్స్ పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు.

## ఆకతాయిలుమీద చర్యలు తీసుకుంటాం : శేఖర్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



అమలాపురం నియోజకవర్గంలో సవర్పపాలెం గ్రామంలో కేతావారిదిబ్బ లో 20 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు వీరి మీద ద్వేషంతో ఆకతాయిలు భూత వైద్యం పేరు తో పద్మం వేసి ముగ్గులు వేసి నిమ్మకాయలు,దిష్టిబొమ్మ ఎండుమిర్చి పసుపు కుంకుమ పద్మంలో చేసి సిమెంట్ రోడ్డు మజ్జిగా సెంటరు గ్రామంలో వెళ్ళేచోటులో ఉన్న కేతవారి దిబ్బ ప్రజలు భయాందోళనలో రెండు రోజుల పాటు కంటిమీదకునుకులేకుండా ప్రజలు బెంబేలు ఎత్తుపోయిన తరుణంలో సత్తి బాపూజీ మరియు గ్రామస్తులు అమలాపురం రూరల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు కి తెలియజేయగా వెంటనే కేతా వారి దిబ్బ వచ్చి సవరపాలెం పంచాయతీ సెక్రెటరీ సూరిబాబు,విఆర్ఓ రాజేష్, సచివాలయ మహిళా పోలీస్ భాగ్యలక్ష్మిసహాయం తో ఈ ముగ్గులను బొమ్మ ఎండుమిర్చి పసుపు సచివాలయం అధికారులు ముగ్గులను తొలగించారు. అమలాపురం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు ఆకతాయినలను త్వరలో దర్యాప్తు చేసి చర్య తీసుకుంటామని రాత్రి సమయంలో మా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తారని ప్రజలకు భరోసా ఇచ్చారు,

## పేద విద్యార్థినులకు అండగా మలబార్ గోల్డ్, డైమండ్స్

### 50 మందికి స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం




ప్రముఖ ఆభరణాల సంస్థ 'మలబార్ గోల్డ్, డైమండ్స్' తమ సామాజిక బాధ్యత (సి యస్ ఆర్)లో భాగంగా విద్యార్థినుల ఉన్నత చదువులకు అండగా నిలుస్తోంది. సోమవారం అమలాపురంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణ పరిధిలోని నాలుగు ప్రభుత్వ కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థినులకు రూ. 4.10 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లను అందజేశారు.అమలాపురం శాఖ మలబార్ షోరూమ్ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థినుల మెరిట్ మరియు వారి ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని 45 మందికి రూ. 8,000 చొప్పున, మరో ఐదుగురికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.ముఖ్య అతిథులాగా కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రశేఖర్ బాబు, అమలాపురం శాఖ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోరీ హెడ్ అభిన్ పి పి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు స్కాలర్‌షిప్ పత్రాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అంతటా 2,800 మంది విద్యార్థులకు రూ. 2.52 కోట్ల స్కాలర్‌షిప్‌లను అందించడమే లక్ష్యంగా మలబార్ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోంది. రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 33,000 మంది విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు అందించేందుకు రూ. 114 కోట్లు కేటాయించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.మహిళా సాధికారత, విద్యే ప్రధాన ధ్యేయంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మార్గదర్శక త్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని షోరూమ్ ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మంత్రి సుభాష్ సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

### ఆహ్వానించి టిడిపి కండువా వేసిన మంత్రి సుభాష్

రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం దంగేరు శివారు చిట్టూరివారిపాలెం గ్రామంలో వైసీపీకి చెందిన పలువురు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామ నాయకులు కొప్పిశెట్టి సతీష్ కుమార్, చిట్టూరి సుబ్రహ్మణ్యం, గెద్దాడ శ్రీరామ్, చిట్టూరి నాగరాజు, చిట్టూరి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు.రాబోయే రోజుల్లో రామచంద్రపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1160 గృహాలకు రూ.12.28 కోట్లు మంజూరు

### నూజివీడులో గృహ ప్రవేశం – లబ్ధిదారులకు భరోసా

ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

జిల్లాలో 1160 గృహాలకు రూ.12.28 కోట్లు మంజూరయ్యాయని సబ్ కలెక్టర్ వినూత్న తెలిపారు. సోమవారం నూజివీడు పట్టణంలోని టిడ్కో లేఅవుట్ కాలనీలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన గృహానికి గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇల్లు కుటుంబ భద్రతకు బలమైన పునాదిగా నిలవాలని ఆకాంక్షించారు.పెండింగ్ బిల్లులు త్వరలోనే విడుదల చేస్తామని, కేంద్ర నిధులు ఏప్రిల్‌లో అందుతాయని స్పష్టం చేశారు. జిల్లాలో పూర్తయిన గృహాల్లో నూజివీడు నియోజకవర్గంలో 192, పట్టణంలో 93 గృహాలు ఉన్నట్లు వెల్లడించారు.20 నెలల్లో గృహ నిర్మాణం పూర్తి – మంత్రి వర్గంరాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఓఎస్డీ ప్రకాశరావు మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీ మేరకు 20 నెలల్లో గృహాలు పూర్తి చేశామని, పట్టణ హౌసింగ్ పథకం కింద రూ.2.50 లక్షల సాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫీరయ్య, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో ట్రావెల్ బస్సులు తనిఖీలు

- రికార్డులు పరిశీలించిన ఎస్ఐ మోహన్ కుమార్.
- డ్రైవర్లుకు అతివేగం వద్దంటూ కౌన్సిలింగ్

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు




గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రావెల్స్ బస్సులపై నిఘా పెబుూ గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక తనికీ నిర్వహించారు . ఈమేరకు సోమవారం రాత్రి కాకినాడ నుంచి బయలుదేరిన పలు ట్రావెల్ బస్సులుని ఆపి రికార్డులను పరిశీలించి డ్రైవర్లను పరిమితికి మించి వేగంగా వెళ్ళరాదని, అలా వెళ్ళిన చో కలుగు అనర్ధాలు,ఆపదలు,తదితర విషయాలాపై కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

- భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి
- పి జిఆర్.ఎస్ కు–167, రెవెన్యూ క్లినిక్ కు 181 – అర్జీలు
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాభూమి ప్రతినిధి–అనకాపల్లి



పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం–1, 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి ఆర్వో., వై.సత్యన్నారాయణ రావు లు జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామ/ వార్డు స్థాయి లలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారు నికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించా లని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖ కు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.అర్.ఎస్ లో 167, రెవిన్యూ క్లినిక్ లో 181 అర్జీలు మొత్తం 348 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారుకార్యక్రమంలో పి జి ఆర్ ఎస్, బి జె ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్. సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, మెప్మా, ఐ సి డి ఎస్ పధక సంచాలకులు , కె సరోజినీ, సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## సాంకేతిక వినియోగం - న్యాయంలో వేగం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి మండలం ఈదులూరు గూడెంలో నూతన శిక్షా స్మృతి చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పి కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ శుభశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో వచ్చిన బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల ముఖ్య అంశాలను ప్రజలకు వివరించారు. బి.ఎన్.ఎస్ చట్టం ద్వారా నేరాల నిర్వచనంలో స్పష్టతతో పాటు బాధితులకు న్యాయం కల్పించడంపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. బి.ఎన్.ఎస్.ఎస్ ద్వారా విచారణ ప్రక్రియలో సాంకేతిక వినియోగం, వీడియోగ్రఫీ, ఆన్‌లైన్ సాక్ష్యాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు.ఎఫ్ఐఆర్ నమోదు నుండి విచారణ వరకు ప్రక్రియ డిజిటలైజ్ చేయడంతో కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ మార్పులతో బాధితులకు త్వరితగతిన న్యాయం అందే అవకాశం ఉందన్నారు.ప్రతి పౌరుడు నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకుని పోలీసులకు సహకరించాలని సూచించారు.

## తల్లి పాలే శిశువు ఆరోగ్యానికి బలమైన పునాది



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఈదర సెక్టార్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు తల్లి–శిశు పోషణపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి రమ్య పాల్గొని తల్లి పాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యత, సరైన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు తల్లి పాల ద్వారా సమపాళ్లలో లభిస్తాయని, ఇది బిడ్డలో వ్యాధినిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే తల్లి పాలివ్వడం ద్వారా తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని, ముఖ్యంగా గర్భనిరోధకతకు సహకరించడమే కాకుండా రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే అవకాశముందని వివరించారు. కార్యక్రమంలో ఈదర సెక్టార్ సూపర్వైజర్ కమలా బాయి పాల్గొని కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారు. ఈ శిక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విధి నిర్లక్ష్యంపై కఠిన చర్యలు

**ఆన్‌లైన్ హాజరు తప్పనిసరి: ఓఎస్డీ ప్రకాష్‌రావు**

ప్రజా భూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు మున్సిపాలిటీలో శానిటేషన్ పనితీరు మెరుగుపర్చాలని ఓఎస్డీ ప్రకాష్‌రావు సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉదయం 5.30కు విధులకు హాజరై ఆన్‌లైన్ అటెండెన్స్‌తో పాటు ఫోటో నమోదు చేయాలని స్పష్టం చేశారు. తప్పుడు వివరాలు నమోదు చేస్తే మెమోలు జారీ చేస్తామని తెలిపారు.శానిటేషన్‌పై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పనితీరును మెరుగుపర్చాలని సూచించారు.

## కె.ఆర్.పురం ఐటీడీఏలో ఘనంగా పి4 మొదటి వార్షికోత్సవం

### స్వర్ణాంధ్ర విజన్ 2047పై ఎమ్మెల్యే చిర్రి స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం




కె .ఆర్.పురం ఐటీడీఏలో పి4 కార్యక్రమం మొదటి వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బాలరాజు పి4 ద్వారా అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పి4 కార్యక్రమంలో విశేషంగా సేవలందించిన మార్గదర్శకులు, గ్రామ స్థాయి సిబ్బందిని ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించారు.వారి సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ముందంజలో నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం "స్వర్ణాంధ్ర విజన్ 2047"ను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ విజన్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం, సంతోషకర జీవనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. పేదరిక నిర్మూలన, విద్యా ప్రమాణాల పెంపు, వ్యవసాయాభివృద్ధి, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకొని పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పి4 కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అవసరాలను అర్థం చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వల్ల సమాజంలో సానుకూల, అభివృద్ధికరమైన మార్పులు వస్తున్నాయని తెలిపారు.ఇకపై కూడా ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని, పారదర్శకంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఐటీడీఏ పీవో రాముల నాయక్, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, బీజేపీ ఎస్టీ మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, పి4 సీపీఏపీ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు, పలువురు ఎంపీడీవోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.